ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

ఖమ్మం
fb.com/vaartha

ఢిల్లీకి వెళ్లిన ముఖ్యమంత్రి రేవంత్ 2

ఢిల్లీ అసెంబ్లీని కుదిపిన 'కాగ్' నివేదిక 5

Published from Khammam, Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

26-2-2025 బుధవారం సంపుటి: 31 సంచిక: 25 పేజీలు: 8+16 వెల: 6.50

## 1న మూడు జిల్లాల్లో లక్ష కొత్త 'కార్డు'లు



### 8 తరువాత మిగతా జిల్లాల్లో పంపిణీ: మంత్రి పొన్నం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఫిబ్రవరి25:** తెలంగాణలో కొత్త రేషన్ కార్డుల జారీపై ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా అర్హులైన వారందరికీ శుభవార్త వినిపించింది. లక్ష కొత్త రేషన్ కార్డులను ఒకే రోజున పంపిణీ చేయనుంది. జనవరి 26న రాష్ట్రవ్యాప్తంగా 16,900 కుటుంబాలకు కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేయగా, మార్చి 1న హైదరాబాద్,ఉమ్మడి రంగారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాల్లో పంపిణీ చేపట్టాలని ప్రభుత్వం తాజాగా డిసైడ్ అయింది. మార్చి 1వ తేదీన ఒకేసారి లక్ష కొత్త రేషన్ కార్డులను లబ్ధిదారులకు పంపిణీ చేయనుంది. వచ్చే నెల 1న మూడు జిల్లాల పరిధిలో దాదాపు లక్ష మందికి పైగా కొత్తగా రేషన్‌కార్డులు ఇవ్వనున్నారు. కొత్త జిల్లాల ప్రకారంగా వికారాబాద్ జిల్లాలో ఇరవై రెండు వేలు, నాగర్‌కర్నూల్ జిల్లాలో 15 వేలు, వనపర్తి జిల్లాలో 6 వేలు, నారాయణపేట జిల్లాలో 12 వేలు, మహబూబ్‌నగర్ జిల్లాలో 13 వేలు, గద్వాల జిల్లాలో 13 వేలు, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో 6 వేలు, రంగారెడ్డి జిల్లాలో 24 వేలు, హైదరాబాద్ నగరంలో 285 మందిని లబ్ధిదారులుగా ఎంపిక చేసినట్లు సమాచారం.రాష్ట్రంలోని ఉమ్మడి ఏడు(మెదక్,నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్, ఖమ్మం, వరంగల్, నల్గొండ) జిల్లాల్లో ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమల్లో ఉండటంతో, ప్రస్తుతానికి ఈ మూడు(హైదరాబాద్, ఉమ్మడి రంగారెడ్డి, మహబూబ్‌నగర్) జిల్లాల్లో కొత్త కార్డుల పంపిణీకి సర్కార్ సిద్ధమైంది. మార్చి 8 తరవాత మిగతా జిల్లాల్లోనూ కొత్త కార్డుల జారీ ప్రక్రియ ఉంటుందని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఈ మేరకు ట్వీట్ చేశారు.తెలంగాణలో కొత్త రేషన్ కార్డు లు ఇవ్వక సంవత్సరాలు గడుస్తున్నాయి. రాష్ట్రంలో 2014 నుంచి కొత్త >>2

# ఇక 'ఫార్మా' గ్రామాలు

## ఓఆర్ఆర్, ఆర్ఆర్ఆర్ మధ్య అభివృద్ధి

## ప్రపంచ లైఫ్ సైన్సెస్ రాజధానిగా హైదరాబాద్

## నిపుణుల కృషితో జినోమ్ వ్యాలీ

### బయో ఆసియా సదస్సును ప్రారంభించిన సిఎం రేవంత్



మంగళవారం హైదరాబాద్‌లో బయో ఆసియా సదస్సులో విదేశీ మహిళా ప్రతినిధులకు చీరెలు బహూకరిస్తున్న సిఎం రేవంత్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఫిబ్రవరి25:** తెలంగాణను రాబోయే పదేళ్లలో ఒకట్రిలియన్ డాలర్ల రాష్ట్ర ఆర్థిక వ్యవస్థగా తీర్చి దిద్దాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్ల డించారు. ప్రపంచలైఫ్‌సైన్సెస్ రాజధానిగా హైదరాబాద్ మారిం దని, హైదరాబాద్‌లో ప్రపంచ ప్రసిద్ధ ఫార్మా, హెల్త్‌కేర్ కంపెనీలు, లైఫ్ సైన్సెస్, బయోటెక్ కంపెనీలు ఉన్నాయని తెలి పారు. రెండు రోజుల పాటు జరగనున్న బయో ఆసియా సదస్సు మంగళవారం ప్రారంభమైంది. ఈ సదస్సుకు ముఖ్య అతిధిగా హాజరైన సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, హెల్త్‌కేర్ రంగం భవి ష్యత్తును నిర్దేశిం చటంతో పాటు ప్రపంచానికి మార్గదర్శనం చేసే కార్యక్రమంగా బయోఆసియా దేశవిదేశాలను ఆకర్షిస్తోందని తెలిపారు. ప్రపం చంలో పేరొందిన ఫార్మా కంపెనీలు, హెల్త్‌కేర్, లైఫ్ సైన్సెస్, బయోటెక్ కంపెనీలు ఎన్నో హైదరాబాద్ నుంచి పని చేస్తున్నా యని పేర్కొన్నారు. ముందు నుంచి పరిశోధనలు, కొత్త ఆవిష్కరణ లను అందించే సంస్థలను ప్రోత్సహించాలనే దార్శనిక తతో తమ ప్రభుత్వం పని చేస్తోందని వివరించారు. బయో ఏషియా.. హైద రాబాద్‌ను ప్రపంచ లైఫ్ సైన్సెస్ రాజధానిగా నిలబె ట్టిందని,హెల్త్ కేర్ రంగం భవిష్యత్తును నిర్దేశించటంతో పాటు.. ప్రపంచానికి మార్గదర్శనం చేసే కార్యక్రమంగా బయో ఏషియా దేశ విదేశాలను ఆకర్షిస్తోందన్నారు. 'మేం ఇంతకాలం ఉన్నత విద్యపై పెట్టుబడులు పెట్టాం..ఎందరో శాస్త్రవేత్తలు, సాంకేతిక నిపుణులు, ఆయా రంగా ల్లో శాస్త్ర నిపుణులు, ఇంజనీర్ల సమూహాన్నీ తయారు చేశాం' అని చెప్పారు. హైదరాబాద్ కోర్ అర్బన్ సిటీ ఏరియా సేవల రంగానికి ప్రాధాన్యమిస్తామని, హైదరాబాద్లో ఫ్యూచర్ సిటీ, ఎఐ సిటీతో పాటు ఎన్నో భారీ ప్రాజెక్టులు చేపడుతున్నామని చెప్పా రు. ఇప్పుడు దేశంలో హైదరాబాద్ ఎలక్ట్రిక్ వాహనాల >>2

## ఎరుపెక్కిన ఎనుమాముల

### మిర్చి రాశులతో నిండిన మార్కెట్

### ధర పడిపోతుండడంతో రైతులు దిగాలు

### కోల్డ్ స్టోరేజిల్లోనే బస్తాలు



మంగళవారం ఎనుమాముల మార్కెట్‌లో మిర్చి రైతులతో మాట్లాడుతున్న బిఆర్ఎస్ నేత ఎర్రబెల్లి

**హన్మకొండ బ్యూరో, ఫిబ్రవరి 25.(ప్రభాతవార్త):** ఆసియాలోనే రెండో అతిపెద్ద మార్కెట్‌గా పేరున్న వరంగల్ ఏనుమా ముల వ్యవసాయ మార్కెట్ ఎరుపెక్కింది. ఉమ్మడి వరం గల్ జిల్లాతో పాటు ఇతర ప్రాంతాల నుంచి రైతులు పెద్ద ఎత్తున మిర్చి బస్తాలు తీసుకురాగా.. యార్డు మొత్తం బస్తా లతో నిండిపోయింది. వరుసగా శని, ఆదివారం రెండు రోజుల పాటు వ్యవసాయ మార్కెట్ కు సెలవులు రావడం, సోమవారం తిరిగి మార్కెట్ ఓపెన్ కావడంతో రైతులు పెద్ద ఎత్తున మిర్చి బస్తాలు తీసుకొచ్చారు. వివిధ ప్రాంతా ల నుంచి సుమారు 80 వేల బస్తాలతో రైతులు ఏనుమా ముల వ్యవసాయ మార్కెట్ యార్డుకు రాగా, యార్డు మొత్తం ఎర్ర బంగారంతో నిండిపోయింది. కాగా ఓ వైపు మార్కెట్ యార్డుకు పెద్ద ఎత్తున మిర్చి బస్తాలు తీసుకు వస్తున్నా.. ఆశించిన స్థాయిలో రేటు గిట్టుబాటు కావడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మార్కెట్ కు దేశీ మిర్చి, వండర్ హాట్, యూఎస్ 341, డీడీ, దీపిక ఇలా వివిధ రకాల మిర్చి వస్తుండగా, దేశీ మిర్చి మినహా మిగతా ఏ రకానికీ 20వేల గరిష్టధర రావడం లేదని అన్న దాతలు వాపోతున్నారు. వరంగల్‌ఏనుమాముల వ్యవస ాయ మార్కెట్‌లో మిర్చిధరలు రోజురోజుకు పడిపోతుం డటంతో అన్నదాతలు తీవ్ర ఇబ్బందులు పడు తున్నారు. పెట్టిన పెట్టుబడి, వచ్చిన దిగుబడి, >>2



మంగళవారం ఎస్ఎల్‌బిసి టన్నెల్ వద్ద మీడియాతో మాట్లాడుతున్న డి.సిఎం భట్టి, మంత్రులు ఉత్తమ్, జూపల్లి, కోమటిరెడ్డి

# ఇంకా అన్వేషణే

### అత్యంత క్లిష్టంగా మారిన రెస్క్యూ ఆపరేషన్..

### రంగంలోకి ర్యాట్ హోల్‌మైనర్స్ బృందం

### భారమంతా భగవంతునిపైనే..

### కుటుంబసభ్యుల రోదన

### సహాయక కార్యక్రమాల్లో డి.సిఎం భట్టి, మంత్రులు ఉత్తమ్, కోమటిరెడ్డి, జూపల్లి

### ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్న సిఎం రేవంత్

**మహబూబ్‌నగర్ బ్యూరో, నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:** నాగర్ కర్నూల్ జిల్లా దోమల పెంట ఎస్ఎల్‌బిసి టన్నెల్ లో చిక్కుకున్న 8 మంది సిబ్బందిని రక్షించేందుకు రెస్క్యూ బృందా లు చర్యలు మరింత వేగవంతం చేశారు. రంగంలోకి ర్యాట్ హోల్ మైనర్స్ బృందాలు దిగాయి.13.50కిలోమీటర్‌వద్ద టీబీఎం ఉండగా అక్కడికి వెళ్లేందుకు రెస్క్యూ బృందాలు ప్రయత్నాలు ముమ్మరం చేశాయి. అయితే అక్కడి నుంచి ఎయిర్ పైప్‌లైన్ వ్యవస్థ పూర్తిగా ధ్వంసం కావడంతో ఆక్సిజన్ తీసుకోవడానాకి ఇబ్బందిగా మారింది. కన్వేయర్ బెల్ట్‌కు చేపట్టిన మరమ్మతుల పనులు బుధవారం సాయంత్రం వరకు పూర్తయ్యే అవకాశం ఉందని, మరో వైపు నుంచి ర్యాట్ హోల్ మైనర్స్ బృందాలు రంగంలోకి దిగడంతో సహాయక చర్యల్లో మరింత వేగం పుంజుకున్నది. మంగళవారం ఉదయం సొరంగంలో చిక్కుకున్న సిబ్బంది ఫోన్లు రింగ్ అవడంతో అధికారులు కొంత మేరకు ఊపిరి పీల్చుకున్నా ఎవరూ స్పందించకపోవడంతో కొంద ఆందోళనకర పరిస్థితి నెలకొన్నది. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్, కోమటి రెడ్డి వెంకట రెడ్డి, జూపల్లి కృష్ణా రావు సహాయక చర్యలను దగ్గరుండి పర్యవేక్షించారు.

**అత్యున్నత పరిజ్ఞానాన్ని ఉపయోగిస్తున్నా..:డి.సిఎం భట్టి**

శ్రీశైలం ఎడమ కాలువ నిర్మాణ పనుల్లో జరిగిన ప్రమాద సంఘట నలు చిక్కుకున్న ఎనిమిది మందిని సురక్షితంగా తీసుకురావడానికి దేశంలో అందుబాటులో ఉన్న అత్యున్నత పరిజ్ఞానాన్ని ఉపయోగిం చుకోనున్నట్లు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటి రెడ్డి వెంకట రెడ్డి, జూపల్లి కృష్ణా రావు స్పష్టం చేశారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆధ్వ ర్యంలోని మంత్రులబృందం మంగళవారం ఎస్ఎల్‌బిసి ప్రమాద సంఘటన స్థలాన్ని పరిశీలించి సహాయ >>2



మంగళవారం హైదరాబాద్‌లో బయో ఆసియా సదస్సులో మంత్రి శ్రీధర్‌బాబు

## త్వరలో 'లైఫ్ సైన్సెస్' వర్సిటీ ఏర్పాటు

### సైన్స్, టెక్నాలజీలో ప్రపంచస్థాయి నిపుణులను తయారు చేసే కోర్సులు

### 51 వేల ప్రత్యక్ష, 1.5 లక్షల పరోక్ష ఉపాధి అవకాశాలు

### తెలంగాణ బ్రాండ్ విశ్వవ్యాప్తం: మంత్రి శ్రీధర్‌బాబు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఫిబ్రవరి25:** తెలంగాణలో లైఫ్ సైన్సెస్ యూనివర్సిటీని ఏర్పా టు చేయబోతున్నట్లు ఐటీ,పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు ప్రకటించారు. సంబంధిత పరిశ్రమల భాగస్వామ్యంతో సైన్స్ అండ్ టెక్నాలజీలో ప్రపంచ స్థాయి నిపుణులను తయారు చేసేలా కోర్సులకు రూపకల్పన చేయబోతున్నామని తెలిపారు. హెచ్ఐసీసీలో బయో ఆసియా సదస్సులో ఆయన ప్రసంగించారు. లైఫ్ సైన్సెస్ రంగంలో తెలంగాణ సాధించిన ప్రగతి... ప్రపంచ పటంలో తెలంగాణ ను ప్రత్యేక స్థానానికి తీసుకెళ్ళిందని తెలిపారు. ఈ ప్రయాణం ఇప్పుడు మొదలైంది కాదు.. రెండు దశాబ్దాల కిందట మొదలైంది.. ఈ స్ఫూర్తి తో తెలంగాణ బ్రాండ్‌ను విశ్వ వ్యాప్తం చేస్తామని చెప్పారు. లైఫ్ సైన్సెస్ రంగంలో తెలంగాణను నంబర్ వన్‌గా మార్చడంలో "జీనోమ్ వ్యాలీ" పాత్ర కీలకమని, "హార్ట్ ఆఫ్ ది లైఫ్ సైన్సెస్" జీనోమ్ వ్యాలీని రాబోయే రోజుల్లో మరింత అభివృద్ధి చేస్తామని, రాష్ట్రంలో ఉపాధి కల్పనలో లైఫ్ సైన్సెస్ రంగం కీలక పాత్ర పోషిస్తుందని, ప్రత్యక్షంగా 51వేల మం దికి, పరోక్షంగా 1.5 లక్షల మంది ఉపాధి పొందుతున్నారని తెలిపారు. స్కిల్ యూనివర్సిటీ ద్వారా లైఫ్ సైన్సెస్ పరిశ్రమలకు అవసరమైన నైపుణ్య మానవ వనరులను అభివృద్ధి చేస్తామని తెలిపారు. పరిశ్రమల ఏర్పాటుకు అనుకూలంగా ఉన్న తెలంగాణలో పెట్టుబడులు పెట్టి... రాష్ట్రాభివృద్ధిలో భాగ స్వామ్యం కావాలని విజ్ఞప్తి చేశారు. ఈ ఏడాది దావోస్ పర్యటనలో తెలంగాణ లో రూ.1.78 లక్షల కోట్లు పెట్టుబడులు పెట్టేలా ఒప్పందాలు చేసుకున్నామని, పారిశ్రామికవేత్తలకు తెలంగాణపై ఉన్న నమ్మకం.. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వంపై ఉన్న భరోసాను చాటి చెప్పేందుకు ఈ ఒక్కటీ చాలు అని చెప్పారు.పరిశ్రమల ఏర్పాటు తోనే ఆగిపోము. రాష్ట్ర ప్రభుత్వం వారితో కలిసి పని చేస్తుంది. యూనివర్సిటీలు, స్టార్టప్, పరిశోధన సంస్థలతో భాగస్వామ్యం అయ్యేలా ప్రోత్సహిస్తామని చెప్పారు. కొత్త ఆలోచనలకు అండగా ఉంటాం... ఎంఎస్ఎంఈ లను >>2

## పాట్నా ఐఐటిలో హైదరాబాద్ విద్యార్థి ఆత్మహత్య



రాహుల్ (ఫైల్)

**హైదరాబాద్, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:** బీహార్ రాజధాని పాట్నాలో గల ఐఐటిలో చదువుతున్న తెలంగాణకు చెందిన విద్యార్థి లావారి రాహుల్ మంగళవారం నాడు క్యాంపస్ భవనం ఏడవ అంతస్తు నుంచి దూకి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. క్యాంపస్ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం హైదరాబాద్‌కు చెందిన రాహుల్ కంప్యూట ర్ సైన్స్‌లో మూడవ సంవత్సరం చదువుతున్నాడు. మంగళవారం ఉదయం మొదట ఇతను చేయి కోసుకున్నాడు. అనంతరం ఏడవ అంతస్తు నుంచి కిందకు దూకడం తో తీవ్రంగా గాయపడగా వెంటనే సహచరులు క్యాంపస్‌లో వున్న ఆసుపత్రికి తరలించగా అక్కడ ఎలాంటి వసతులు లేక పోవడంతో బయట మరో ఆసుపత్రికి >>2



ప్రయాగ్‌రాజ్‌లోని మహాకుంభ్ త్రివేణి సంగమంలో మంగళవారం పుణ్యస్నానాలు చేస్తున్న భక్తులు

## భక్తులతో పోటెత్తిన 'కుంభ్'

### నేటితో ముగుస్తున్న మేళా

**మహాకుంభ్‌నగర్, ఫిబ్రవరి 25:** ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యా త్మిక వేడుకగా సాగిన మహాకుంభ్‌మేళా మహాశివరాత్రితో ముగుస్తోంది. చివరి రెండురోజులుకావడంతో భక్తులు ఒక్క సారిగా పోటెత్తారు. 144 ఏళ్లకు వచ్చిన ఈ పవిత్ర రాశుల సంగమంతో వచ్చిన మహాకుంభ్‌మేళాకు దేశవిదేశాల భక్తులు హాజరయ్యారు. గతనెల 13న పౌష్‌పౌర్ణమి సంద ర్భంగా ప్రారంభం అయిన మహాకుంభ్ మేళాకు >>2



మంగళవారం హైదరాబాద్‌లో మీడియాతో రాచకొండ సిపి సుధీర్‌బాబు, ఇతర ఉన్నతాధికారులు

# పసికందు ఐదు లక్షలు!

### విచ్చలవిడిగా సాగుతున్న శిశువుల వ్యాపారం

### ఓ ముఠా గుట్టురట్టు.. 11 మంది అరెస్టు

### నలుగురు శిశువులు సంరక్షణ కేంద్రాలకు తరలింపు

**హైదరాబాద్, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:** హైదరాబాద్‌లో మరోసారి చిన్నారులను విక్రయించే ముఠా గుట్టు రట్టయ్యింది. గుజరాత్ నుంచి కొను గోలు చేసి తెలుగు రా ష్ట్రాల్లో శిశువులను విక్రయిస్తున్న 11 మంది నేరగాళ్లను రాచకొండ పోలీసులు అరెస్టు చేశారు. అరెస్టయిన వారిలో ఆరుగురు చిన్నారులను అమ్మే నేరగాళ్ల కాగా ఐదుగు రు శిశువులను కొనుగోలు చేసిన వారు కావడం గమనార్హం. వీరి వద్ద నుంచి రోజుల వయస్సు వున్న నలుగురు చిన్నారులను కాపాడిన పోలీసులు వారిని బాలల సం రక్షణ కేంద్రానికి తరలించారు. దీనికి సంబంధించిన వివరాలను రాచకొండ పోలీసు కమిషనర్ గొట్టె సుధీర్ బాబు మంగళవారం ఎల్‌బి నగర్ క్యాంప్ కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో వెల్లడించారు. రాచకొండ పరిధిలోని ఎల్‌బి నగర్ జోన్‌లో ఇతర రాష్ట్రాల నుంచి రోజుల వయస్సు కలిగిన శిశువులను అమ్ముతున్న అ ంతరాష్ట్ర ముఠా సంచరిస్తుందనే సమాచారంపై మల్కాజిగిరి ఎస్‌ఓటి, చైతన్యపూరి పోలీసులు నిఘా వుంచగా మొత్తం 11 మంది సభ్యులు గల ముఠా పట్టుబడింది. ఇందులో శివార్లలోని కుత్బుల్లాపూర్‌కు చెందిన కోలా కృష్ణవేణి (25) అనే మహిళ సూత్ర ధారిగా తేలింది. సోషల్ మీడియాను వాడుతూ ఢిల్లీ, గుజరాత్‌లలో చిన్నారులను కిడ్నాప్ చేసే ముఠాలతో సంబంధాలు ఏర్పాటు చేసుకున్న కృష్ణవేణి ఈ క్రమంలో పలుమార్లు ఇతర రాష్ట్రాలకు చెందిన చిన్నారులను హైదరాబాద్‌కు రప్పించి తె లుగు రాష్ట్రాలలో పిల్లలులేని దంపతులకు లక్షలాది రూపాయలకు అమ్మిసొమ్ముచేసుకోసాగింది. ఈమెపై ఇప్పటికే ఈ తరహా కేసులు >>2



### ఐరాస ఓటింగ్‌లో..

## రష్యాకు అమెరికా మద్దతు

### మారుతున్న ట్రంప్ విదేశాంగ విధానం

### ఓటింగ్‌కు దూరంగా ఉన్న భారత్

**ఐక్యరాజ్యసమితి, ఫిబ్రవరి 25:** ఉక్రెయిన్‌పై రష్యా యుద్ధంప్రారంభం అయిన తర్వాత ఐక్యరాజ్య సమితిలో ప్రతిదశలో కూడా ఉక్రెయిన్‌కు మద్దతుగా నిలిచింది. అందుకు తగినట్లుగానే ఓటింగ్‌లో కూడా పాల్గొని మరింత మద్దతిచ్చింది. అయితే డొనాల్డ్‌ట్రంప్ అధ్యక్షుడుగా వచ్చినతర్వాత ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీపై ఆగ్రహంతో ఉన్నారు. మరోవైపు చిరకాలప్రత్యర్థిగా భావించే రష్యాతో సంబం ధాలు పటిష్టంచేసుకునేందుకు ట్రంప్ సిద్ధం అయ్యారు. ఇటీవలి పలు సందర్భాల్లో పుతిన్‌తో ట్రంప్ స్వయంగా మాట్లాడినట్లు కూడా ప్రకటించారు. అలాగే ఇటీవలికాలంలో అమెరికా తన విదేశాంగ విధా నంకూడా మార్చుకుంటున్నట్లు తెలుస్తోంది. ఐక్యరాజ్యసమితిలో ఉక్రెయిన్‌కి వ్యతిరేకంగాను, రష్యాకు మద్దతుగాను అమెరికా ఓటేసింది. రష్యా ఉక్రెయిన్‌నుంచి వైదొలగాలని, యుద్ధాన్ని >>2

# ఢిల్లీకి వెళ్లిన సిఎం రేవంత్

## నేటి ఉదయం ప్రధాని మోడీతో భేటీ?

### అట్నుంచి అటు కుంభమేళాకు వెళ్లే అవకాశం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఫిబ్రవరి25:** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి మంగళవారం సాయంత్రం ఢిల్లీకి వెళ్లారు. ప్రధాని నరేంద్రమోడీతో సిఎం రేవంత్‌రెడ్డి బుధవారం సమావేశం కానున్నారు. తెలంగాణలో పెండింగ్ ప్రాజెక్టుల నిధులపై ప్రధానితో సిఎం చర్చించనున్నట్లు సమాచారం. తర్వాత కాంగ్రెస్ అధిష్ఠానం పెద్దలతో రాష్ట్రంలో జరుగబోతున్న ఎమ్మెల్సీ ఎన్నికలపై చర్చించే అవకాశం ఉంది. ఎమ్మెల్యే కోటాలో జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో బరిలోకి దింపే అభ్యర్థులపై కూడా చర్చించనున్నారు. ఇక ఢిల్లీ పర్యటన అనంతరం రేవంత్‌రెడ్డి కుంభమేళాకు కూడా వెళ్లే అవకాశం ఉందని సమాచారం.యుపిలో జరుగుతున్న కుంభమేళాకు హాజరు కావాలని సిఎం రేవంత్‌రెడ్డిని యుపి సర్కార్ ఇప్పటికే ఆహ్వానించింది. ఉత్తరప్రదేశ్ డిప్యూటీ సిఎం కేశవ్ ప్రసాద్ మౌర్య హైదరాబాద్‌కు వచ్చి మరీ స్వయంగా సిఎం రేవంత్‌రెడ్డిని ఆయన నివాసంలో కలిసి కుంభమేళా ఆహ్వానాన్ని అందించారు. యుపిలోని అలహాబాద్‌లో ఉన్న ప్రయాగ వద్ద కుంభమేళా జనవరి 13 నుంచి ఫిబ్రవరి 26 వరకు జరుగుతున్న సంగతి తెలిసిందే. నిన్న మొన్నటిదాక పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో సిఎం రేవంత్ బిజిబిజీగా గడిపిన సంగతి తెలిసిందే. మహాకుంభమేళాను పొడిగించబోమని ప్రయాగ్‌రాజ్ జిల్లా కలెక్టర్ రవీంద్ర కుమార్ మంధాడ్ ఇప్పటికే ప్రకటించిన క్రమంలో వివిఐపీలంతా కుంభమేళాలో పుణ్యస్నానాలకు వీలు చూసుకుని వెళుతున్నారు.

# కలెక్టరేట్, ఆర్డీఓ కార్యాలయం స్వాధీనం చేసుకోవాలని ఆదేశం

## నిర్మల్ కోర్టు సంచలన తీర్పు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఫిబ్రవరి25:** నిర్మల్ కోర్టు సంచలన తీర్పు వెల్లడించింది. నిర్మల్ కలెక్టర్, ఆర్డీవో ఆఫీసులను స్వాధీనం చేసుకోవాలని సీనియర్ సివిల్ జడ్జి శ్రీనివాస్ సంచలన తీర్పు వెల్లడించారు. భూ నిర్వాసితులకు పరిహారం చెల్లించడంలో కలెక్టర్, ఆర్డీవో జాప్యం చేసిన నేపథ్యంలో నిర్మల్ కోర్టు ఈ నిర్ణయం తీసుకుంది. 1999లో గడ్డెన్నవాగు, శ్రీరాంసాగర్ జలాశయంలో భూములు కోల్పోయిన బాధితులకు పరిహారం చెల్లించాల్సి ఉంది. కలెక్టర్ రూ.6.79 కోట్లు, ఆర్డీవో కార్యాలయం 1.45కోట్ల పరిహారం ఇవ్వాల్సి ఉంది. కానీ నష్టపరిహారం చెల్లించడంలో కలెక్టర్, ఆర్డీవో జాప్యం చేశారు. ఈ నేపథ్యంలోనే బాధితులు కోర్టును ఆశ్రయించారు. ఈ క్రమంలో ఈ కేసును విచారించిన న్యాయస్థానం కలెక్టరేట్,ఆర్డీవో కార్యాలయంస్వాధీనంచేసుకోవాలని ఆదేశించారు.

# సిబిఎస్ఇ బోర్డు స్కూల్స్‌లో తెలుగు తప్పనిసరి

## వచ్చే యేడాది 9వ తరగతి..

## 2026-27లో 10వ తరగతిలో అమలు

**హైదరాబాద్, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని పాఠశాలల్లో తెలుగును తప్పనిసరి చేస్తూ తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. అందులో భాగంగా సీబీఎస్ఈ, ఐసీఎస్ఈ, ఐబీ సహా అన్ని పాఠశాలల్లో తెలుగు తప్పనిసరి చేసిన నేపథ్యంలో 9వ తరగతికి 2025-26 విద్యా సంవత్సరం నుంచి అమలు చేయాలని.. 10వ తరగతికి 2026-27 విద్యా సంవత్సరం నుంచి అమలు చేయాలని వివిధ బోర్డు స్కూల్స్‌ను ఆదేశిస్తూ తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. పాఠశాలల్లో తెలుగు మాధ్యమాన్ని తప్పనిసరిగా బోధించాలని ప్రభుత్వం నిర్ణయించి.. సీబీఎస్ఈ, ఐసీఎస్ఈ, ఐబీ సహా ఇతర బోర్డు పాఠశాలల్లోనూ తెలుగును తప్పనిసరిగా బోధించాలని ఆదేశించింది. ఈ మేరకు విద్యాశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. కఠినంగా ఉన్న సింగిడి తెలుగు వాచకంకు బదులుగా సరళంగా ఉండే వెన్నెల తెలుగు వాచకంను ఉపయోగించాలని సూచించింది.

# ఇక 'ఫార్మా' గ్రామాలు

>> రాజధానిగా అవతరించిందని,దేశంలోనే అత్యధిక ఎలక్ట్రిక్ వాహనాల అమ్మకాలు ఇక్కడ జరుగుతున్నాయని పేర్కొన్నారు. 3,000 ఎలక్ట్రిక్ బస్సులను ఆర్టీసీలో ప్రవేశపెడుతున్నామని చెప్పారు. కోర్ సిటీ వెలుపల అవుటర్ రింగ్ రోడ్డు నుంచి రీజనల్ రింగ్ రోడ్డు వరకు మాన్యుఫాక్షరింగ్ హబ్ ను అభివృద్ధి చేస్తామని చెప్పారు. ప్రపంచంలోని అతిపెద్ద తయారీ కేంద్రాలలో ఒకటిగా దీన్ని నెలకొల్పుతామని పేర్కొన్నారు.చైనా ప్లస్ వన్ అవసరాలు తీర్చే కేంద్రంగా అభివృద్ధి చేస్తామని,ప్రపంచం నలుమూలాల నుంచి పెట్టుబడులను ఆహ్వానిస్తామని చెప్పారు.ఓఆర్ఆర్.. ఆర్ఆర్ఆర్... ఈ రెండు రింగ్‌లను రేడియల్ రోడ్లతో అనుసంధానిస్తామని,ఈ రహదారులకు ఇరువైపులా క్లస్టర్లను అభివృద్ధి చేస్తామని చెప్పారు. తెలంగాణ భూ పరివేష్టిత రాష్ట్రం. ఒక మెగా డ్రై పోర్టును అభివృద్ధి చేసి.. ఇక్కడి నుంచి ఏపీలోని సీ పోర్ట్‌కు అనుసంధానం ఉండేలా ప్రత్యేక రైలు, రోడ్డు రవాణా సదుపాయాలు మెరుగుపరుస్తామని చెప్పారు.బయోసైన్సెస్, బయోటెక్, లైఫ్ సైన్సెస్ రంగాల్లో ప్రపంచంలోనే అత్యుత్తమ పర్యావరణ వ్యవస్థకు చిరునామాగా హైదరాబాద్ ను అభివృద్ధి చేయాలని లక్ష్యంగా ఎంచుకున్నామని చెప్పారు. ఆవిష్కరణలు, పరిశోధన, అభివృద్ధి, తయారీ, నైపుణ్యాల కేంద్రంగా అభివృద్ధి చేయాలనే ప్రణాళికతో పని చేస్తున్నామని చెప్పారు. హైదరాబాద్‌లో అమ్జెన్ సంస్థ తమ కార్యకలాపాలను విస్తరించిందని, ఇది మా సహకారానికి నిదర్శనమన్నారు. తెలంగాణలో ఉన్న అనుకూలతలతోపాటు మా ప్రభుత్వ సహకారాన్ని అందుకోవాలని, మాతో భాగస్వామ్యం పంచుకోవాలని ప్రపంచస్థాయి దిగ్గజ కంపనీలన్నింటినీ ఆహ్వానిస్తున్నామని పిలునిచ్చారు. సులభమైన పారిశ్రామిక విధానం, మౌలిక సదుపాయాలు, ఆశించినంత మద్దతు అందించేందుకు మా ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. దేశ విదేశాల నుంచి పెట్టుబడులను ఆకర్షించడంలో భారతదేశంలో తెలంగాణ నంబర్ వన్ స్థానంలో ఉందని, ఇక్కడ అత్యల్ప ద్రవ్యోల్బణం, అత్యధిక ఉద్యోగాల కల్పన ఉందన్నారు. ఫ్యూచర్ సిటీ ప్రాజెక్ట్ కింద కీలకమైన చొరవ అయిన గ్రీన్ ఫార్మా సిటీ వేగంగా అభివృద్ధి చెందుతోందని, అతిపెద్ద ఫార్మాస్యూటికల్ కంపెనీలు అవగాహన ఒప్పందాలపై సంతకం చేశాయని చెప్పారు. జర్మన్ కంపెనీ మిల్టెని బయోటెక్ జీనోమ్ వ్యాలీలో తన సెల్, జన్యు చికిత్సను ప్రారంభించిందని చెప్పారు. ఈ వేదికపై మరో నాలుగు బహుళజాతి కంపెనీలను మా పర్యావరణ వ్యవస్థలోకి స్వాగతిస్తున్నామని చెప్పారు.గత 25 సంవత్సరాలలో, హైదరాబాద్ ఫార్మా తయారీ, ఐటీ, డిజిటల్ హెల్త్ పవర్ హౌస్‌గా పేరు నిలుపుకుందని, గత ఏడాది ఎఐ హెల్త్‌కేర్ సమ్మిట్‌ను విజయవంతంగా నిర్వహించామని తెలిపారు.జీనోమ్ వ్యాలీ ఎక్సలెన్స్ అవార్డును పొందిన ప్రొఫెసర్ పాట్రిక్ టాన్‌ను ప్రత్యేకంగా అభినందిస్తున్నట్లు తెలిపారు.

# ఎరుపెక్కిన ఎనుమాముల

>> మార్కెట్ లో పలుకుతున్న ధరకు ఏమాత్రం పొంతన ఉండటం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మార్కెట్ వ్యాపారులంతా కుమ్మక్కై మిర్చి ధరలు తగ్గిస్తున్నారని ఆరోపిస్తున్నారు. కానీ ఎగుమతులు తగ్గడమే మిర్చి ధర పడిపోవడానికి కారణమని వ్యాపారులు చెబుతుండటం గమనార్హం. కాగా గతేడాది క్వింటా మిర్చి రూ.20 నుంచి 40 వేలు పలికింది. కానీ ఇప్పుడు ఆ పరిస్థితి లేకపోవడంతో ధరలు గిట్టుబాటు కావడం లేదని రైతులు ఆవేదన చెందుతున్నారు. లక్షల్లో పెట్టుబడి పంటలు సాగు చేస్తే మార్కెట్ లో రూ.10 వేల నుంచి రూ.20 వేల వరకే ధర కడుతున్నారని వాపోతున్నారు. ప్రభుత్వం ఈ విషయంలో చొరవ తీసుకుని మిర్చి రైతులకు న్యాయం జరిగేలా తగిన చర్యలు తీసుకోవాలని అన్నదాతలు విజ్ఞప్తి చేస్తున్నారు. కొంతమంది రైతులు ఆర్థిక పరిస్థితులు బాగోలేక మిర్చి తగ్గువ రేటుకే అమ్ముకుంటుండగా, మరికొందరు కోల్డ్ స్టోరేజీల్లో నిల్వ చేసుకునేందుకు మొగ్గు చూపుతున్నారు. దీంతో వరంగల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ చుట్టూ ఉన్న కోల్డ్ స్టోరేజీలు మిర్చి బస్తాలతో నిండిపోతున్నారు. మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు , ఉమ్మడి వరంగల్ బీ అర్ ఎస్ నేతలు ఏనుమాముల మార్కెట్ సందర్శించి అక్కడ మిర్చి రైతులకు మాట్లాడారు. రైతుల సమస్యలు తెలుసుకున్నారు.

# భక్తులతో పోటెత్తిన 'కుంభ్'

>> ఇప్పటివరకూ 63 కోట్లమందిభక్తులు వచ్చినట్లు ఉత్తరప్రదేశ్ సర్కారు అంచనా వేసింది. గంగాయమున సరస్వతి పుణ్యనదుల పవిత్ర సంగమంలో స్నానమాచరించేందుకే భక్తులు ఎక్కువ మంది తరలివచ్చారు. సుదూర ప్రాంతాలనుంచి సైతం ప్రత్యేక వాహనాలతో తరలివచ్చారు. పవిత్ర సంగమంలో స్నానం చేసేందుకు వచ్చే భక్తులకోసం రైల్వేశాఖ కూడా ప్రత్యేకరైళ్లనునడిపింది. సుమారుగా 600కుపైగా ప్రత్యేకరైళ్లు దేశవ్యాప్తంగా ప్రయాగరాజ్‌కు నడిపించారు. వందలాదిగా టూరిస్టుబస్సులు వివిధ రాష్ట్రాలనుంచి ప్రయాగరాజ్‌కు వచ్చే భక్తులతో నిండిపోయాయి. ప్రతిరోజు గంగా నదికి ఇచ్చే ప్రత్యేక హారతులు వీక్షించేందుకు కూడా భక్తులు లక్షలసంఖ్యలో వేచి ఉండేవారు. రెండువేల హెక్టార్ల విస్తీర్ణంలో ఏర్పాటుచేసిన మహాకుంభ్‌నగర్‌లో యాత్రీకులకోసం తాత్కాలిక వసతి ఏర్పాట్లు యూపి ప్రభుత్వం భారీ ఎత్తున చేసింది. అయోధ్యలోప్రత్యేక విమానాశ్రయం రావడంతో భక్తులు విమానాల్లోకూడా ప్రయాణించి త్రివేణిసంగమంలో స్నానమాచరించారు. మొత్తం అన్ని ఘాట్‌లలోను ఎలాంటి ప్రమాదాలు జరక్కుండా ప్రభుత్వం గట్టి బందోబస్తు చర్యలుచేపట్టింది. మహాశివరాత్రి పర్వదినంతోముగుస్తున్నందున రాష్ట్రంలోని మహాపుణ్యక్షేత్రం అయిన వారణాసిలో కూడా ప్రత్యేక ఏర్పాట్లుజరిగాయి. మహాకుంభ్‌కు వస్తున్న యాత్రీకులు అటుగా అయోధ్య బాలరామునికోసం కొత్తగా నిర్మించిన ఆలయాన్ని సందర్శించేందుకు కూడా తండోపతండాలుగా వచ్చారు. సుమారు మహాకుంభ్‌యాత్రకోసం పవిత్రదినాల్లో వచ్చేవారి సంఖ్య రద్దీపెరిగి ఒకదశలో 300 కిలోమీటర్లమేర వాహనాలు నిలిచిపోయాయి. పదికిలోమీటర్లుదూరం వెళ్లడానికి 48 గంటలు సమయం పట్టేదని యాత్రీకులు చెపుతుండటం ఈ ఆధ్యాత్మిక వేడుకకు ఉన్న ప్రత్యేకతను తెలియజేస్తోంది.

**15వేలమందితో పారిశుధ్యం**

ఇదిలా ఉంటే గతంలో 2019లో జరిగిన ప్రయాగ్‌రాజ్ కుంభమేళాలో పదివేలమంది పారిశుద్యకార్మికులు ఒకేరోజుపాల్గొని విధులు నిర్వహించి గిన్నెస్ రికార్డుల్లో చోటుసాధించారు. ఇపుడు ఆరికార్డును బ్రేక్‌చేసేందుకు 15వేల మంది పారిశుధ్యకార్మికులు నాలుగు జోన్లలో క్లీన్‌డ్రైవ్‌న ఇర్వహించారు. వారంతా చీపుర్లు పట్టి పరిసరాలను శుభ్రంచేసారు. ప్రయాగరాజ్ మేయర్ గణేశ్ కేసర్వాని, మహాకుంభ్ ప్రత్యేక ఈవో ఆకాంక్ష రాణాలు పర్యవేక్షించారు. మూడురోజుల్లోనే ఈ రికార్డుకు సంబంధించిన వివరాలు ప్రకటిస్తామని గిన్నిస్ రికార్డుప్రతినిదులు తెలిపారు.

## వారం - వర్జ్యం

తేది : 26-02-2025, బుధవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
పుష్యమాసం, ఉత్తరాయణం,
హేమంత ఋతువు, కృష్ణపక్షం,
త్రయోదశి ఉ.11.09
శ్రవణం సా.5.22
వర్జ్యం రా.9.06-10.35
దు.మ.12.06-12.53
రాహుకాలం - మ.12.00-1.30

## వార్తాఫలం

**మేషం:** వృత్తిలో బాధ్యతలు పెరిగినా సమర్థవంతంగా నిర్వహిస్తారు. ఉద్యోగాలలో ఆకస్మిక బదిలీలు.

**వృషభం :** వృత్తి, వ్యాపారాలలో ఆటుపోట్లు ఎదురై చికాకులు పెడతాయి. ప్రయాణాలలో తొందరపాటు వద్దు.

**మిథునం:** మిత్రులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకొంటారు. ఉద్యోగాలలో ప్రమోషన్లు పొందుతారు.

**కర్కాటకం :** దూరప్రాంతాల నుండి వచ్చిన సమాచారం ఆనందం కలిగిస్తుంది. క్రయవిక్రయాలలో ప్రోత్సాహం.

**సింహం:** కొత్త మిత్రులు పరిచయమై సాయం అందిస్తారు. ఆశ్చర్యకరమైన వార్తలు అందుకొంటారు.

**కన్య :** సంఘంలో పలుకుబడి పెరుగుతుంది. మీలోని నైపుణ్యం వెలుగులోకి వస్తుంది. ఇంటాబయటా అనుకూలం.

**తుల :** భాగస్వామ్య వ్యాపారాలలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి. శ్రమాధికంగా వుంటుంది.

**వృశ్చికం:** భూ వివాదాలు తీరి నూతన ఒప్పందాలు కుదురుతాయి. ఆకస్మిక ప్రయాణాలు లాభిస్తాయి.

**ధనుస్సు:** విలువైన వస్తువులు, పత్రాలు జాగ్రత్త అవసరం. చోరభయం అధికముగా వుంది.

**మకరం:** శుభకార్యాలలో చురుకుగా పాల్గొంటారు. మిత్రుల నుండి సాయం అందుకొంటారు.

**కుంభం:** పుణ్యక్షేత్రాల సందడి. విందు, వినోదాలలో చురుకుగా పాల్గొంటారు. ఆకస్మిక ధనలాభం.

**మీనం :** కొత్త విషయాలు తెలుసుకుంటారు. వస్తు, వస్త్రాలు కొనుగోలు చేస్తారు.ఇంటా బయటా ప్రోత్సాహం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్



మంగళవారం టన్నెల్‌లో కొనసాగుతున్న రెస్క్యూ ఆపరేషన్ దృశ్యం

# ఇంకా అన్వేషణే

>> కార్యక్రమాలను స్వయంగా అంచనా వేశారు. అనంతరం స్థానిక ఎమ్మెల్యే వంశీకృష్ణతో కలిసి ప్రాజెక్ట్ స్థలంలోని జేపి కార్యాలయంలో ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించి సహాయ కార్యక్రమాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ప్రమాద సంఘటన జరిగిన విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వ విపత్తుల నిర్వహణ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అర్విండ్ కుమార్ తోసహా సంబంధిత శాఖల అధికారులు, నిర్మాణ సంస్థ, ఈ సహాయ కార్యక్రమాల్లో పాల్గొంటున్న వివిధ ఏజెన్సీల ప్రతినిధులు వివరించారు. ఎస్.ఎల్బీ.సి సంఘటన స్థలంలో 40 నుండి 50 మీటర్ల మేర బురద నిండుకుందని తెలిపారు. ఈ దుర్ఘటనలో 42 మంది సురక్షితంగా బయటికి రాగా, 8 మంది లోపల చిక్కుకున్నారని వివరించారు. బురద నీటిని వెలికి తీయడానికి అన్ని ప్రయత్నాలను చేస్తున్నామని వివరించారు.

**11.5కిలోమీటర్ వరకు చేరుకున్న బృందాలు..**

ఎడమకాలువ టన్నెల్ లో 11 కిలోమీటర్ల తర్వాత నీటితో కలిగివుందని, అయినప్పటికీ 11.5 కిలోమీటర్ల దూరం వరకు వివిధ ఏజెన్సీల రక్షణ బృందాలు వెళ్లగలిగాయని వివరించారు. 13.50 కిలోమీటర్ల వద్ద టన్నెల్ బోరింగ్ మిషన్ (టీ.బీ.ఎం ) ఉందని, అక్కడికి వెళ్లే ప్రయత్నాలను ముమ్మరం చేస్తున్నామని అన్నారు. ఇక్కడినుండి ఎయిర్ సప్లై పైప్ లైన్ వ్యవస్థ పూర్తిగా ధ్వంసమైనదని అన్నారు. సొరంగంలో ఎంత దూరం వరకు బురద, నీరు ఉందనేది జీ.ఎస్.ఐ., ఎం.జీ.ఆర్.ఐ లు అధ్యయనం చేస్తున్నాయని వెల్లడించారు. చివరి 40 మీటర్లలో నీరు, బురద మట్టి తో ఉందని ఏవిధమైన రాళ్లు, ఇతర ఘన పదార్థాలు ఉన్నట్లు కనిపించడం లేదని స్పష్టం చేశారు. 15 అడుగుల ఎత్తులో, 200 మీటర్ల వరకు ఈ బురద ఉందని అన్నారు. ప్రస్తుతం టన్నెల్ లో 10 వేల ఘనపుటడుగుల (క్యూబిక్ మీటర్లు ) బురద ఉందని ప్రాథమికంగా అంచనా వేశామని, ఈ బురదనీటిని బయటికి తీయడమే ప్రధాన సవాలుగా ఉందని పేర్కొన్నారు. కన్వేయర్ బెల్ట్ కు మరమ్మతులు జరుగుతున్నాయని, ఈ కన్వేయర్ బెల్ట్ కు బుధవారం సాయంత్రం లేదా రేపటి లోగా మరమ్మత్తులు పూర్తవుతాయని తెలిపారు. ఈ కన్వేయర్ బెల్ట్ ద్వారా గంటకు 800 టన్నుల ఘణపుటడుగుల బురదను బయటికి తీయ వచ్చన్నారు. వీటిని మరింత త్వరితగతిన వెలికి తీయడానికి అక్కడికి వెళ్లగలిగే జేసీపీ లను తీసుకు పోయేందుకు ప్రయత్నిస్తున్నామని చెప్పారు. టన్నెల్ లో గంటకు 3600 నుండి 5000 లీటర్ల ఊట నీరు వస్తుందని తెలిపారు. లోపలినుండి నీటితోపాటు, బురదను కూడా బయటికి తీయడానికి ఒకే పైప్ లైన్ వినియోగించనున్నామని స్పష్టం చేశారు. ఈ సమీక్షా సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ విపత్తుల నిర్వహణా శాఖ స్పెషల్ సి.ఎస్. అర్వింద్ కుమార్, శీశీదిలి సీఎండీ ముషరాఫ్ అలీ, స్పెషల్ ఆఫీసర్ ఈ. శ్రీధర్, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, ఐజీ చౌహాన్, ఎల్అండ్‌టీ టన్నెల్ రంగ నిపుణులు క్రిస్ కూపర్, రాబిన్స్ కంపెనీ ప్రతినిధి గ్రేన్ మేకర్డ్, ఉత్తరాకండ్ లో ఇలాంటి దుర్ఘటనలో రెస్క్యూ ఆపరేషన్ నిర్వహించిన నిపుణుల బృందం, జేపీ కి చెందిన పంకజ్ గౌర్, నేవీ కి చెందిన మరికోస్, ప్రసాద్, ఆర్మీ కల్నల్ వికాస్, కల్నల్ సురేష్, మోర్త్ డైరెక్టర్ అన్షు కల్కు, ఎన్‌హెచ్ఐడీసీఎల్, ఎన్‌డీఆర్ఎఫ్ కమాండెంట్ ప్రసన్న, అగ్నిమాపక శాఖ రీజినల్ ఫైయిర్ ఆఫీసర్ సుధాకర్ రావు, హైడ్రా కు చెందిన పాపయ్య,శీదిదిలి అధికారి సదానందం,, ఉత్తర కాశీ టన్నెల్ రెస్క్యూ ర్యాట్ మైనర్స్ గ్రూప్ ప్రతినిధి ఫిరోజ్ కురేషి, నవయుగ కు చెందిన రిజులివి కుమార్, ఇతర ఉన్నతాధికారుల బృందం హాజరయ్యారు.

**ఇదీ జరిగింది..**

ఎస్ఎల్‌బీసీ సొరంగం మొదటి ఇన్‌లెట్ నుంచి 13.93 కిలోమీటర్ల లోపల ఈనెల 22న శనివారం ఉదయం 8.30గంటలకు టన్నెల్ పైకప్పు కూలడంతో ప్రమాదం జరిగిన తెలిసిందే. ఆ ఘటనలో సుమారం 46 మంది ప్రాణాలతో బయటపడగా 8మంది టన్నెల్‌లోనే చిక్కుకున్నారు. వారిని రక్షించేందుకు ఎన్‌డీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎఫ్, నేవీ, ఆర్మీ అధికారులు సిబ్బంది ఆధ్వర్యంలో మూడు రోజులుగా సహాయక చర్యలు నిరంతరంగా జరుగుతున్నాయి. ఆర్మీ మేజర్ బృందాలను సైతం టన్నెల్ వద్ద అందుబాటులో ఉంచారు. సీఎం రేవంత్‌రెడ్డి ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తున్నారు. తవ్వకంలో రక్షణ గోడ నిర్మించకపోవడం, భద్రతా ప్రమాణాలు పాటించకపోడం ప్రమాదానికి ప్రధాన కారణంగా తోటి కార్మికులు చెబుతున్నారు.

**ఇదీ జరుగుతున్నది..**

ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో సుమారుగా నాలుగేండ్లుగా నీటి ఊటలు వస్తున్నా అధికారులు నిర్లక్ష్యంగా ఉన్నట్లు తెలుస్తున్నది. సుమారు 400మీటర్ల లోతులో టన్నెల్ నిర్మాణ పనులు చేపట్టడంతో కూలిన చోట మట్టిని తీసే కొద్దీ మళ్లీ మట్టి కూలుతుందని సిబ్బంది చెబుతున్నారు. మట్టిని తొలగించే కొద్దీ మళ్లీ సొరంగంలోకి మట్టి పూడిపడుతుండడంతో రెస్క్యూ ఇబ్బందిగా మారింది.టన్నెల్‌లో గంటకు సుమారు 5వేల లీటర్ల నీటి ఊట రావడం తోడివేతకు మరింత ఇబ్బంది మారింది. టన్నెల్‌లో ప్రమాదం జరిగి మూడు రోజులు అవుతున్నా సిబ్బంది ఆచూకీ లభించకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆ భగవంతుడు పైనే భారం వేశామంటూ చెబుతున్నారు. శ్రీశైల మల్లికార్జునుడే తమ కుటుంబ సభ్యులను కాపాడాలని వేడుకుంటున్నారు.

**ఎవరీ ర్యాట్ హోల్ మైనర్స్**

ర్యాట్ హోల్ మైనర్స్ ఇది ఒక ప్రత్యేక రెస్క్యూ బృందం. గతంలో 2023లో ఉత్తరాఖండ్‌లో జరిగిన ప్రమాదంలో 17రోజులు శ్రమించినా ఫలితం దక్కకపోవడంతో ర్యాట్ హోల్ మైనర్స్ బృందాన్ని రంగంలోకి దింపారు. వారు కేవలం ఒక్కరోజుల్లో 41మందిని సురక్షితంగా బయటకు తీసుకొచ్చారు. ఇదే బృందంలో ఆరుగురిని ప్రస్తుతం ఎస్ఎల్‌బీసీ టన్నెల్ సహాయక చర్యల్లో ఉపయోగిస్తున్నారు. ఎలుకలు రంధ్రాలు చేసినట్లుగా తయారు చేసుకొని భూగర్భం నుంచి బొగ్గును బయటకు తీసే ప్రక్రియనే ర్యాట్ హోల్ మైనింగ్ అంటారు. ఈ రకమైన ప్రక్రియ మేఘాలయ వంటి రాష్ట్రాల్లో కొనసాగుతుంది. ఈ రకమైన పద్ధతిలో వేలాది మంది కార్మికులు పొట్టకూటి కోసం తమ జీవనోపాధి కోసం పనులు చేస్తున్నారు. గతంలో సుప్రీం కోర్టు ఇది సురక్షితమైన పద్ధతి కాదని ఈరకమైన పద్ధతిలో సిబ్బందిని ఉపయోగించరాదని వెలువరించింది. అయితే ప్రస్తుతం ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో వీరి అవసరం ఉండడంతో ప్రత్యేకంగా విమానంలో రప్పించారు.



పాట్నాలో మంగళవారం విమానాశ్రయానికి చేరుకున్న రాష్ట్రపతి ముర్ముకు స్వాగతం పలుకుతున్న బీహార్ సిఎం నితీష్ కుమార్. చిత్రంలో గవర్నర్ ఆరిఫ్ మొహమ్మద్ ఖాన్, కేంద్రమంత్రి నడ్డా

# పసికందు ఐదు లక్షలు!

>> వున్నాయి. కాగా ఈమెకు కొత్తపేట్‌కు చెందిన బట్టు శ్రవణ్ కుమార్ (38), ఇతని భార్య బట్టు దీప్తి (35), ఫలక్‌నుమాకు చెందిన ఆంగోత్ శారద (38), కవాడిగూడకు చెందిన బుద్ది సంపత్ కుమార్ (40) (ఇతను గాంధీ ఆసుపత్రిలో అవుట్ సోర్సింగ్ ఉద్యోగి)లు సహకరించారు. కాగా ఈ ముఠాలో కీలకంగా వ్యవహరించిన వారిలో గుజరాత్‌లోని అహ్మదా బాద్‌కు చెందిన గౌతం సావిత్రి దేవి (27) సహకరించేది. సావిత్రి దేవి అహ్మదాబాద్‌లో మురికివాడలో చిన్నారులను పోషించలేని బీద వారి నుంచి 50 వేల రూపాయ ల నుంచి రెండు లక్షల రూపాయల వరకు ఇచ్చి అప్పుడే పుట్టిన పిల్లలను కొని వారిని హైదరాబాద్ సహా దేశ వ్యాప్తంగా తనకు తెలిసిన ఏజెంట్లకు అమ్మేసేది. ఇలా కృష్ణవేణికి సావిత్రి దేవి నలుగురు చిన్నారులను అమ్మింది. ఇందులో ముగ్గురు ఆడ శిశువులు కాగా ఒక మగ శిశువు. కాగా ఈ ముఠా నుంచి విజయవాడలోని కరెన్సీ నగర్‌కు చెందిన ఎన్ఆర్ఐ ఇన్స్‌టిట్యూట్ అనే కాలేజీలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా వున్న ఒగుటి నాగ వెంకట పవన్ భగవాన్ (35), అతని భార్య రమా శ్రావణి (31) ఆడ శిశువును రెండు లక్షల 70 వేల రూపాయలకు కొనుగోలు చేశారు. వాస్తవానికి ఈ శిశువును సావిత్రి దేవి గుజరాత్‌కు చెందిన వందన, సునీత సుమన్ (వీరిద్దరు పరారీలో వున్నారు) అనే ఇద్దరి సహకారంతో రెండు లక్షల 20 వేలకు కొనుగోలు చేసి అనంతరం రెండు లక్షల 70 వేల రూపాయలకు అమ్మింది. లాభంగా వచ్చిన 50 వేల రూపాయలను అందరు పంచుకున్నారు. ఇదే ముఠా నుంచి మరో ఆడ శిశువును సైదాబాద్‌కు చెందిన తీపాల వినయ్ కుమార్, అతని భార్య స్వాతి (38) అ నే మహిళ రెండున్నర లక్షల రూపాయలకు కొన్నది. ఈ శిశువును సావిత్రి దేవి తన అనుచరుల సహాయంతో రెండు లక్షల రూపాయలకు కొని 50 వేల రూపాయల లాభానికి అమ్మింది. కాగా ఈ ముఠా మగ శిశువును మహబూబాబాద్‌లోని కేసముద్రంకు చెందిన లింగాల రమేష్ (39) అనే వ్యక్తికి నాలుగు లక్షల 80 వేల రూపా యలకు అమ్మింది. ఈ శిశువును సావిత్రి దేవి నాలుగు లక్షల 30 వేల రూపాయలకు కొన్ని 50 వేల రూపాయల లాభానికి అమ్మింది. కాగా సావిత్రి దేవి వద్ద వున్న నాలుగవ మగ శిశువును మంచి ధరకు అమ్మేందుకు చైతన్యపూరి వద్ద తచ్చాడుతుండగా దీనిపై ముందుగానే సమాచారం అందుకున్న పోలీసులు మంగళవారం ఉదయం దాడిచేసి పట్టుకున్నారు. వీరి వద్ద లభ్యమైన మగ శిశువును మొదట హోంకు తరలించి పట్టుబడ్డ వారిని విచారించగా అప్పటికే విక్రయించిన ముగ్గురు చిన్నారుల విషయం వెలుగు చూసింది. దీంతో అమ్మకాలు జరిగిన ముగ్గురు చిన్నారులను వీరిని కొన్న వారి నుంచి స్వాధీనం చేసుకుని హోంకు తరలించారు. ఇదే సమయంలో ఈ ముఠాలోని ఆరుగురితో పాటు చిన్నారులను కొన్నందుకు ఐదుగురిని కటకటాల్లో నెట్టారు. కాగా ఈ తరహా కార్యకలాపాలను ఉపేక్షించేది లేదని కమిషనర్ సుధీర్ బాబు హెచ్చరించారు. ఈ ముఠా గురించి మరింత సమాచారం రాబడతామని, అక్రమాలను వెలికి తీస్తామని ఆయన తెలిపారు. ప్రజలు కూడా ఇలాంటి కార్యకలాపాల గు రించి తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఆయన కోరారు. ఈ ముఠాను పట్టుకున్న పోలీ సులను ఆయన అభినందించారు. ఈ సమావేశంలో ఎల్ బి నగర్ డిసిపి ప్రవీణ్ కుమార్, ఎస్ఓటి డిసిపి రమణా రెడ్డి, అదనపు డిసిపి నంద్యాల నరసింహా రెడ్డి, ఎసిపి శ్రీకాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ విద్యార్థి ఆత్మహత్య

>> తరలించగా అప్పటికే అతను చనిపోయాడు. విషయం తెలిసిన వెంటనే స్థానిక పోలీసులు ఘటనా స్థలికి చేరుకుని రాహుల్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మార్చ్యూరీకి తరలించారు. దీనిపై క్యాంపస్ డైరక్టర్ టిఎస్ సింగ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. కాగా రాహుల్‌కు ఎలాంటి సమస్యలు లేవని అతని సహచరులు చెబుతు న్నారు. సెమిస్టర్‌లో జరిగిన మార్పుల వల్ల పరీక్షలు ఫెయిల్ అవుతాననే భయంతోనే రాహుల్ ఆత్మహత్యకు పాల్పడి వుండవచ్చని సహచర విద్యార్థులు కొందరు చెబు తున్నారు.

# క్రషర్ మిల్లులో ప్రమాదం.. ఇద్దరు మృతి

**ఆలేరు ఫిబ్రవరి 25 ప్రభాభవార్త:** ఆలేరు మండలం శ్రీనివాసపురం గ్రామం లో శ్రీ వెంకటేశ్వర క్రషర్ లో మంగళవారం తెల్లవారు జామున జరిగిన ప్రమాదంలో ఇద్దరు కార్మికులు మృతి చెందగా, ఒకరు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఆలేరు ఎస్సై కె.రజనీకర్ తెలిపిన వివరాల ప్రకారం.. శ్రీనివాసపురం రెవెన్యూ గ్రామ పరిధిలో ఎస్ వి ఇన్ఫ్రాలో లోడింగ్ కోసం టిప్పర్ వెళ్తున్న క్రమంలో అదుపుతప్పి లోతైన ప్రాంతంలోఖి పడిపోవడంతో టిప్పర్ డ్రైవర్ ప్రహ్లాద్ సింగ్(19) సహాయకుడు సందీపిసింగ్(19) అక్కడిక్కడే మృతి చెందారు. టిప్పర్లో ఉన్న మరోవ్యక్తి లోకేష్ హైదరాబాద్ ఒక ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ప్రమాద సంఘటన విషయమై ఫిర్యాదు అందలేదని, ప్రాథమికంగా కేసును నమోదు చేసి విచారణ చేస్తున్నామని చెప్పారు.

# 1న మూడు జిల్లాల్లో లక్ష కొత్త 'కార్డు'లు

>> కార్డులు జారీ చేయలేదు. ఈ క్రమంలో లబ్ధిదారుల సంఖ్య చాలా పెరిగింది. ఈ పది సంవత్సరాలలో పెళ్లి చేసుకొని అత్తగారింటికి వచ్చిన కోడళ్లు, కొత్తగా జన్మించిన పిల్లలు రేషన్ కార్డు కోసం ఎదురు చూస్తున్నారు. ఇది వరకే ప్రజాపాలన, గ్రామ సభల్లో అప్లికేషన్లు పెట్టుకోగా, ఇటీవల మీ సేవ కేంద్రాల ద్వారా కూడా అర్హుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నారు.

# రష్యాకు అమెరికా మద్దతు

>> కండించాలనే యుఎన్ తీర్మానానికి అమెరికా వ్యతిరేకంగా ఓటేయడం గమనార్హం. మరోవైపు అనేక యూరప్ దేశాలు ఈ తీర్మానానికి మద్దతుప్రకటించాయి. భారత్ ఓటింగ్‌కి దూరంగా ఉంది. ఉక్రెయిన్‌లో రష్యా దురాక్రమణను ఖండిస్తూ ఆక్రమిత భూభాగాన్ని తిరిగి ఇవ్వాలని డిమాండ్ చేస్తూచేసిన తీర్మానాన్ని అమెరికా, రష్యా, ఇజ్రాయెల్, ఉత్తర కొరియాతో పాటు మాస్కోతో అనుబంధం ఉన్న 14 దేశాలు ఖండించాయి. అయినా కూడా ఈ తీర్మానాన్ని సమితి సర్వప్రతి నిధుల సభ ఆమోదించింది. అనుకూలంగా 93 ఓట్లు వ్యతిరేకంగా 18 ఓట్లువచ్చాయి. 65 దేశాలు గైర్హాజరయ్యాయి. భారత్, అర్జెంటీనా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, చైనా ఇరాన్‌కూడా ఓటింగ్‌కు దూరంగా ఉన్నాయి. రష్యా ఉక్రెయిన్‌పై యుద్ధం ప్రారంభించి మూడేళ్లు పూర్తయిన సందర్భంగా యుద్ధాన్ని ఆపివేయాలని అనేక దేశాలు ఏకాభిప్రాయం వ్యక్తంచేసాయి. ఇప్పటికేజెలెన్స్కీ పుతిన్‌కు మద్దతిస్తుండటంపై మండిపడుతున్నారు.

# త్వరలో 'లైఫ్ సైన్సెస్' వర్సిటీ ఏర్పాటు

>> ప్రోత్సహించి లైఫ్ సైన్సెస్ రంగాన్ని మరింత వృద్ధి పథంలోకి తీసుకెళ్తామని చెప్పారు. ప్రపంచ వ్యాప్తంగా ఉత్పత్తి అవుతున్న జనరిక్ మందులు, వ్యాక్సీన్లలో తెలంగాణ వాటా రోజురోజుకీ పెరుగుతోందని, 200 కు పైగా దేశాలకు ఏటా 5 బిలియన్ డాలర్ల విలువైన మన ఫార్మా ఉత్పత్తులు ఎగుమతి అవుతున్నాయని చెప్పారు. ఏఐ, క్వాంటం, రోబోటిక్స్ తదితర నూతన టెక్నాలజీ సాయంతో రోగుల అవసరాలకు అనుగుణంగా, వారికి త్వరగా స్వాంతనచేకూరేలా ఔషధాల సామర్థ్యాన్ని పెంచే పరిశోధనలపై ప్రత్యేక ఫోకస్ పెట్టామన్నారు. 15 బిలియన్ డాలర్ల పెట్టుబడి వ్యయంతో మౌలిక సదుపాయాల పరంగా హైదరాబాద్‌ను ప్రపంచస్థాయి నగరంగా తీర్చి దిద్దుతామని చెప్పారు. మరికొన్ని పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపిస్తున్నాయని, ఫలితంగా లైఫ్ సైన్సెస్ గ్లోబల్ సప్లై చెయిన్ లో తెలంగాణ వాటా మరింత పెరిగిందన్నారు. ఆస్ట్రేలియా దేశంలోని క్వీన్స్ ల్యాండ్స్ స్టేట్ గవర్నర్ డాక్టర్ జన్నెట్ యంగ్,క్వీన్స్‌ల్యాండ్ ఆర్థిక ట్రేడ్,ఎంప్లాయిమెంట్ అండ్ ట్రైనింగ్ మినిస్టర్ రోస్లీన్ బేట్స్‌తో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి,ఐటి పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు సమావేశమయ్యారు. తెలంగాణ రాష్ట్రంఒ పరిశ్రమలు,స్పోర్ట్స్ యూనివర్సిటీ, ట్రేడింగ్,ఇతర రంగాల్లో పెట్టుబడులు,ఒప్పందాలపై సమావేశంలో చర్చించారు. రాష్ట్రంలో పెట్టుబడులకు ఒప్పందాలపై క్వీన్స్‌ల్యాండ్ ప్రతినిధులు సానుకూలంగా స్పందించారు. క్వీన్స్‌ల్యాండ్ యూనివర్సిటీ(ఆస్ట్రేలియా), యూకేకి చెందిన ఎన్‌హెచ్ఎస్, టీ-హబ్‌తో ఎంవోయూ చేసుకున్నామని తెలిపారు.



# ఎస్‌బిఐ ఆధ్వర్యంలో వాకథాన్

**హైదరాబాద్, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:** ఆర్థిక అక్షరాస్యత వారంలో భాగంగా ఎస్‌బిఐ వాకథాన్ నిర్వహించింది. హైదరాబాద్‌లోని ఉస్మానియా యూనివర్సిటీ ప్రాంగణంలో మంగళవారం 2కె వాకథాన్" నిర్వహించింది. ఈ సందర్భంగా ఆర్‌బిఐ హైదరాబాద్ డిజిఎం టి జగదీష్ కుమార్ మాట్లాడుతూ ఈ సంవత్సరం గృహిణులను లక్ష్యంగా చేసుకుని ఆర్థిక ప్రణాళి, అలాగే శ్రామిక మహిళలకు పొదుపు, రిస్క్ నిర్వహణ, మహిళా వ్యవస్థాపకుల వృద్ధికి క్రెడిట్ పొందడం వంటివి చేపడతున్నట్లు చెప్పారు. బ్యాంకర్లు మహిళా కస్టమర్లలో ఆయా అంశాలపై మరింత అవగాహన కల్పించాలన్నారు. అలాగు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి తగిన నిర్ణయాలు తీసుకునేలా సన్నద్ధం చేయాలని తెలిపారు. హైదరాబాద్ సర్కిల్ సిజిఎం రాజేష్ కుమార్ మాట్లాడుతూ మహిళల యొక్క అత్యంత ప్రాముఖ్యత, స్థిరమైన ఆర్థిక వృద్ధికి వారి సహకారాన్ని గూర్చి వెల్లడించారు. స్త్రీ శక్తి యోజన, స్వయం సహాయక సంఘాలకు బ్యాంక్ లింకేజీలు మొదలైన పథకాల ద్వారా వారిని సాధికారత వైపు దృష్టి సారించే చూడాలన్నారు. ఈ వాకథాన్‌లో విశ్వవిద్యాలయ విద్యార్థులతోపాటు 400 మంది పాల్గొన్నారు.

## శివతత్వం సర్వ మానవకోటికి సదా అనుసరణీయం

### పిసిసి చీఫ్ మహేష్‌కుమార్‌గౌడ్

**హైదరాబాద్, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:** శివతత్వం సర్వ మానవకోటికి సదా అనుసరణీయమని లయకారుడు గరళం మింగి ప్రపంచాన్ని నిలిపిన రోజును భక్తి శ్రద్ధలతో పండుగ చేసుకొనే ప్రజలందరికీ శివరాత్రి శుభాకాంక్షలు అని పిసిసి అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్‌గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలం దరూ భక్తిశ్రద్ధలతో శివరాత్రి పండుగను జరుపుకోవాలని ఆయన కోరారు. ఈ పర్వదినాన భక్తులు చేపట్టే ఉపవాస దీక్షలు, రాత్రి జాగరణ వంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రతి ఒక్కరిలో ఆత్మశుద్ధిని, పరివర్తనను కలిగిస్తాయని వివరించారు. భక్తిశ్రద్ధలతో శివరాత్రి పర్వదినాన్ని జరుపుకుంటున్న భక్తులందరికి ఈశ్వర కటాక్షం కలగాలని మనసారా కోరుకుంటున్నారు.

# తెలుగు రాష్ట్రాల్లో శివరాత్రి ఉత్సవాలకు ఘనంగా ఏర్పాట్లు

**హైదరాబాద్, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:** శివరాత్రి ఉత్సవాలను పురస్కరించకుని ఉభయ తెలుగు రాష్ట్రాలో ఏర్పాట్లు ఘనంగా జరుగుతున్నాయి. ఇప్పటికే అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. శైవదేవాలయాలను రంగు రంగులు విద్యుత్ దీపాలతో ప్రత్యేకంగా అలంకరించారు. తెలంగాణలో భక్తుల తాకిడి అధికంగా ఉండే వేముల వాడ, కాళేశ్వరం, రంగారెడ్డి జిల్లాలోని కీసర, రామప్ప, మేళ చెరువు, స్వయం భూ శంభు లింగేశ్వర స్వామి దేవస్థానం, చాయ సోమేశ్వర ఆలయం, పాలకుర్తి, వెయ్యి స్తంభాల గుడి, మెట్టుగట్ట దేవాలయం, కాశిబుగ్గ ఆలయం, భద్రకాళి తదితర దేవస్థానాల్లో ఏర్పాట్లకు సంబంధించి మంత్రి కొండా సురేఖ ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహిస్తునే ఉన్నారు. ఆలయ సాంప్రదాయాలకు అనుగుణంగా రుద్రాభిషేకం, సామూహిక బిల్వార్చన ,రుద్రహోమంతో పాటు క్యూ లైన్ మేనేజ్‌మెంట్ భక్తులకు తాగు నీటి ఇబ్బంది కలగకుండా ,ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, విద్యుత్ వసతి, వాహనాల పార్కింగ్, చలువ పందిళ్లు, తాత్కాలిక మరుగుదొడ్లు తదితర ఏర్పాట్లపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఇప్పటికే ఆదేశాలు జారీ చేశారు. ఆంధ్ర ప్రదేశ్ దేవాయాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామానారాయణరెడ్డి బుధవారం జరగనున్న శివరాత్రి ఉత్సవాలకు సంబంధించిన ఏర్పాట్లను ఏప్పటికప్పుడు సమీక్షిస్తున్నారు. ముఖ్యంగా ఏపీలోని శ్రీశైలం, కోటప్ప కొండ, శ్రీకాళ హస్తి, రామతీర్థం, ఇతర శైవ క్షేత్రాల్లో ఏర్పాట్లను ఘనంగా చేస్తున్నారు. ముఖ్యంగా శ్రీశైలంలో స్వామి వారినికి దర్శించు కునేందకు అటవీ మార్గంలో వచ్చే భక్తులకు, గిరిజన గ్రామల్లో మంచి నీరు, ఆహారం అందించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. శ్రీశైలం టోల్ గేట్ వద్ద భక్తుల రద్దీనికి తట్టుకు నేందుకు వాహనాదారులు వద్ద నుంచి ఎటువంటి టోల్ గేట్లను లేకుండా అనుమతి ఇస్తున్నారు. శివరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని ఆర్‌టిసి అధికారులు కూడా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఇందులో భాగంలో నగరం నుంచి కీసర ప్రాంతానికే కాకుండా, వేములవాడ, కాళేశ్వరం, నల్గొండంలోని చాయ సోమేశ్వర ఆలయం, మహాబూబ్‌నగర్‌లోని జోగులాంబ దేవాలయం వంటి ప్రాంతాలకే కాకుండా ఏపీలోని శ్రీశైలం, శ్రీకాళహస్తి, కోటప్ప కొండ తదితర దేవాలయాలకు కూడా భక్తుల సౌకర్యాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రత్యేక బస్సులను నడుపుతున్నారు.



మంగళవారం వేములవాడ రాజరాజేశ్వరస్వామి ఆలయంలో భక్తుల రద్దీ

### పటిష్ట ఏర్పాట్లు చేయండి..

### ఆదేశాలు జారీ చేసిన మంత్రి కొండా

మహా శివరాత్రి పర్వదినంగా సందర్భంగా రాష్ట్రంలోని అన్ని శైవ క్షేత్రాల్లో ఏర్పాట్లు చేయాలని, భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూడాలని దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అధికారులను ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా బుధ, గురువారాల్లో శివరాత్రి ఉత్సవాలు జరగనున్న నేపథ్యంలో భక్తుల తాకిడి అధికంగా ఉండే వేములవాడ, కాళేశ్వరం, కీసర రామలింగేశ్వర స్వామి, ఏడుపాయల వన దుర్గ భవానీ అమ్మవారు, రామప్ప, మేళ్లచెరువు స్వయంభు శంభు లింగేశ్వర స్వామి దేవస్థానం, చాయా సోమేశ్వర ఆలయం పానగళ్ళు, సోమేశ్వర దేవస్థానం పాలకుర్తి, వెయ్యి స్థంభాల గుడి, మెట్టుగుట్ట దేవాలయం, కాశిబుగ్గ ఆలయం, భద్రకాళి, తదితర దేవస్థానాల్లో అవసరమైన ఏర్పాట్లపై ఉన్నతాధికారుల నుండి వివరాలు అడిగి తెలుసుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులకు కలగకుండా అన్ని వసతులు కల్పించాలని మంత్రి కొండా సురేఖ సూచించారు. ఆలయ సాంప్రదాయాల ప్రకారం రుద్రాభిషేకం, సామూహిక బిల్వార్చన, రుద్ర హోమం, ప్రవచనాలతోపాటు క్యూలైన్ మేనేజ్‌మెంట్, తాగునీరు వసతి, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, విద్యుత్ వసతి, వాహనాల పార్కింగ్, ఆరుబయట ప్రదేశాల్లో విద్యుద్దీపాల ఏర్పాటు, చలువ పందిళ్లు, తాత్కాలిక మరుగుదొడ్ల ఏర్పాట్లపై మంత్రి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎక్కడైనా సమస్యలుంటే తన దృష్టికి తీసుకురావాలన్నారు.

# సిరిసిల్ల కలెక్టర్‌పై సిఎస్‌కు బిఆర్ఎస్ నేతల ఫిర్యాదు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి 25:** సిరిసిల్ల కలెక్టర్ సందీప్‌కుమార్ ఝాపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారికి శాసనమండలిలో బీఆర్ఎస్ పక్ష నేత, ఎమ్మెల్సీ మధుసూదనాచారి, ఎమ్మెల్యేలు కేపీ వివేకానంద, సంజయ్‌కుమార్‌లు ఫిర్యాదు చేశారు. అనంతరం వారు సచివాలయం మీడియా పాయింట్ వద్ద మాట్లాడుతూ.. బీఆర్ఎస్‌కు అనుకూలంగా ఉన్న వారిని అనవసరంగా ఇబ్బంది పెడుతున్నారని అన్నారు. సిరిసిల్లలో కేటీఆర్ పై అభిమానంతో ఓ అభిమాని టీ షాప్ నిర్వహిస్తుండగా.. ట్రేడ్ లైసెన్స్ లేదని షాప్ క్లోజ్ చేయడమే కాకుండా, వ్యక్తిగతంగా ఆ వ్యక్తిని ఇబ్బందుల గురిచేస్తున్నారని పేర్కొన్నారు. స్వయంగా సిరిసిల్ల కలెక్టర్ అధికార దర్పంతో ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారం దుర్వినియోగం చేసి ప్రజల్ని భయపెడుతున్నారని అన్నారు. ఎటువంటి నోటీసు ఇవ్వకుండా షాపును క్లోజ్ చేయడం ఏంటని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పాలనలో అధికారులు రాజ్యాంగాన్ని తొక్కుతూ అధికారులు పనిచేస్తున్నారని చెప్పారు. రాష్ట్రంలో అధికారుల పనితీరుపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశామని, చర్యలు తీసుకుని నియంత్రించాలని విజ్ఞప్తి చేసినట్టు తెలిపారు. నియంత్రిం చకుంటే బీఆర్ఎస్ తరపున రాష్ట్రవ్యాప్తంగా ఆందోళ నలు చేపడతామని బిఆర్ఎస్ నేతలు ప్రకటించారు.

# వ్యవసాయానికి ప్రత్యేక నిధులు కేటాయించండి

## డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్కతో రైతు కమిషన్ ఛైర్మన్ కోదండరెడ్డి

**హైదరాబాద్, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:** తెలంగాణలో వ్యవసాయ, అనుబంధ రంగాలకు వచ్చే 2025-26 వార్షిక అంచనా బడ్జెట్‌లో ప్రత్యేక నిధులు కేటాయించాలని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కను రైతు కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి కోరారు. ఈ మేరకు హైదరాబాద్‌లో విక్రమార్కను కలిసి వినతిపత్రం సమర్పించారు. క్షేత్ర స్థాయిలో రాష్ట్రంలో పర్యటించి వ్యవసాయదారులు, కౌలు రైతులతో కలిసి అభిప్రాయ సేకరణ చేపట్టినట్లు చెప్పారు. బడ్జెట్‌లో కూరగాయలు, పండ్లు పులతోటలకు ప్రాధాన్యత ఇవ్వాల న్నారు. ఉద్యానవన పంటల సాగు విస్తీర్ణం పెరగాలన్నా, దిగుబడి రావాలన్నా రైతులకు సబ్సీడీ పథకాలు అందుబాటులోకి తేవాలన్నారు. అయితే భూగర్భ జలాలపై ఆధారపడిన రైతులకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. అదేవిధంగా చాలావరకు రైతులు ప్రకృతి వ్యవసాయానికి మొగ్గు చూపుతున్నారని గుర్తుచేశారు. దీనికి కూడా ప్రభుత్వం ప్రధాన్యత కింద తీసుకోవాలన్నారు. ఉపాధి హామీ పథకం రాష్ట్రంలో అమల్లో ఉందని, ఇదే సమయంలో వ్యవసాయ రంగానికి కూలీల కొరత తీవ్రంగా వేధిస్తోందని వివరించారు. ఈ నేపథ్యంలో ఉద్యాన వన పంటలు సాగుచేసే రైతులకు ఉపాధి హామీ పథకాన్ని అనుసంధానం చేయాలని సూచించారు. ఇక పసుపు, కూరగా యలు, పూలతోటలు పండించే వారికీ యాంత్రీకరణ పద్ధతులు అవసరమని, అందులో చిన్న యంత్ర పరికరాలు ఇస్తే మంచిదని చెప్పారు.

దీంతో రాష్ట్రంలో చిన్న కమతాలు ఎక్కువగా ఉండడం వల్ల వారికీ మరింత మేలు జరుగుతుందన్నారు. అలాగే కోతుల బాధ నివారణకై సోలార్ ఫెన్సింగ్ ఒక్కటే మార్గమని, రైతులు దీనిని ఏర్పాటు చేసుకోడానికి ప్రభుత్వం సబ్సీడీ ఇవ్వాలన్నారు. ఇందువల్ల ఉద్యాన పంటల ఉత్పతులు మరింత పెరుగుతాయని తెలిపారు. దీనికి డిప్యూటీ సీఎం విక్రమార్క సానుకూలంగా స్పందిం చినట్లు రైతు కమిషన్ ఛైర్మన్ కోదండరెడ్డి పేర్కొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు మృతి

**మునిపల్లి, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:** మునిపల్లి మండలం బుదేరా సమీపం వద్ద మంగళవారం రాత్రి 8 గంటల ప్రాంతంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకే కుటుం బానికి చెందిన ముగ్గురు వ్యక్తులు మృతి చెందారు. బుదేరా పోలీసుల కథనం ప్రకారం మండలంలోని అంతారం గ్రామానికి చెందిన పిచ్చకుంట్ల రవి అతని భార్య శోభ తల్లి లక్ష్మీ మ్రలు బైక్ పై అంతారం నుండి సదాశిపేట వైపు వెళుతుండగా బుదేరా సమీపంలో వారు ప్రయాణిస్తున్న బైకు డివైడర్ను ఢీకొనగా అదే సమయంలో లారీ వారి పైనుండి వెళ్లడంతో ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందారు.

# 27న జరిగే పోలింగ్ లో కాంగ్రెస్ ను చిత్తుగా ఓడిస్తాం

### ముస్లింలను బిసిల్లో కలిపితే ఊరుకునే ప్రసక్తే లేదు

### పోన్ ట్యాపింగ్ కేసు ఏమైంది?

### కేంద్ర సహాయమంత్రి బండి సంజయ్

**కరీంనగర్,ప్రభాతవార్త:** ఇటివలే జరిగిన ఇండియా, పాకిస్తాన్ ఛాంపియన్ ట్రోఫీ మ్యాచ్ లో ఇండియా గెలిచింది, బీజేపీది ఇండియా జట్టు అని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. పాకిస్తాన్ గెలిస్తే సంబురాలు చేసుకునే ఎంఐఎంతో అంటకాగుతున్న కాంగ్రెస్ ది పాకిస్తాన్ జట్టు అని తెలిపారు. ఈనెల 27న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల మ్యాచ్ లోనూ గెలుపు బీజేపీదే అన్నారు. పాకిస్తాన్ ను చిత్తు చేసి తీరుతాం అని బండి సంజయ్ వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ 14 నెలల పాలన బాగుందని విర్రవీగుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలను రెఫరెండంగా తీసుకునేందుకు సిద్ధమా? అని సవాల్ విసిరారు. తెలంగాణ సహా ఏ గ్రామానికి, ఏ మున్సిపాలిటీ, కార్పొరేషన్ కు కేంద్రం ఎన్ని నిధులిచ్చింది? రాష్ట్రం ఎంత ఖర్చు చేసిందనే వివరాలపై లెక్కా పత్రంతో సహా బహిరంగంగా చర్చించేందుకు సిద్ధమని స్పష్టం చేశారు.

తాము గతంలోనే సవాల్ చేస్తే సీఎం తోకముడిచిన విషయాన్ని గుర్తు చేశారు. మంగళవారం కరీంనగర్ లోని ఎంపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యేలు పాయల శంకర్, కాటేపల్లి వెంకటరమణారెడ్డి, మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, మాజీ మేయర్ సునీల్ రావు, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి జె.సంగప్పలతో కలిసి బండి సంజయ్ మాట్లాడారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను తప్పుపడుతూ తీవ్రస్థాయిలో సంజయ్ ధ్వజమెత్తారు. తెలంగాణలో ఇండియా టీం, పాకిస్తాన్ టీం మధ్య మ్యాచ్ జరగబోతోంది, ఇండియా గెలవాలనుకుంటే బీజేపీకి ఓటేయండన్నారు. పాకిస్తాన్ గెలవాలనుకుంటే కాంగ్రెస్ కు ఓటేయండి, బీజేపీ గెలిస్తే పట్టభద్రులు, టీచర్ల ఆకాంక్షలను నెరవేరుస్తామన్నారు. కుల గణనకు మేం వ్యతిరేకం కానేకాదన్నారు. బీసీ జాబితాలో ముస్లింలను చేర్చడాన్ని వ్యతిరేకిస్తున్నామని తెలిపారు. తెలంగాణలోనూ ఎప్పటి నుండో దూదేకుల కులాలకు రిజర్వేషన్లు అమలు అవుతున్నాయి, మేం ఏనాడూ అభ్యంతర పెట్టలేదన్నారు. కానీ 12.5 శాతం జనాభా ఉన్న ముస్లిం జనాభాలో 8.8 శాతం మందిని బీసీల్లో కలుపుతామంటే ఎందుకు ఒప్పుకుంటామన్నారు. నూటికి 88 మందికిపైగా ముస్లింలను బీసీల్లో కలిపి నిజమైన బీసీల పొట్టకొడతారా అని అడిగారు.

ముస్లిలందరినీ బీసీల్లో చేర్చి బిల్లు పంపితే ఎందుకు ఆమోదించాలి? 60 లక్షల మంది బీసీల జనాభా ఎట్లా తగ్గిందో సమాధానం చెప్పాలన్నారు. సమగ్ర కుటుంబ సర్వేలో బీసీ జనాభా 56 శాతం జనాభా ఉందని నాటి మంత్రులు కేటీఆర్, హరీష్ అసెంబ్లీలో చెబితే ఎందుకు అభ్యంతరం చెప్పలేదన్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసుపై హైకోర్టులో పిటిషన్ వేసి సీబీఐ విచారణ జరిపించాలని కోరితే ప్రభుత్వం ఒప్పుకోని విషయం నిజం కాదా అని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాతే ప్రభాకర్ రావు, శ్రవణ్ విదేశాలకు పారిపోయారు, వాళ్లను అరెస్ట్ చేయకుండా పారిపోయేలా చేసిందే కాంగ్రెస్ అన్నారు.

# కాళేశ్వర క్షేత్రంలో ప్రారంభమైన మహాశివరాత్రి ఉత్సవాలు

### మహారాష్ట్ర, చత్తీస్‌గఢ్ రాష్ట్రాల నుండి భక్తుల రాక

### 200 మంది పోలీసులతో బందోబస్తు..

**ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో:** కాళేశ్వరం క్షేత్రంలో మూడు రోజులపాటు మహాశివరాత్రి ఉత్సవాలు ప్రారంభం అయ్యాయి. గణపతి పూజతో ఉత్సవాలు ప్రారంభం కాగా సాయంత్రం ఊరేగింపు, ఎదుర్కోలు సేవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ అధికారులు వెల్లడించారు. కాగా నేడు ససాయంత్రం 4:35 నిమిషాలకు శ్రీ శుభానంద ముక్తీశ్వర స్వామి కళ్యాణోత్సవం, రాత్రి 12 గంటలకు లింగోద్భవ పూజ ఉండనున్నట్లు తెలిపారు. 27న పూర్ణహుతి, ఆదిముక్తీశ్వరాలయంలో స్వామి వారి కల్యాణం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ ఉత్సవాలకు తెలుగు రాష్ట్రాలతోపాటు పొరుగున ఉన్న మహరాష్ట్ర, చత్తీస్‌గఢ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుండి భక్తుల రానున్నట్లు తెలిపారు. ఉత్సవాలక్జుసుమారు లక్ష మంది భక్తులు వస్తారని అధికారుల అంచనా వేస్తున్నారు. ఎలాంటి అవాంఛనియా సంఘటనలు జరుగకుండా ఏర్పాట్లు చేశారు. మహా శివరాత్రి ఉత్సవాల్లో 200 మంది పోలీసులతో భారీ బందోబస్తు నిర్వహిస్తున్నట్లు అధికారులు వెల్లడించారు.

**కాళేశ్వరంలో మహాశివరాత్రి ఉత్సవాల ఏర్పాట్లు..**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా పవిత్ర పుణ్యక్షేత్రం కాళేశ్వర క్షేత్రంలో ఈ నెల 25 నుంచి మూడు రోజుల పాటు మహాశివరాత్రి ఉత్సవాలు ఘనంగా జరగుతున్నాయి. మహాశివరాత్రి ఉత్సవాలకు ఆలయ అధికారులు ఏర్పాట్లు చేపడుతున్నారు. మంగళవారం గణపతి పూజతో ఉత్సవం ప్రారంభం అయింది. సాయంత్రం ఊరేగింపు, ఎదుర్కోలు సేవ, నేడు సాయంకాలం 4.35 గంటలకు శుభానంద ముక్తీశ్వర కల్యాణం, రాత్రి 12 గంటలకు లింగోద్భవ పూజ, 27న ఆదిముక్తీశ్వరాలయంలో స్వామి వారి కళ్యాణం నిర్వహించనున్నట్లు ఆలయ ఉప ప్రధాన అర్చకులు ఫణీంద్ర శర్మ తెలిపారు.


తెలంగాణ ప్రభుత్వం
ఫారం-VII
(Declaration) రూఢీ ప్రకటన

భూసేకరణ, పునరావాస, పునస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార హక్కు చట్టము 2013 (చట్టం 30/2013) సెక్షన్ 19(1) మరియు తెలంగాణ రాష్ట్ర భూసేకరణ, పునరావాస, పునస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార నియమావళి 2014 రూల్ 25 ప్రకారము

Gaz. No. 06/2025
File. No. G2/1377/2024 తేది: 03.02.2025

నాగర్‌కర్నూల్ జిల్లా బిజినపల్లి మండలంలోని మహదేవునిపేట గ్రామము వద్ద ప్యాకేజి నెం. 29 మార్కేండయ్య లిఫ్ట్ యొక్క పోలేపల్లి కెనాల్ గ్రామ పరిధి నందు ఈ క్రింది షెడ్యూల్‌లో ఉదహరించిన ఎ.లు 3.00గుం. భూమి ప్రజా ప్రయోజనార్థం అనగా మార్కేండేయ లిఫ్ట్ యొక్క పోలేపల్లి కెనాల్ నిమిత్తం సేకరించవలసిన అవసరం ఉన్నదని జిల్లా కలెక్టర్ నాగర్‌కర్నూల్ గారు భావిస్తున్నారు. కాబట్టి ఎ.లు. 3.00గుం. భూమి మార్కేండేయ లిఫ్ట్ యొక్క పోలేపల్లి కెనాల్ నిమిత్తం భూసేకరణ ద్వారా సేకరించుటకుగాను రూఢీ ప్రకటన చేయడమైనది. సేకరించడానికి నిర్ధారించిన భూముల వివరాలు సంక్షిప్తంగా క్రింది ప్రకారం గలవు.

గ్రామము : మహదేవునిపేట మండలం : బిజినపల్లి జిల్లా : నాగర్‌కర్నూల్

| క్ర. సం. | సర్వే నెం./ఎస్.డి. నెం. | పట్టా/ ఇనాం etc. | భూవర్గీకరణ మెట్ట /తరి | భూసేకరణకు ప్రతిపాదించిన విస్తీర్ణము ఎ.సెంట్లు/ ఎ.గుంటలు | పట్టాదారు పేరు అనుభవదారు పేరు మరియు ఏదైనా హక్కులు గల ఇతర వ్యక్తులు | సరిహద్దులు తూ | ద | తూ | ప | చెట్లు పేర్లు | చెట్లు సంఖ్య | నిర్మాణము వర్గము | విస్తీర్ణము |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 | 13 | 14 |
| 1 | 15 | లావుని పట్టా | మెట్ట | 0.28 | ఎల్.నాగరాజు తండ్రి: రాముడు (0.02), పి.నాగమ్మ భర్త: అంజనేయులు(0.02), ... [illegible] | VB | 14 | 17 | VB | లేవు | లేవు | లేవు | లేవు |
| 2 | 16 | పట్టా | మెట్ట | 0.08 | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] |
| 3 | 17 | పట్టా | మెట్ట | 0.14 | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] |
| 4 | 18 | పట్టా | మెట్ట | 0.13 | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] |
| 5 | 19 | పట్టా | మెట్ట | 0.14 | డి.మల్లేష్ తండ్రి: పెద్దహనుమయ్య (0.08), ... [illegible] | VB | 23 | 20 | 18 | లేవు | లేవు | సైడ్ డ్రైన్ | 2 |
| 6 | 20 | పట్టా | మెట్ట | 0.15 | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] |
| 7 | 21 | పట్టా | మెట్ట | 0.28 | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] |
| | | | మొత్తం | 3.00 | | | | | | | | | |

భూసేకరణ చట్టం 30/2013లోని సెక్షన్ 15 అనుసరించి పైన కనబరిచిన భూములకు సంబంధించినటువంటి రైతుల నుండి ఎటువంటి అభ్యంతరములు/ ఆక్షేపణలు లేనందున ఇట్టి రూఢీ ప్రకటన చేయడమైనది. ... [illegible]

సం/-. స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (భూ.సే.), యూనిట్-I, యం.జి.ఎల్.ఐ.యస్.పి., నాగర్‌కర్నూల్ సం/- అదనపు కలెక్టర్, నాగర్‌కర్నూల్ సం/-. జిల్లా కలెక్టర్ నాగర్‌కర్నూల్

DIPR RO.NO: 721/LA/PP/Advt/Pub/2024-25



తెలంగాణ ప్రభుత్వం
ఫారం-VII
(Declaration) రూఢీ ప్రకటన

భూసేకరణ, పునరావాస, పునస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార హక్కు చట్టము 2013 (చట్టం 30/2013) సెక్షన్ 19(1) మరియు తెలంగాణ రాష్ట్ర భూసేకరణ, పునరావాస, పునస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార నియమావళి 2014 రూల్ 25 ప్రకారము

Gaz. No. 11/2025
File. No. G2/1381/2024 తేది: 03.02.2025

నాగర్‌కర్నూల్ జిల్లా బిజినపల్లి మండలంలోని లట్టుపల్లి గ్రామ పరిధి నందు ఈ క్రింది షెడ్యూల్‌లో ఉదహరించిన ఎ.5.37 గుంటలు భూమి ప్రజా ప్రయోజనార్థం అనగా కర్వెనతాండ లిఫ్ట్ యొక్క లట్టుపల్లి కెనాల్ నిమిత్తం సేకరించవలసిన అవసరం ఉన్నదని జిల్లా కలెక్టర్ నాగర్‌కర్నూల్‌గారు భావిస్తున్నారు. కాబట్టి ఎ.లు. 5.37 గుం॥ భూమి కర్వెనతాండ లిఫ్ట్ యొక్క లట్టుపల్లి కెనాల్ నిమిత్తం భూసేకరణ ద్వారా సేకరించుటకుగాను రూఢీ ప్రకటన చేయడమైనది. సేకరించడానికి నిర్ధారించిన భూముల వివరాలు సంక్షిప్తంగా క్రింది ప్రకారం గలవు.

గ్రామము : లట్టుపల్లి మండలం : బిజినపల్లి జిల్లా : నాగర్‌కర్నూల్

| క్ర. సం. | సర్వే నెం./ఎస్.డి. నెం. | పట్టా/ ఇనాం etc. | భూవర్గీకరణ మెట్ట /తరి | భూసేకరణకు ప్రతిపాదించిన విస్తీర్ణము ఎ.సెంట్లు/ ఎ.గుంటలు | పట్టాదారు పేరు అనుభవదారు పేరు మరియు ఏదైనా హక్కులు గల ఇతర వ్యక్తులు | సరిహద్దులు తూ | ద | తూ | ప | చెట్లు పేర్లు | చెట్లు సంఖ్య | నిర్మాణము వర్గము | విస్తీర్ణము |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 | 13 | 14 |
| 1 | 436 | లావుని పట్టా | మెట్ట | 1.32 | ఆర్.సురేష్ తండ్రి:సేవ్య, ... [illegible] | 571 | 436 | 436 | VB | లేవు | లేవు | లేవు | లేవు |
| 2 | 448 | పట్టా | మెట్ట | 2.00 | [illegible] | 447 | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] |
| 3 | 447 | పట్టా | మెట్ట | 0.08 | [illegible] | 444 | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] |
| 4 | 446 | పట్టా | మెట్ట | 1.36 | ... ఆర్.సేవ్య తండ్రి: బాలియా (0.07), ఆర్.సువాలి భర్త: బొద్దు (0.07) | 444 | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] |
| | | | మొత్తం | 5.37 | | | | | | | | | |

భూసేకరణ చట్టం 30/2013లోని సెక్షన్ 15 అనుసరించి పైన కనబరిచిన భూములకు సంబంధించినటువంటి రైతుల నుండి ఎటువంటి అభ్యంతరములు/ ఆక్షేపణలు లేనందున ఇట్టి రూఢీ ప్రకటన చేయడమైనది.
భూసేకరణ తలపెట్టిన భూమిలో బొగ్గు, ఇనుము, స్టీల్ మరియు ఇతర ఖనిజములు ఇట్టి భూములలో లేదా కొంత భాగములో లభ్యమైనచో, ఆ ఖనిజాలు ప్రాజెక్ట్ నిర్మాణమునకు ఉపయోగమున్న పక్షములో, వాటిని స్వీకరించబడును. లేనిచో స్వీకరించబడవు.
పైన చూపిన భూమిని భూసేకరణ చేయు భూముల యొక్క ప్లాన్ ఏదైనా పని దినములలో మరియు కార్యాలయ పని వేళలలో భూసేకరణ అధికారి మరియు ప్రత్యేక ఉప కలెక్టర్ కార్యాలయము, నాగర్‌కర్నూల్ నందు పరిశీలించుకొను నిమిత్తం అందుబాటులో ఉండును.
సామాజిక ఆర్థిక సర్వే నివేదిక ప్రకారము పైన చూపిన భూసేకరణ పిమ్మట ఏ ఒక్కరునూ వారి జీవనోపాధి కోల్పోవడం గానీ, భూమి లేని వారిగా గాని జరగడము లేనందున ఇట్టి భూసేకరణ ప్రక్రియనందు పునరావాస మరియు పునరావాస కల్పన ప్రతిపాదనలు ఏమియును లేవు.

సం/-. స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (భూ.సే.), యూనిట్-I, యం.జి.ఎల్.ఐ.యస్.పి., నాగర్‌కర్నూల్ సం/- అదనపు కలెక్టర్, నాగర్‌కర్నూల్ సం/-. జిల్లా కలెక్టర్ నాగర్‌కర్నూల్

DIPR RO.NO: 727/LA/PP/Advt/Pub/2024-25





వార్త

నీ ప్రయత్నం లేకుండా నిన్ను ఎవరైనా మరీపైకి తీసుకెళ్లలేరు. అలాచేస్తే నీవక్కడ ఉండలేవు. నీవు సొంతంగా ప్రయత్నిస్తే పర్వతాలే అధిరోహించగలవు.

-రోజర్

# జనారణ్యంలోకి వన్యప్రాణులు!

అటవీ రక్షణకు కోట్లాది రూపాయలు వెచ్చిస్తున్నా, అడవులను ధ్వంసం చేసేవారిని ఉక్కుపాదంతో అణచివేస్తామని అటు కేంద్రపాలకులు, ఇటు రాష్ట్రాల పాలకులు ఎన్ని హెచ్చరికలు చేసినా, ఆశించిన ఫలితాలు లభించడం లేదు. అంతకంతకు అటవీ విధ్వంసం పెరిగిపోతున్నది. కొందరు అధికారుల అవినీతి, నిర్లక్ష్యం, అన్నింటి కంటే ముఖ్యంగా రాజకీయ జోక్యంతో చట్టాలు నిరుప యోగం అవుతున్నాయి. అరణ్యాలను స్మగ్లర్లకు, వేటగాళ్లకు వదిలి కొందరు అధికారులు జనారణ్యానికే పరిమితం కావడంతో పరిస్థితి అంతకంతకు దిగజారిపోతున్నది. ఒకనాడు కాకులు దూరని కీకారణ్యాలుగా పేరుపొందిన నలమల, దండకారుణ్యాలు సైతం మైదానాలుగా మారిపోతున్నాయి. ఈ అటవీ సంపదతోపాటు వీటినే ఆధారంగా చేసుకొని శతాబ్దాల తరబడి జీవనం సాగిస్తున్న పెద్ద పులులు, చిరుత పులులు, ఏనుగులు, దుప్పులు, అడవి పందులు, కుందేళ్లు ఇలా ఒక్కటేమిటి సమస్త ప్రాణాలు వేటగాళ్ల బారినుంచి తప్పించుకోలేక కాలగర్భంలో కలిసిపోతున్నాయి. అడవుల విస్తీర్ణం తగ్గడం, స్మగ్లర్ల కార్యక్ర మాలు పెరగడంతో ఈ వన్యప్రాణులకు అక్కడ ఆహారం దొరక్క జనారణ్యాలపై పడుతున్నాయి. ఇటీవల అనేక ప్రాంతాల్లోని గ్రామాల్లోకి పులులు, ఎలుగుబంట్లు, అడవి పందులు, ఏనుగులు తదితర వన్యప్రాణులు ఎన్నో జనారణ్యంలోకి చొచ్చుకు వచ్చి ఆహారంకోసం రైతుల పంటలపై పడుతున్నాయి. శ్రీకాకుళం, విజయనగరం, తదితర ఉత్తరాంధ్ర జిల్లాల్లో, రాయలసీమలోని చిత్తూరు, కడప, తదితర ప్రాంతాల్లో అడవి ఏనుగులు పంటల విధ్వంసానికి పాల్పడుతున్నాయి. ఎన్నో వ్యయప్రయాసలకు ఓర్చి సాగు చేసిన పంటలు కళ్లముందే ఏనుగుల గుంపులు తొక్కి విధ్వంసం చేస్తుంటే వాటిని ఎలా బయటకు పంపి తమ పంటలను రక్షించుకోవాలో రైతులకు దిక్కుతోచడం లేదు. ధైర్యం చేసి అడ్డువెళ్లిన వారి ప్రాణాలు తీసిన సందర్భాలు కూడా ఉన్నాయి. తాజాగా ఆంధ్రప్రదేశ్‌లో అన్నమయ్య జిల్లా ఓబులవారి మండలంలో గుండాల కోనకు వెళుతున్న భక్తులపై ఏనుగుల గుంపు సోమవారం రాత్రి దాడికి తెగబడింది. శివరాత్రి పండుగ సందర్భంగా శివుణ్ణి దర్శించుకునేందుకు వెళుతున్న భక్తుల సమూహంపై ఏనుగులు ఒక్కసారిగా దాడి చేశాయి. ఇందులో ముగ్గురు చనిపోగా మరో ఇద్దరు క్షతగాత్రులయ్యారు. మరి కొందరు తృటిలో తప్పించుకున్నట్లు చెప్తున్నారు. ఈ దాడి పట్ల ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు పదిలక్షల రూపాయలు, క్షతగాత్రులకు ఐదేసి లక్షలచొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించి వారి కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని ప్రకటించారు. ఎన్ని ఓదార్పు మాటలు చెప్పినా, మరెంత డబ్బు సహాయం చేసినా పోయిన ప్రాణాలు తిరిగిరావు.


ఇలా ఏనుగులు దాడి చేయడం ఇటీవల పెరిగిపోయిందనే చెప్పొచ్చు. ముఖ్యంగా వాటికి అడవుల్లో ఆహారం దొరక్కపోవడం వల్లనే ఇలా దాడులకు తెగబడుతున్నట్లు అటవీ అధికారులు కూడా అంగీకరిస్తున్నారు. అన్నింటికంటే ముఖ్యంగా పంటల విధ్వంసంతో రైతులు విలవిల్లాడుతున్నారు. ఎన్నో వ్యయప్రయాసలకు ఓర్చి సాగుచేసుకున్న పంటలు చేతికి అందనున్న దశలో వన్యప్రాణులు ధ్వంసం చేస్తుండడంతో పురుగుమందులు, కరెంట్ తీగలు పెట్టి కొన్ని ప్రాంతాల్లో చంపేందుకు కూడా వెనుకాడడం లేదు. ఇలాంటి విద్యుత్ కంచెలకు పెద్దపులులు సైతం మరణించిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి. ఇక కోతులు, కొండముచ్చులు చేస్తున్న విధ్వంసం అంతా ఇంతా కాదు. ఆ వన్యప్రాణులు తినేది తక్కువే అయినా భారీగా నష్టపరుస్తున్నాయి. ముఖ్యంగా పండ్ల తోటల రైతుల బాధలు వర్ణనాతీతంగా ఉంటున్నాయి. రాయలసీమలోని కడప, చిత్తూరు, నెల్లూరు, తదితర జిల్లాల్లో స్మగ్లర్ల ఆగడాలకు అంతే లేకుండాపోతున్నట్లు వార్తలు అందుతున్నాయి. పోలీసులు ప్రత్యేకంగా బృందాలను ఏర్పాటుచేసి కాల్పులు జరుపుతున్నా ప్రాణాలను లెక్క చేయకుండా స్మగ్లింగ్ కొనసాగిస్తున్నారు. అత్యంత విలువైన ఎర్రచందనం అటవీ సంపద కేవలం నెల్లూరు, చిత్తూరు, కడప సరిహద్దుల్లోని వెలుగొండలు, శేషాచలం అడవుల్లో మాత్రమే పెరుగుతాయి. అందుకు కారణం ఏమిటో కొన్ని వందల సంవత్సరాలుగా పరిశోధనలు చేసినా వృక్షశాస్త్రజ్ఞులు కనుగొనలేకపోతున్నారు. గతంలో ఒకసారి బ్రిటిష్ పాలకులు ఇంగ్లాండ్‌కు తీసుకువెళ్లి అక్కడ పెంచే ప్రయత్నాలు కూడా సత్ఫలితాలు ఇవ్వలేదు. ఈ అరుదైన వృక్షసంపదను కాపాడేందుకు 1973లో (కన్వెన్షన్ ఆన్ ఇంటర్నేషనల్ ట్రేడ్‌ఇన్ ఎన్ డేంజర్డ్ స్పీసీస్)లోకి చేర్చారు. దాంతో ఎర్రచందనం ఎగుమతిపై నిషేధం అమలులోకి వచ్చింది. పరిమితిగా ఉన్న ఈ వృక్షాలను సంరక్షించుకునేందుకు వెసులుబాటు లభించింది. అయినా ఇది ఏమాత్రం ఆగడం లేదు. ఏదో ఒక రూపంలో చైనా, జపాన్ లాంటి దేశాలకు ఎగుమతి అవుతూనే ఉంది. సముద్ర మార్గాలద్వారా సరిహద్దులుదాటించేందుకు ఎప్పటికప్పుడు కొత్త వ్యూహాలు అనుసరిస్తూనే ఉన్నారు. గతంలో ఒకసారి పోలీసులు జరిపిన కాల్పుల్లో ఇరవై మందికిపైగా చనిపోయారు. ఆ కూలీల వెనుకఉన్న అసలు స్మగ్లర్లపై చర్యలు తీసుకోవడంలో విఫలమవుతున్నారనే చెప్పొచ్చు. మరొకపక్క అత్యంత విలువైన టేకు లాంటి కలప వివిధ మార్గాల ద్వారా తరలిపోతూనేఉన్నది. ఇప్పటికైనా పాలకులు కళ్లుతెరవాలి. అవసరం అనుకుంటే చట్టాన్ని మరింత సవరించి కట్టుదిట్టంగా అమలు చేయాలి. అడవులను, వాటినే ఆధారంగా జీవనం సాగిస్తున్న వన్యప్రాణులను కాపాడేందుకు త్రికరణశుద్ధిగా అన్ని స్థాయిల్లో ప్రయత్నాలు జరగాలి.

ప్రతి ఒక్కరికీ తనని గురించి బహుకొద్దిగా మాత్రమే తెలుస్తుంది. మనిషికి తనని తాను తెలుసుకోవడం చాలా కష్టమైన పని.



సిసిరో

మనకున్న దానితో సంతృప్తి పడడం సబబే అయినా మన స్వభావాన్ని మాత్రం సంస్కరించుకోవాలి.



షేక్‌స్పియర్

# పరీక్షలపై అవగాహనతోనే మంచి ఫలితాలు

**పిండికొద్ది రొట్టె అనేసామెత ఉండనే ఉంది. మొదటి నుండి పట్టించుకోకుండా ఇప్పుడు ఇలా పరీక్షల ముందు హడావిడి చేసి, పక్కవారితో పోల్చి, నిష్ఠూరాలు ఆడితే అనర్థాలు జరిగే అవకాశం ఉంది. కొంత మంది పిల్లలు బాగా వెనుకబడి ఉంటారు. కావున అటువంటి వారికి తక్కువ అంశాలు ఇచ్చి వారు నేర్చుకుని చెప్పిన ప్రతీసారి వారిని అభినందిస్తూ, ప్రోత్సహిస్తే వారిలో ఇంకా చదవాలనే కాంక్ష పెరుగుతుంది. మంచి ఫలితాలు వచ్చే అవకాశం ఉంటుంది. కాబట్టి ఉన్న ఈ తక్కువ సమయాన్ని చక్కగా సద్వినియోగం చేసుకొని ఇష్టపడి చదివితే మంచి ఫలితాలు సాధించడం ఏమంత కష్టం కాదు. పిల్లవాడి స్థాయిని అర్థం చేసుకుని వారికి సరైన మార్గదర్శనం ఇవ్వడం ద్వారా మంచి ఫలితాలు సాధించవచ్చు. తెలిసిన విష యాలనే స్పష్టంగా, చక్కగా రాసేవిధానం అవలంభించడం ద్వారా చక్కటి మార్కులు పొందవచ్చు. ఇలాంటి సూచనలు పాటించి విద్యార్థులను ప్రోత్సహిస్తే చక్కటి ఫలితాలు సాధించవచ్చు.**



కాళంరాజు వేణుగోపాల్

విద్యార్థి జీవితంలో పదవ తరగతి అనేది ఒక మంచి మలుపు. అప్పటివరకు ఏదో సాదాసీదాగా పరీక్షలు రాసి పాసవుతూ, ఇప్పుడుపబ్లిక్ పరీక్షలంటే ఒక్కసారిగా కొంచెంభయం ఏర్పడడం ఏ విద్యార్థి కైనా సహజం. కానీ కొంచెం ప్రణాళికా బద్ధంగా, చక్కటి ప్రిపరేషన్‌తో కష్టపడితేమంచి ఫలితాలు సాధించడం ఇబ్బందేమీ కాదు. ఎప్పటికప్పుడు మారిన అంశాలకు సంబంధించి పూర్తి అవగాహన సాధించి, పరీక్షలకు ప్రిపేర్ అవడం మంచిది. అంతేకాక ప్రతీ సెంటర్లోని ప్రతీ రూమ్ కూడా సీసీ కెమరాలు బిగించాలని ఈ మధ్య ఉత్తర్వులు జారీ చేసి ఉన్నారు. కాబట్టి కొంచెం జాగ్రత్త వహించడం ఎంతైనా అవసరం. లేకపోతే కొత్త ఇబ్బందులను కొని తెచ్చుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. ఇరు రాష్ట్రాలలో పదవ తరగతి విద్యార్థులకు వచ్చే నెల నుండి పరీక్షలు ప్రారంభమవుతున్నాయి. మొదటిసారి పరీక్షకు హాజరవడం మూలానా, ఎంత కాదనుకున్నా కొంత ఒత్తిడికి గురయ్యే ప్రమాదముంది. అయితే చక్కటి ఆత్మ విశ్వాసంతో పరీక్షకు వెళ్లగలిగితే అద్భుతాలు సృష్టించవచ్చు. పిల్లలలో సహజంగా ఉండే పరీక్ష భయాన్ని పోగొట్టేటట్లు తల్లితండ్రులు, ఉపాధ్యాయులు ధైర్యం పెంపొందించాలి. విద్యార్థి స్థాయిని అర్థమయ్యేటట్లు చెప్పి ఇంకా ఏ రకంగా మెరుగుపడవచ్చో చిన్నచిన్న సలహాలు ఇస్తే సరిపోతుంది. ఇంట్లో తల్లిదండ్రులు కూడా లేనిపోని భయాలు అపోహలు సృష్టించి పిల్లలను గందరగోళంలో నెట్టకుండా వారికి ధైర్యం నూరి పోసి పరీక్షలకు సంసిద్ధం చేస్తే చక్కటి ఫలితాలు రాబట్టవచ్చు. ముఖ్యంగా ఇంకా పరీక్షలకు 20 రోజుల సమయం మాత్రమే ఉన్నది. మంచి మార్కులు సాధించాలనుకున్న విద్యార్థులు జాగ్రత్తగా సమయాన్ని కేటాయించుకొని వారు ఏ ఏ విషయాలలో వెనుకబడి ఉన్నారో, ఏ ఏ అంశాలలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారో పసిగట్టి దానిపై ప్రత్యేక దృష్టిపెట్టాలి. ఒక రోజులో వారు ఎక్కడ సమయాన్ని వృధా చేస్తున్నారో తెలుసుకొని దాని విషయంలో జాగ్రత్త వహించాలి. ఇక ఈ ఇరవై రోజులు చాలా కీలకం. మంచి మార్కులు తెచ్చుకోవాలంటే ఏ ఒక్క అంశం వదిలేయకూడదు. ప్రతీ అంశాన్ని జాగ్రత్తగా చదివి ముఖ్యమైన విషయాలను ప్రత్యేకంగా చదవాలి. చదివేటప్పుడు ముఖ్యమైన అంశాలను అండర్ లైన్ చేసుకోవడం, అర్థం కాని విషయాలను ప్రత్యేకంగా నోట్‌చేసుకుని, ఉపాధ్యాయులతో చెప్పించుకోవడం, తోటి విద్యార్థులతో చర్చించడం వలన మంచి ఫలితం ఉంటుంది. మన లక్ష్యాన్ని అనుక్షణం గుర్తుంచుకోవాలి. ముఖ్యంగా మన మీద మనకు నమ్మకం ఉంచుకోవాలి. అదే సమయంలో అతివిశ్వాసం పనికిరాదు. మనం ఏ విషయంలో అయితే వెనుకబడ్డామో అట్టి విషయాల మీద ప్రత్యేక దృష్టి పెట్టాలి. అంతేకానీ వచ్చిన లేదా నచ్చిన విషయాలనే పదే పదే చదివి కాలాన్ని వృధా చేసుకోకూడదు. పరీక్షలంటే ఎక్కువ భయం పెంచుకోకూడదు. దానివలన ఒత్తిడి పెరుగుతుంది. అతిగా నిద్ర మేల్కొని చదవడం కూడా మంచిది కాదు. సరియైన సమ



యంలో సరిపడినంతా ఆహారం తీసుకొని, చక్కగా నిద్రపోతే మిగిలిన సమయం చక్కగా చదువుకోవచ్చు. మెదడు మీద కూడా ఒత్తిడి ఎక్కువగా పడదు. పరీక్షలంటే అదేదో పెద్ద భూతంలా కాకుండా మనం చదివిన దానిని కేవలం పరీక్షిస్తున్నారు అనే భావం పెంచుకుంటే మేలు. అనవసర విషయాల మీద ఆసక్తిని తగ్గించుకొని మీ రోజువారీ సమయానికనుగుణంగా ఒకగంట అధికంగా చదువుకుంటేచాలు. అలాగే అతి ముఖ్యమైన విషయం ఎంత సేపు చదివామన్నది కాదు ముఖ్యం,ఎంత ఆసక్తిగా చదివామన్నదిముఖ్యం. అత్యంత ముఖ్యమైనది ఎక్కువ మంది విద్యార్థులు వారికి ఇష్టమైన సబ్జెక్టులను మాత్రమే పదేపదే చదివి మిగతా సబ్జెక్టులను నిర్లక్ష్యం చేస్తుంటారు. కానీ అన్నింటిలో మంచి మార్కులు వస్తేనే మంచి ర్యాంక్ సాధిస్తారు అన్న సంగతి గుర్తుంచుకోవాలి. అంటే మీకు ఏ సబ్జెక్టులో లేదా ఏ అంశాలలో అయితే కొంచెం వెనుకబడి ఉన్నారో వాటికి సంబంధించిన అనుమానాలను మీ ఉపాధ్యాయులను, పెద్దవారిని, తోటి స్నేహితులను అడిగి నివృత్తి చేసుకుంటే మంచిది. అలాగే ఇప్పటికే చదవడం పూర్తి చేసిన వారుంటే, ఈఇరవై రోజులు చక్కగా ప్రణాళిక రచించుకొని బాగా క్లిష్టతరమైన అంశాలకు తగు ప్రాధాన్యత ఇచ్చి తగిన విధంగా చదివితే మంచి మార్కులు తెచ్చుకోవచ్చు. ఉపాధ్యాయులు కూడా ఎంతో అనుభవం ఉండి,ఎంతో మంది విద్యార్థులను చూసి ఉంటారు. కావున విద్యార్థులను అతిగా బెదిరించవద్దు. సాధ్యమైనంతవరకు వారిని స్వేచ్ఛగా చదివేటట్లు ప్రోత్సహించాలి. చిన్న చిన్న పొగడ్తలు ఇవ్వడం ద్వారా వారిలో ఆత్మవిశ్వాసం రెట్టింపవుతుంది. మిగతా వారితో పోల్చి చూడవద్దు. ఒక్కొక్కరిలో ఒక్కో బలం ఉంటుంది. ఎవరి ప్రత్యేకత వారిదే. గ్రామీణ ప్రాంతం వారికి, పట్టణప్రాంతం విద్యార్థులకు కొంచెం తేడా ఉంటుంది. కాబట్టి ప్రతీ విషయంలో పక్కవారిని పోల్చి చెప్పడం వల్ల వారిలో కొంత నైరాశ్యం ఏర్పడే ప్రమాదం ఉంది. విద్యార్థుల వైయక్తిక తేడాను అనుసరించి అవసరమున్న వారికి ప్రత్యేక సమయం కేటాయించడము మంచిదే. కొంత మంది తల్లిదండ్రులు వారి పిల్లలకు పరీక్షలనగానే ఎక్కడ లేని హైరానా పడుతుంటారు. సరిగా తిననివ్వరు, మాట్లాడనివ్వరు, పడుకోనివ్వరు, ఏ పని చేయనివ్వరు. ప్రతీసారి పక్క పిల్లలతో పోల్చి అనుమానించి, అవమానిస్తుంటారు. కనీసం అలా చేస్తే నైనా చదువుతారని గుడ్డి నమ్మకం. ఈ విధంగా చేయడం లాభం కంటే నష్టం ఎక్కువ. ప్రతీక్షణంవెంటబడి, అదేపనిగా సాధించి, చీటికిమాటికి తిట్టి ఏదో ఆశిస్తే ఇంకేదో జరిగే ప్రమాదం పొంచి ఉంది. పిండికొద్ది రొట్టె అనేసామెత ఉండనే ఉంది. మొదటి నుండి పట్టించుకోకుండా ఇప్పుడు ఇలా పరీక్షల ముందు హడావిడి చేసి, పక్కవారితో పోల్చి, నిష్ఠూరాలు ఆడితే అనర్థాలు జరిగే అవకాశం ఉంది. కొంత మంది పిల్లలు బాగా వెనుకబడి ఉంటారు. కావున అటువంటి వారికి తక్కువ అంశాలు ఇచ్చి వారు నేర్చుకుని చెప్పిన ప్రతీసారి వారిని అభినందిస్తూ, ప్రోత్సహిస్తే వారిలో ఇంకా చదవాలనే కాంక్ష పెరుగుతుంది. మంచి ఫలితాలు వచ్చే అవకాశం ఉంటుంది. కాబట్టి ఉన్న ఈ తక్కువ సమయాన్ని చక్కగా సద్వినియోగం చేసుకొని ఇష్టపడి చదివితే మంచి ఫలితాలు సాధించడం ఏమంత కష్టం కాదు. పిల్లవాడి స్థాయిని అర్థం చేసుకుని వారికి సరైన మార్గదర్శనం ఇవ్వడం ద్వారా మంచి ఫలితాలు సాధించవచ్చు. తెలిసిన విషయాలనే స్పష్టంగా, చక్కగా రాసే విధానం అవలంభించడం ద్వారా చక్కటి మార్కులు పొందవచ్చు. ఇలాంటి సూచనలు పాటించి విద్యార్థులను ప్రోత్సహిస్తే చక్కటి ఫలితాలు సాధించవచ్చు. ●

# యువతపై పెరుగుతున్న సోషల్ మీడియా ప్రభావం


డాక్టర్ మోటె చిరంజీవి

ఉదయం లేచింది మొదలు, రాత్రి పడుకునే వరకు సోషల్ మీడియాలోనే గడిపేస్తున్నారు. పల్లెల నుంచి పట్టణాల వరకు, చిన్నపిల్లల నుంచి పెద్దల వరకు ప్రతీ ఒక్కరూ సోషల్ మీడియాకు అడిక్ట్ అవుతున్న రోజులివీ. స్మార్ట్‌ఫోన్ వినియోగం విపరీతంగా పెరిగిపోవడం, ఇంటర్‌నెట్ ఛార్జీలు అందుబాటులోకి రావడంతో ప్రతీఒక్కరూ సోషల్ మీడియాను ఉపయోగిస్తున్నారు. స్మార్ట్ ఫోన్‌చేతిలో ఉంది కదా అని ఏది పడితే అది పోస్ట్ చేయకూడదని టెక్ నిపుణులు చెబుతున్నారు. సోషల్ మీడియా కొన్ని సంవత్సరాలుగా విస్తరించింది. యువతరానికి వార్తల వనరుగా ప్రజలను అనుసంధానించే డిజిటల్ ఫోరమ్ నుండి పరిణామం చెందింది. పిల్లలు మొదులుకొని పెద్దల వరకు ప్రతి ఒక్కరు వారి సెల్‌ఫోన్ల ద్వారానే ప్రపంచంలో జరిగే ఎటువంటి విషయాలను అయినా తెలుసుకుంటున్నారు. అందులో మంచివి ఉన్నాయి. చెడ్డవి ఉన్నాయి. ఆండ్రాయిడ్ ఫోన్‌లలో వివిధ రకాల యాప్‌ల ద్వారా సోషల్ మీడియాలో ఏం జరుగుతుంది అనే విషయాన్ని తెలుసుకోవచ్చు. సోషల్ మీడియా ఒక కీలకమైన శక్తిగా నిలుస్తుంది. ఇది మనం ఎలా కమ్యూనికేట్ చేస్తామో, దీంతో ఎలా పని చేస్తామో కనెక్ట్ అవుతామో మనకు తెలియదు. మనకు తెలియకుండానే దానికి కనెక్ట్ అవుతాం. విద్యార్థులు, యువత, పెద్దలు, ఉద్యోగులు, ఎక్కువగా ఉపయోగించే వాట్సాప్, ఫేస్‌బుక్, ఎక్స్, ఇన్‌స్టాగ్రామ్, టెలిగ్రామ్, స్కైప్ వంటి వాటిని ఎక్కువగా వినియోగిస్తున్నారు. అయితే ప్రస్తుత కాలంలో సోషల్ మీడియా వాడకం వల్ల సైబర్ స్టాకింగ్, సైబర్ బెదిరింపు, ట్రోలింగ్ వంటి వాటికి గురికావచ్చు. ఇది ఒత్తిడి, ఆందోళన నిరాశకు దారితీస్తుంది. సోషల్ మీడియాలో కొత్త వార్తలు, కంటెంట్, ఆన్‌లైన్ గేమ్‌లు, ఉత్సాహం వినోదంతో పిల్లలని వ్యసనపరుస్తున్నది. నిరంతరం ఎక్కువగా ఉపయోగించడం వల్ల శారీరక, మానసిక ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయి. అవసరం ఉన్నా లేకున్నా ప్రస్తుతం సమాజంలోని వ్యక్తులు తరచుగా సోషల్‌మీడియా సైట్‌లను నిరంతరం తనిఖీచేసి, వివిధ రకాల వీడియోలను కంటెంట్లను చూడడం, చదవడం జరుగుతుంది. మీరు ఆన్‌లైన్‌లో లేకపోతే ఏదైనా మిస్ అవుతారనే ఆలోచన మీ మానసిక ఆరోగ్యాన్ని ప్రభావితం చేస్తుంది. సోషల్ మీడియా అనేది ప్రజలు వ్యక్తిగత చిత్రాలుసమాచారాన్ని పంచుకునే వేదికగా మారింది. ప్రజల ఆమోదం ప్రశంసలను కోరుకుంటుంది. ఇది స్వీయఇమేజ్ సమస్యలకు దారితీస్తుంది. ఫేస్‌బుక్, ట్విట్టర్, ఇన్‌స్టాగ్రామ్ లింక్డ్‌ఇన్ వంటి ప్లాట్‌ఫామ్‌లు మన దైనందిన జీవితాల్లో సజావుగా కలిసిపోయాయి. సోషల్‌మీడియా బ్రాండ్ అవగాహనను పెంచుతుంది. సోషల్ మీడియా కంపెనీ పని తీరును విశ్లేషించి, ఉత్పాదకతను ఎలా మెరుగుపరచాలో తెలుసుకోవచ్చు. ప్రపంచవ్యాప్తంగా 4.2బిలియన్ల క్రియాశీల వినియోగదారులతో, ఇది ఇప్పుడు మన దైనందిన జీవితంలో ఒక భాగమైంది. నిద్రసమస్యలు, ఒత్తిడి, ఆందోళన, మానసిక కల్లోలం వంటి సమస్యలు వచ్చే ప్రమాదంఉంది. నిరాశ, ఒంటరితనం, స్వీయహాని, ఆత్మహత్య ఆలోచనలు వచ్చే ప్రమాదంఉంది. సైబర్ బెదిరింపులకు గురయ్యేప్రమాదం ఉంది. గోప్యతా సమస్యలు వచ్చేప్రమాదం ఉంది. రాజకీయాలను గణనీయంగా ప్రభావితం చేసింది. ఈరోజుల్లో, చాలామంది ప్రజలు వాటిద్వారానే వార్తలను పొందుతున్నారు. కొన్నిసార్లు సాంప్రదాయ మాధ్యమాల కంటే ముందే రాజకీయ ఇతరవార్తలను యాక్సెస్ చేయడానికి ఈమాధ్యమం సులభమైన మార్గం. ఇంతకీ సోషల్ మీడియాలో ఎట్టి పరిస్థితుల్లో షేర్ చేయకూడని అంశాలు డీప్‌ఫేక్ వీడియోలు వంటి భయానక పరిస్థితులు ఉన్న ప్రస్తుత రోజుల్లో పర్సనల్ ఫొటోలను ఎట్టి పరిస్థితుల్లో షేర్ చేయకూడదు. డీపీలుగా కూడామీ వ్యక్తిగత ఫొటోలు పెట్టుకోకపోవడమే మంచిది. ఈఫొటోలను సేకరించి కొందరు ఫేక్‌వీడియోలు తయారు చేసి, బ్లాక్‌మెయిల్ చేసే ప్రమాదం ఉందని గుర్తించాలి. ఇకకొందరు ఎక్కడికివెళ్తున్నారో ఎప్పటికప్పుడు సోషల్ మీడియాలో పోస్ట్‌చేస్తున్నారు. దీనివల్ల మీరు ఇంట్లోలేరన్న విషయాన్ని దొంగలకు మీరేచెప్పినట్లు అవుతుంది. ఇలాంటి వ్యక్తిగత విషయాలను ఎప్పటికీ షేర్ చేసుకోకూడదు. ●

# ప్రభుత్వ నియంత్రణలో ఎన్నికల కమిషన్!

ఎం.కె.కుమార్

భారత ప్రభుత్వం ఇటీవల శ్రీ జ్ఞానేశ్‌కుమార్‌ను ప్రధాన ఎన్నికల కమిషనర్‌గా నియమించింది. ఈ నియామకం 'ప్రధాన ఎన్నికల కమిషనర్, ఇతర ఎన్నికల కమిషనర్ల (నియామకం, సేవా నిబంధనలు, పదవీకాలం) చట్టం, 2023' ప్రకారం జరిగింది. జ్ఞానేశ్‌కుమార్ కేరళ కేడర్‌కు చెందిన 1988 బ్యాచ్ ఐఏఎస్ అధికారి. ఇంతకుముందు, ఆయన కేంద్ర హోంశాఖలో కీలకపాత్ర పోషించారు. జమ్మూ కాశ్మీర్‌కు సంబంధించిన ఆర్టికల్ 370 రద్దు బిల్లులో ఆయన ముఖ్యపాత్ర పోషించారు. భారత ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎన్నికల కమిషన్ (ఈసిఐ) కీలక భూమికను పోషిస్తుంది. స్వేచ్ఛగా, నిష్పాక్షికంగా ఎన్నికలు నిర్వహించడమే దీని ప్రధాన బాధ్యత. అయితే 2023లో అమలులోకి వచ్చిన ప్రధాన ఎన్నికల కమిషనర్, ఇతర ఎన్నికల కమిషనర్ల (నియామకం, సేవా నిబంధనలు, పదవీకాలం) చట్టం ఎన్నికల సంఘం స్వాతంత్ర్యాన్ని హాని చేస్తుందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ చట్టం ఈసిఐని పూర్తి స్వతంత్ర సంస్థగా కాకుండా, రాజకీయ కార్యనిర్వాహకుడి ఆధీనంలోకి తెచ్చేలా మారుస్తుంది. దీన్ని రాజకీయ, న్యాయ నిపుణులు విమర్శిస్తున్నారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 324 ప్రకారం, ఎన్నికల కమిషన్ పార్లమెంటరీ, శాసనసభ ఎన్నికల నిర్వహణ బాధ్యతను తీసుకుంటుంది. 1949లో రాజ్యాంగ సభలో ఈ అంశం చర్చించబడింది. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ స్వతంత్ర ఎన్నికల కమిషన్ ఏర్పాటును ప్రజాస్వామ్యానికి అత్యవసరమైన అంశంగా పేర్కొన్నారు. అంబేద్కర్ తన ప్రసంగంలో, 'ఎన్నికల కమిషన్ కార్యనిర్వాహక నియంత్రణకు వెలుపల ఉండాల్సిన ప్రాథమిక అవసరం ఉన్నది' అని స్పష్టం చేశారు. అంటే, ప్రభుత్వ ప్రమేయం లేకుండా పనిచేసే స్వతంత్ర సంస్థగానే ఎన్నికల కమిషన్ ఉండాలి. అయితే 2023 చట్టం ఆ ఉద్దేశాన్ని దెబ్బతీసేలా ఉందని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ కొత్త చట్టం ద్వారా ప్రధాన ఎన్నికల కమిషనర్, ఇతర ఎన్నికల కమిషనర్ల నియామక విధానం పూర్తిగా మారింది. గతంలో సుప్రీంకోర్టు తీర్పు మేరకు, ప్రధానమంత్రి, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు, భారత ప్రధాన న్యాయమూర్తిలతో కూడిన కమిటీ ఎంపిక ప్రక్రియను పర్యవేక్షించేది. అయితే, 2023 చట్టం ద్వారా ప్రధాన న్యాయమూర్తి స్థానంలో కేంద్ర మంత్రివర్గానికి చెందిన ఒక సభ్యుడిని చేర్చారు. ఇది ఎన్నికల కమిషనర్ నియామకంపై ప్రభుత్వం మితిమీరిన అధికారం కలిగివుండేలా చేస్తుంది అని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ప్రధానంగా, ఇది ఎన్నికల కమిషన్‌ను నిష్పాక్షికంగా కాకుండా, అధికారంలో ఉన్నపార్టీకి అనుకూలంగా మార్చే ప్రమాదం ఉన్నది. ఈ వ్యవహారంపై సుప్రీంకోర్టు కూడా కీలక వ్యాఖ్యలు చేసింది. మార్చి 2023లో, అనూప్ బరన్వాల్ వర్సెస్ యూనియన్ ఆఫ్‌ఇండియా కేసులో ఐదుగురు న్యాయమూర్తుల ధర్మాసనం తీర్పు చెప్పింది. ఎన్నికల కమిషనర్ల నియామక విధానంపై పారదర్శకత అవసరమని తీర్పు చెప్పింది. అయితే, ప్రభుత్వం ఈ తీర్పును అమలు చేయలేదు. తనకు అనుకూలంగా ఉండేలా కొత్త నియామక వ్యవస్థను రూపొందించింది. మాజీ ఉప ప్రధాని ఎల్.కె. అద్వానీ 2012లో అప్పటి ప్రధాన మంత్రి




డాక్టర్ మన్మోహన్ సింగ్‌కు లేఖరాశారు. ఎన్నికల కమిషనర్ల ఎంపిక ప్రక్రియ ప్రజల్లో విశ్వాసాన్ని కలిగించకపోవడం వల్ల దీనిని పారదర్శకంగా మార్చాల్సిన అవసరంఉందని సూచించారు. కానీ, 2023చట్టం ఈ సూచనలను పాటించకుండా, ప్రజాస్వామ్య మూలాలను మరింత బలహీనపరిచేలా మారింది. ఈ పరిణామాలు ప్రజాస్వామ్యంపై తీవ్ర ప్రభావాన్ని చూపుతాయి. ఈసిఐ నిష్పాక్షికత దెబ్బతినే ప్రమాదం వుంది. ఎన్నికల కమిషనర్ల నియామకంపై కేంద్ర ప్రభుత్వ అధికారం పెరిగితే, కమిషన్ స్వతంత్రంగా వ్యవహరించలేని పరిస్థితి వస్తుంది. ఎన్నికల స్వేచ్ఛపై భయాలు పెరుగుతాయి. రాజకీయ పక్షపాతం లేకుండా ఎన్నికలు నిర్వహించాల్సిన కమిషన్ ప్రభుత్వ నియంత్రణలోకి వెళుతుంది. భవిష్యత్ ఎన్నికల నిష్పాక్షికతపై అనేక సందేహాలు కలుగుతాయి. దీనివల్ల ఎన్నికలపై ప్రజల విశ్వాసం తగ్గే అవకాశం వుంది. ఓటింగ్ ప్రక్రియ, ఎన్నికల ఫలితాలపై ప్రజలు ఒక వేళ అనుమానం కలిగితే, అది ప్రజాస్వామ్య వ్యవస్థకు తీవ్రమైన ప్రమాదంగా మారుతుంది. ఇటీవల, లక్షలాది మంది ఆందోళన చెందుతున్న పౌరులు, న్యాయవాదులు, రాజకీయ నిపుణులు ఈ అంశంపై గౌరవ రాష్ట్రపతికి విజ్ఞప్తి చేశారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 143(1)ప్రకారం, రాష్ట్రపతి సుప్రీంకోర్టును సంప్రదించి, ఈ కొత్తచట్టం రాజ్యాంగబద్ధమా లేదా అనే దానిపై మార్గదర్శకత కోరవచ్చు. "ప్రజాస్వామ్య మూలాలను కాపాడడం మీ బాధ్యత" అనే అభిప్రాయంతో, ఈసిఐ నియామక వ్యవస్థపై సుప్రీంకోర్టు అభిప్రాయాన్ని కోరాలని రాష్ట్రపతికి విజ్ఞప్తి చేశారు. భారత రాజ్యాంగం ప్రజాస్వామ్యాన్ని, స్వతంత్ర ఎన్నికలను భద్రపరిచేలారూపొందించబడింది. కానీ, 2023లో అమలులోకి వచ్చిన ప్రధాన ఎన్నికల కమిషనర్ నియామకచట్టం, ఈసిఐ స్వతంత్రతను ప్రమాదంలో పడేసేలాఉంది. అందుకే, ఈ చట్టాన్నితిరగదిద్దే విధంగా పార్లమెంటులో చర్చజరపాలి. రాష్ట్రపతిసుప్రీంకోర్టు ద్వారా సిఫారసులు కోరాలి. ప్రజాస్వామ్యం బలహీనపడకుండా, ఈసిఐ పూర్తిగా రాజకీయ స్వతంత్రంగా ఉండేలా మార్పులు అవసరం. రాజ్యాంగ నిర్మాతలు కలలు కన్న స్వతంత్ర ఎన్నికల వ్యవస్థను కాపాడటానికి ప్రజలు, న్యాయ నిపుణులు, రాజకీయ నాయకులు కలసి కృషి చేయాలి. లేదంటే, ఒక రాజ్యాంగబద్ధ ప్రజాస్వామ్యం నెమ్మదిగా ఏక పక్ష పాలన వైపు దారితీయబడే ప్రమాదం ఉంది. భారత ప్రజాస్వామ్య వ్యవస్థ బలంగా నిలవడానికి, ఎన్నికల కమిషన్ పూర్తిగా స్వతంత్రంగా ఉండటం అత్యంత కీలకం. 2023 ఎన్నికల కమిషనర్ల నియామక చట్టం, ప్రభుత్వం అధిక నియంత్రణ కలిగి ఉండేలా మార్పులు చేయడంవల్లఎన్నికల స్వేచ్ఛ, నిష్పాక్షికతకు ముప్పు ఏర్పడే అవకాశం ఉంది. ఈ విధానాన్ని పునరాలోచించకపోతే, ప్రజల నమ్మకం తగ్గిపోవడమే కాకుండా, ఎన్నికల వ్యవస్థపై అనిశ్చితి నెలకొంటుంది. ఈ సమస్యను పరిష్కరించడానికి, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం రాజకీయపార్టీలు, న్యాయ నిపుణులు, పౌర సమాజ సంస్థలు కలిసికట్టుగా చర్యలు తీసుకోవాలి. ఎన్నికల కమిషన్ నియామక ప్రక్రియ మరింతపారదర్శకంగా ఉండేలా మార్పులు చేయాలి. అదేవిధంగా, రాష్ట్రపతి ఆర్టికల్ 143(1) ప్రకారం సుప్రీంకోర్టు అభిప్రాయం కోరితే, ఈ చట్ట రాజ్యాంగ బద్ధతపై స్పష్టత వస్తుంది. స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత ఎన్నికల ద్వారా ప్రజాస్వామ్య విలువలు రక్షించబడతాయి. రాజ్యాంగ నిర్మాతలు కలలుకన్న స్వతంత్ర ఎన్నికల వ్యవస్థను కాపాడడం నేటి సమాజ బాధ్యత. లేకుంటే, ప్రజాస్వామ్య వ్యవస్థ నెమ్మదిగా ఏకపక్ష పాలన వైపు మళ్లే ప్రమాదం ఉంది. అందువల్ల, ఎన్నికల కమిషన్ పూర్తిగా స్వతంత్రంగా ఉండేలా కఠినమైన రాజ్యాంగ భద్రత అవసరం. ●

# ప్రజావాక్కు



## మండలి సభ్యుల వల్ల ఏమి ప్రయోజనం?

ప్రభుత్వ పాఠశాలలోపనిచేస్తున్నఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు ఈ శాసన మండలి సభ్యుల వల్ల ఏమీ పెద్దగా ప్రయోజనం ఉండదు. ముఖ్యమంత్రి గారు ఏం తలుచుకుంటే అదే అవుతుంది. శాసనమండలి సభ్యులు ఎలాంటి మంచి ఆలోచనా ముఖ్యమంత్రి గారికి అందించలేరు. ఒకవేళమంచి ఆలోచనచెప్పినా అవి చెవిటి వాని ముందు శంఖంఅవుతుంది. ముఖ్యమంత్రులు వినడంలేదు. మేమే సాధించాంమావల్లే ఇవన్నీ ప్రభుత్వ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు ప్రయోజనాలు కలిగాయి అనిసంకలు గుద్దుకునే ఉపాధ్యాయసంఘాలుగాని శాసనమండలి సభ్యులు గానీవాళ్లవల్ల సామాజిక న్యాయంజరగలేదు. ఉద్యోగంలో జాయిన్ అయిన తేదీనుండి అన్ని ఆర్థిక ప్రయోజనాలతో అమలు కావలసిన ఆనోషనల్ ఇంక్రి మెంట్లు ఇంప్లిమెంటేషన్ తేదీఅప్రెంటిస్ పూర్తయిన తేదీగా పరిగణలోకి తీసుకున్నారు. ఇది వారికి ఏ రకంగా సమంజసం .

-వీరగంట భాస్కర్ రావు, బొబ్బిలి

## అనుమతి లేని ట్యుటోరియల్స్‌పై చర్యలు

తెలంగాణ రాష్ట్రంలోని కొన్ని మండలకేంద్రాలలో విద్యాశాఖ ద్వారా అనుమతి లేకుండా నడుస్తున్న ట్యుటోరియల్స్ పైచర్యతీసుకోవాలి. తగినంత విద్యార్హతటీచర్ ట్రైనింగ్ లేని కొందరు దర్జాగా ట్యుటోరియల్స్ నడుపుతున్నారు. అట్టివారినిగుర్తించి విద్యాచట్టంప్రకారంశిక్షించాలి. ట్యుటోరియల్స్‌ను రద్దుచేయాలి. చిన్నపిల్లలను విద్యాపరంగా అడ్మిషన్‌లేకుండా మోసంచేస్తున్నారు. తల్లిదండ్రుల నుండి వేల సంఖ్యలో ఫీజులు వసూలు చేస్తున్నారు. మండల విద్యాశాఖఅధికారి పర్యవేక్షణలో ఇట్టివాటిని రద్దు చేయాలి. ఇరుకు ఇరుకుగదులలో తగిన వసతులు లేని ట్యుటోరియల్స్ కేవలం ధనార్జన లాభదృష్టిలో మాత్రమే నెలకొల్పడం జరుగుతుంది. వాటిని రద్దు చేయాలి.

- రాపాక రవీందర్, జనగామ

## పాల కల్తీని అరికట్టాలి

దేశవ్యాప్తంగా లభించే పాలలో68శాతం కల్తీవేనని ఆహార భద్రతా ప్రమాణాల ప్రాధికార సంస్థసర్వే తేల్చి చెప్పింది. కల్తీ పాల వల్ల క్యాన్సర్లు, జీర్ణాశయ సమస్యలు, పిల్లల్లో వినికిడి, దృష్టి లోపాలు తలెత్తవచ్చు. అధికారులు పాల కల్తీని అరికట్టాలి. ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలి.

-మా.శ్రీ.రాజు, పాల్వంచ

## పెన్షన్ చెల్లింపుల్లో హెచ్చుతగ్గులు

కోల్ ఇండియా, సింగరేణి బొగ్గు గని అధికారులకు కార్మికులకు కోల్‌మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ ద్వారా దాదాపు ఐదులక్షల మందికి పింఛన్ చెల్లిస్తున్నారు. అధికారులు, కార్మికుల వద్ద బేసిక్ నుంచి ఏడు శాతం వసూలు చేసి యాజమాన్యాలు ఏడుశాతం కలిపి పెన్షన్‌ఫండ్‌కు జమచేస్తున్నారు. పదవి విరమణ తర్వాత వారి బేసిక్, మారేడు కరువు భత్యంపై ఇరవై శాతం పెన్షన్ చెల్లిస్తున్నారు. నవంబర్ 2024సం॥వరకు రూ.3389.53 కోట్లు పెన్షన్ ఫండ్‌కు వచ్చాయి. కానీపెన్షన్ చెల్లింపులు 3705.76 కోట్లు చెల్లింపులు జరిగాయి. పెన్షన్ ఫండ్‌కు వచ్చిన మొత్తం కంటే 316.23కోట్లు తక్కువ జమకావడంతో చెల్లింపుల మధ్య అంతర్యం పెరుగుతుంది. 2021సంవత్సరంనుంచి కోల్ ఇండియా, సింగరేణి సంస్థలు టన్ను బొగ్గు ఉత్పత్తికి రూ.10 పెన్షన్ ఫండ్‌కు జమ చేస్తున్నారు. ఈ మధ్య కాలంలో జరిగిన కమిటీ సమావేశంలో ప్రతిటన్ను బొగ్గుఉత్పత్తిపై 20లేదా25 రూపాయలు కోల్ ఇండియా కాంట్రిబ్యూషన్ చెల్లించేందుకు కుదిరిన అంగీకారం అమలు పరచాలి.

-ఆళవందార్ వేణుమాధవ్, హైదరాబాద్

## టిక్కెట్ ధరలను తగ్గించాలి

ఏపిఎస్‌ఆర్‌టీసి, ఏ.సి బస్‌చార్జీలు బేసిక్ టికెట్‌కు అదనంగా టోల్ ఫీజు, లేవీ ఫీజు, రిజర్వేషన్ ఫీజు కలిపి ఒక టికెట్‌కు సీనియర్ సిటిజన్ అయిన మరీ ఎక్కువగాఉంది. ఆధార్ నెంబర్ ఇచ్చినా టికెట్‌లో తగ్గింపులేదు. లేవీ ఫేసు డీసెల్ పెంపు కారణంగా ఉంటే బేసిక్ టికెట్ ధర కొంత పెంపు సాధారణం. దీని కారణంగా రైలు ప్రయాణమే ఇబ్బంది అయిన తప్పదు. లేవీ ఫీజునీ మినహాయింపు చేయడం సబబు.

-బొల్లోజు మెఘానాథం, విశాఖపట్నం

## తీగల కింద చెట్లు నాటొద్దు

పచ్చదనం కోసంరోడ్లకు ఇరువైపులా మొక్కలు నాటడం చేస్తుంటారు. రోడ్ల వెంబడి విద్యుత్తు లైను నడపబడి ఉన్నా అవేవీ పట్టించుకోకుండా మొక్కలు నాటేస్తున్నారు. అవిపెరిగి పెద్దయ్యాక విద్యుత్ తీగలకు అడ్డు వస్తుండడంతో వాటి కొమ్మలు కొట్టి వేసి మోడుగా మిగిలిస్తున్నారు. మొక్కలను నాటి వాటికి నీరు పోసి, జంతువుల నుండి కాపాడేందుకు ఫెన్సింగ్ వేసి వాటినిచెట్లుగా మార్చడంచాలా వ్యయప్రయాసతో కూడిన పని. ఇంత చేశాక విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని మొక్కలను ఎదగనీయకుండా కొమ్మలు నరకడం చూస్తున్నాం.

-సి. చంద్రశేఖర్, నెల్లూరు జిల్లా

మనవి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# అసెంబ్లీని కుదిపిన 'కాగ్' నివేదిక





## లిక్కర్ కుంభకోణంలో ప్రభుత్వానికి రూ. 2002.68 కోట్ల నష్టం : కాగ్

### ఢిల్లీ ఎక్సైజ్ నిబంధనల్లో ఎన్నో లొసుగులు

### మద్యం షాపుల అనుమతుల్లో భారీగా అవకతవకలు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25:** ఢిల్లీలో జరిగిన మద్యం పాలసీ కుంభకోణం వల్ల రాష్ట్రప్రభుత్వానికి 2002.68 కోట్ల నష్టం కలిగిందని బిజెపి నేతలు అసెంబ్లీలో ప్రకటించారు. కాగ్ నివేదికను ఢిల్లీ అసెంబ్లీలో ప్రవేశపెట్టిన తర్వాత ఈ నివేదికలపై జరిగిన చర్చల్లో సభ్యులు ఆప్ అవినీతికి అంతులేకుండా పోయిందంటూ ఆరోపించారు. ఈ లిక్కర్ పాలసీ కుంభకోణంలో మాజీ సిఎం అరవింద్‌కేజ్రీవాల్, డిప్యూటి సిఎం మనిశ్ సిసోడియాలను జైలుకు పంపించింది. ఈసారి జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్ ఓటమికి ఈ మద్యంపాలసీ అవినీతి కూడా ఒకకారణం అయిందని చెప్పవచ్చు. పెద్ద ఎత్తున ఆప్ సభ్యుల నిరసన నినాదాల మధ్య అసెంబ్లీలో కాగ్ నివేదికను ప్రవేశపెట్టారు. నిరసన నినాదాలను మిన్నంటి చేయడంతో 15 మంది ఆప్ ఎమ్మెల్యేలను స్పీకర్ విజేందర్‌గుప్తా సస్పెండ్‌చేసారు. కాగ్ నివేదికలో వివిధ ఉపఖాతాలపరంగా ప్రభుత్వానికి విపరీతమైన నష్టం తెచ్చారని భారీ మొత్తంలో ఒకేసారి 941.53 కోట్లు వాటిల్లిందని అన్నారు. ధృవీకరించని ప్రాంతాల్లో మద్యం షాపులు తెరిచేందుకు అనుమతిలేదు. అంతేకాకుండా అధికారికంగా మద్యం షాపులు ఇచ్చేందుకు ఎలాంటి చట్టపరమైన అనుమతులు లేవు. అయినా కూడా వాటిని నిర్వహించుకునేందుకు అనుమతించారు. అలాగే 19 జోన్లలో మద్యం షాపులకు టెండర్లు విడుదలచేయలేదు. దీనివల్ల 890.15 కోట్లు నష్టం వచ్చినట్లు కాగ్ స్పష్టంచేసింది. దీనివల్ల ఈప్రాంతాలనుంచి ఎలాంటి అబ్కారీ ఆదాయం లేకుండాపోయింది. ఇందుకు ప్రత్యామ్నాయ రాబడి ఏర్పాట్లుకూడా చేయలేదు. అలాగే కొవిడ్-19 పేరిట లైసెన్సులు రద్దుచేసింది. దీనివల్లకూడా 144 కోట్ల రూపాయలు నష్టం వాటిల్లిందని, సక్రమ వసూళ్లు లేకపోవడం వల్ల కూడా 27 కోట్లు నష్టం వచ్చిందని జోనల్ లైసెన్సులకు ధరావత్తు వసూలుచేయకపోవడం వల్ల కూడా నష్టం వాటిల్లింది. మొత్తంగాచూస్తే 2002.68 కోట్లునష్టం వాటిల్లిందన్న కాగ్ నివేదికలను అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. ఢిల్లీ ఎక్సైజ్ నిబంధనలకు సంబంధించి 35వ నిబంధనను ఎక్సైజ్ అధికారులు అమలుచేయలేదని, విభిన్న కేటగిరీలకు సంబంధించి ఒకటికిమించి లైసెన్సులు జారీపై ఉన్న నిషేధం అమలుచేయలేదు. హోల్‌సేలర్, రిటైలర్, హెచ్‌సిఆర్ అంటే హోటల్, క్లబ్, రెస్టారెంట్లు వంటి వాటికి ఇచ్చేసారి దీనివల్ల కొందరికి అనుచిత లబ్దిచేకూర్చినట్లయింది. హోల్‌సేలర్ మార్జిన్‌ను ఐదునుంచి 12శాతానికి పెంచారని, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ కూడా అవినీతిని నిర్ధారించింది. 12శాతం కమిషన్‌లో 50శాతం ఆప్ నేతలకు కిక్‌బాక్స్‌గా వెళ్లాయి. మార్జిన్‌ను పెంచడంద్వారా ఈ కిక్‌బ్యాక్‌లు పొందారన్నారు. దీనివల్ల వెండార్లు నాణ్యతలేని నాసరికం మద్యం విక్రయించేందుకు వీలు కల్పించారని కాగ్ అభిప్రాయపడింది. స్థానిక రవాణాఖర్చులు కూడా భరించేటట్లు ఒప్పందంచేసినట్లు తేల్చారు. స్థానిక రవాణా ఛార్జిలకు మేలు చేయాలని పంపిణీదారు మార్జిన్‌ను పెంచారని, క్వాలిటీ తనిఖీచేసే ల్యాబ్‌లు కూడా అమలులోకి రాలేదని కాగ్ నిర్ధారించింది. ధరల్లో గుత్తాధిపత్యం, సిండికేటిజం పెంచేసారని ఆరోపించింది. కేవలం ముగ్గురేముగ్గురు హోల్‌సేలర్లు 70శాతం ఢిల్లీలో మద్యం విక్రయానికి అనుమతులు సాధించారని 367 బ్రాండ్ల స్వదేశీతయారీ విదేశీ మద్యంను 13 హోల్‌సేల్ లైసెన్సుదారులకే సరఫరా అనుమతులిచ్చారన్నారు. ఇండోస్పిరిట్ 76, మహాదేవ్ లిక్కర్స్ 71, బ్రిండ్‌కో 45 బ్రాండ్లు సరఫరాచేసాయని, ఈముగ్గురు హోల్‌సేలర్లు 71.70 శాతం ఢిల్లీలో విక్రయాల వాటాతో ఉన్నట్లు తేలింది.



## మాజీ సిఎం సహా 15 మంది

# ఆప్ ఎమ్మెల్యేల సస్పెన్షన్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25:** మాజీ ముఖ్యమంత్రి అతిశి మర్లేనాతోపాటు ఆమ్ ఆద్మీపార్టీకి చెందిన 15 మంది ఎమ్మెల్యేలను ఢిల్లీఅసెంబ్లీనుంచి సస్పెండ్ చేసారు. బిజెపి సభ్యులకు ఆప్ ఎమ్మెల్యేలకు మధ్య జరిగిన వాగ్వాదంలో వీరు అనుచితంగా సభలో వ్యవహరించారని ప్రవేశపెట్టిన తీర్మానంపై ఎమ్మెల్యేలను సస్పెండ్ చేస్తున్నట్లు స్పీకర్ విజేందర్‌గుప్తా తెలిపారు. సీనియర్ ఆప్ నాయకుడు గోపాల్ రాయ్ కూడా వీరిలో ఒకరు. అసెంబ్లీలో ప్రవేశపెట్టిన కాగ్ నివేదికపై చర్చను ప్రవేశపెడుతున్న క్రమంలోనే ఆప్ సభ్యులకు, బిజెపి ఎమ్మెల్యే మధ్య తీవ్రస్థాయిలో వాగ్యుద్ధమే నడిచింది. ఆప్ ఎమ్మెల్యేల సస్పెన్షన్ తర్వాత సభను మరో రెండురోజులపాటు పొడిగించారు. ఆప్ ప్రభుత్వ హయాంలో కనీసం 12కిపైగా అవినీతి ఆరోపణలు ఉన్నట్లు తేల్చారు. అలాగే ఆర్థికపరమైన అవకతవకలకు పాల్పడినట్లు ఢిల్లీ అసెంబ్లీలో ఆర్థికమంత్రి వెల్లడించారు. అలాగే శీష్‌మహల్ ఆధునీకరణలో కూడా భారీ అవినీతి జరిగిందని ఆరోపించారు. లెఫ్టినెంట్ గవర్నర్ వికె సక్సేనా ఢిల్లీ అసెంబ్లీలో చేసిన ప్రసంగం నుంచే ఈ నిరసనలు ప్రారంభం అయ్యాయి. ఆప్ ఎమ్మెల్యేలు జైభీమ్ నినాదాలుచేస్తూ నిరసనలు తెలిపారు. డాక్టర్ అంబేడ్కర్, భగత్ సింగ్ ఫోటోలు కొత్త సిఎం కార్యాలయంలో తొలగించడంపై ఆప్ ఎమ్మెల్యేలు తీవ్ర నిరసన తెలిపారు. ఈ ఫోటోల స్థానంలో ప్రధాని నరేంద్రమోడీ ఫోటోలు ఏర్పాటుచేసినట్లు వారు అభ్యంతరం వ్యక్తం చేసారు. ఆప్ అవాస్తవాలు చెపుతోందంటూ బిజెపి ఈ ఆరోపణలు కొట్టి వేసింది. బిజెపి సిఎం గుప్తా కార్యాలయం విడియోలను కూడా విడుదలచేసింది. ముఖ్యమంత్రి డెస్క్ వెనుకభాగంలోనే ఆప్ పరిపాలనలో ఈ ఫోటోలు ఉన్నాయని, వాటిని ఇపుడు సైడ్ వాల్స్‌కు మార్చామని వాటిస్థానంలో మహాత్మాగాంధీ, రాష్ట్రపతి ద్రౌపది ముర్మ, ప్రధాని మోడీ ఫోటోలు ఉంచామని ప్రకటించింది. ఈ ఫోటోలను యథాస్థానంలో ఉంచేంత వరకూ తమ ఆందోళన కొనసాగుతుందని మాజీ సిఎం అతిశి మండిపడ్డారు.

గతపదేళ్ల పాలనలో జరిగిన అవినీతిని బయటపెడతామని, కాగ్ నివేదికల అవినీతిని ప్రజలకు తెలియజేస్తామన్న భయాలతోనే ఆప్ ఈ విధంగా వ్యవహరిస్తున్నదంటూ డిప్యూటి సిఎం పర్వేష్‌సింగ్ వర్మ, ఢిల్లీ పర్యావరణ మంత్రి మంజీందర్‌సిర్సాలు ఆరోపించారు. కాగ్‌కు సంబంధించిన మొత్తం 14 నివేదికలు బయటపెడతామన్న భయంతోనే అనవసర విమర్శలుచేస్తున్నారని, వారి నిరసనలకు అర్థంలేదని విమర్శించారు.



## 30 యేళ్లలో 299 మందిపై

# అత్యాచారం

### ఫ్రాన్స్‌లో ఓ వైద్యుడి నిర్వాకం

**పారిస్, ఫిబ్రవరి 25:** అమూల్యమైన వైద్య వృత్తిలోఉంటూ ఒకవైద్యుడు అత్యంత క్రూరంగా వ్యవహరించాడు. తనవదనదకు వచ్చే రోగులకు వైద్యంచేయాల్సిందిపోయి వారిపై అత్యాచారాలకు పాల్పడ్డాడు. మూడు దశాబ్దాల్లో ఏకంగా 299 మంది రోగులపై లైంగిక హింసకు పాల్పడినట్లు తేలింది. వీరిలో ఎక్కువమంది చిన్నారులే కావడం మరింత విచారకరం. ఫ్రాన్స్‌లో ఆలస్యంగా వెలుగుచూసిన ఈకేసులో నిందితుడైన 74 ఏళ్ల జోయెల్ లి స్కొర్నెక్‌పై విచారణసాగుతోంది. ఫ్రాన్స్‌లోని బ్రిటానీ ప్రాంతంలో నిందితుడు జోయెల్ ఆసుపత్రి సర్జన్‌గా ఉండేవాడు. 30 ఏళ్లపాటు తనవద్దకు వచ్చేరోగులపై ఆతడు ఈ దారుణాలకు పాల్పడినట్లు దర్యాప్తులో తేలింది. వారు మత్తులో ఉండగానే లైంగిక దాడిచేసాడు. 2017లో ఈ ఉదంతం వెలుగులోకి వచ్చింది. తన పొరుగింట్లోని ఒక ఆరేళ్ల చిన్నారిపై అసభ్యంగా ప్రవర్తించడంతో జోయెల్‌పై కేసు నమోదయింది. ఈ కేసు దర్యాప్తునిమిత్తం పోలీసులు ఆతడి ఇంట్లో సోదాలుచేస్తే ఏకంగా మూడు లక్షలకు పైగా ఫోటోలు లభించాయి. 650కిపైగా అశ్లీల విడియోలు ఉన్నాయి. నిందితుడి మానసిక ప్రవర్తనపై పోలీసులు నివ్వెరపోయారు. అందరి వివరాలను తనడైరీలో నోట్‌చేసుకునేవాడు. 2020లో కోర్టుజోయెల్‌ను దోషిగా తేల్చి 15 ఏళ్లజైలుశిక్ష విధించింది. ఈకేసు మరింతలోతుగా దర్యాప్తుచేస్తే ఆతడి పాపాల చిట్టా బయటపడింది. దర్యాప్తు నివేదికను చూస్తే 1989 నుంచి 2014 మధ్యలో 158 మంది అబ్బాయిలు, 141 మంది అమ్మాయిలపై ఆతడు అత్యాచారానికి పాల్పడినట్లు న్యాయస్థానంలో తెలిపాడు. వీరిలో అత్యధికులు చిన్నారులేనన్నాడు. నేను చాలా క్రూరమైన పనులుచేసా. నా చర్యలకు పూర్తి బాధ్యత వహిస్తున్నా అని జోయెల్ అంగీకరించాడు. ప్రస్తుతం విచారణసాగుతోంది. దోషిగా తేలిస్తే 20 ఏళ్ల శిక్షపడే అవకాశం ఉంది.

## సిబ్బంది భుజంపై చేయివేసినందుకు మంత్రిపదవికి రాజీనామా

**వెల్లింగ్టన్, ఫిబ్రవరి 25:** తన మంత్రిపదవికి రాజీనామాచేసినట్లు న్యూజిలాండ్ నాయకుడు ఆండ్రూ బేలీ తెలిపారు. ఒక చర్చలోభాగంగా సిబ్బంది భుజంపై చేయివేసినందుకు ఆయన పదవి ఊడింది. ఆ సమయంలో తన ప్రవర్తన అహంకారపూరితమైనదేనని బేలీ అంగీకరించారు. అలాప్రవర్తించినందుకు క్షమించండి. చర్చల్లో మునిగిపోయి సిబ్బంది భుజంపై చేయి వేసాను. అది సరైంది కాదు ఈ వ్యవహారంపై కేసు కూడా నమోదయిందని బేలీ మీడియాకు తెలిపారు. క్రిస్టఫర్ లక్సన్ నేతృత్వంలోని న్యూజిలాండ్‌ప్రభుత్వంలో వాణిజ్యమంత్రిగా బేలీ పనిచేసారు. ఈనెల 18వ తేదీ ఈఘటన జరిగింది. ఇప్పటికే ఆయన రాజీనామాను ఆమోదించినట్లు లక్సన్ తెలిపారు.

ఇక తాను మంత్రిపదవికి రాజీనామాచేసినా ఎంపిగా కొనసాగుతానని ఆండ్రూ వెల్లడించారు. ఇదిలా ఉంటే కొన్ని నెలల క్రితం కూడా అమర్యాదపూర్వకంగా వ్యవహరించినందుకు విమర్శలు ఎదుర్కొన్నారు. గత అక్టోబరులో జరిగిన ఒక కార్యక్రమానికి ఆయన తాగి వచ్చారని కించపరిచేలా మాట్లాడారని ఒక వర్కర్‌ఫిర్యాదుచేసారు. నామాటలను తప్పుగా అర్థంచేసుకున్నారని అన్నారు. ఆసమయంలో నేను తాగలేదని అంటూ ఈ నేత క్షమాపణలు చెప్పాల్సి వచ్చింది.

# మరో భాషా యుద్ధానికి సిద్ధం

## తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్



**చెన్నై, ఫిబ్రవరి 25:** లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన అంశంపై తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ స్పందించారు. ఈ అంశం దక్షిణాది రాష్ట్రాలపై వేలాడుతున్న కత్తి అని వ్యాఖ్యానించారు. చెన్నైలో ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలోని లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజనపై చర్చించేందుకు మార్చి 5న అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయనున్నామని తెలిపారు. జనాభాను నియంత్రించడం భారత్ ముందున్న అతిపెద్ద లక్ష్యం. ఇందులో తమిళనాడు విజయం సాధించింది. అయితే తక్కువ జనాభా ఉండడం వల్ల పార్లమెంట్ సీట్లు తగ్గే అవకాశంఉంది. ఈ పరిస్థితిని రాష్ట్రం ఎదుర్కొంటోంది. ఒకవేళ సీట్లు తగ్గితే 39 కాకుండా 31మంది ఎంపిలు మాత్రమే ఉంటారు అని పేర్కొన్నారు. జాతీయ విద్యావిధానంలో భాగమైన త్రిభాషా సూత్రం అమలుపై తమిళనాడు, కేంద్ర ప్రభుత్వాల మధ్య వివాదం కొనసాగుతున్న సంగతి తెలిసిందే. ఈ అంశాన్ని ఉద్దేశిస్తూ స్టాలిన్ మరోసారి మాట్లాడారు. మరో భాషా యుద్ధం చేసేందుకు తాము సిద్ధంగా ఉన్నామన్నారు. కాగా నూతన విద్యావిధానం ద్వారా హిందీని బలవంతంగా రుద్దుతున్నారంటూ రాష్ట్రానికి రావాల్సిన నిధులను నిలిపివేశారని గతంలో స్టాలిన్ ప్రభుత్వం ఆరోపించింది. భాషలను రాజకీయ కోణంలో చూడవద్దంటూ కేంద్రాన్ని కోరింది. తమిళనాడుతో పెట్టుకోవద్దంటూ స్టాలిన్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్యలపై ఇటీవల స్పందించిన ప్రధాని మోడీ భారతీయ భాషల మధ్య మంటలె పెట్టొద్దంటూ హితబోధ చేశారు. దేశ భాషల మధ్య ఎన్నడూ వైరం లేదని అవన్నీ పరస్పరం చేయూతనందించుకుంటూ సుసంపన్నమయ్యాయని తెలిపారు.

# ఆరుగురిని హత్యచేసిన కిరాతకుడు




**తిరువనంతపురం, ఫిబ్రవరి 25:** కేరళలోని తిరువనంతపురం సబర్బన్ ప్రాంతంలో ఒక 23ఏళ్ల యువకుడు పోలీస్ స్టేషన్‌కు వచ్చి తాను ఆరుగురిని హత్యచేసానని చెప్పి లొంగిపోయిన ఉదంతం పోలీసులను ఆశ్చర్యపరిచింది. ఆఫన్ అనే ఈ యువకుడు మొత్తం తన తల్లి, బామ్మ, తన ప్రియురాలు, 13 ఏళ్ల తమ్ముడిని కూడా హత్యచేసినట్లు వెల్లడించారు. కేన్సర్‌రోగి అయిన తల్లిని కూడా దారుణంగా హత్యకు పూనుకున్నాడని ఆమెను ఆసుపత్రిలో చేర్చామని, ప్రస్తుతం పరిస్థితి విషమంగా ఉందని పోలీసులు తెలిపారు. ఆఫన్ వెంజరమూడులో మూడు ఇళ్లకు వెళ్లాడు. ఈ ఇళ్లలోని వారినే దారుణంగా హత్య చేసాడు. తన తండ్రికి దుబాయిలో షాపు ఉందని, అయితే 75 లక్షలమేర అప్పులుచేసాడని, తానుకూడా ఈ అప్పుల్లో భాగం కావాల్సి వచ్చిందని, తనను ఎవ్వరూ ఆదుకునేందుకు కూడా ఇష్టపడలేదని చెప్పాడు. అయితే ఆతడి ప్రియురాలిని ఈ ఉదంతంలోకి ఎలా తెచ్చాడన్నదే పోలీసులకు అంతుబట్టడంలేదు. ముందు తన తల్లి, ప్రియురాలిపై దాడిచేసాడని, పదునైన ఆయుధంతో దాడికి దిగి తన 13 ఏళ్ల తమ్ముడిని కూడా సుత్తితో కొట్టి హత్యచేసాడన్నారు. ఇరుగుపొరుగు వాసులు మాట్లాడుతూ 23 ఏళ్ల ఈ యువకుడు ఎంతో మంచివాడిగా మెసిలేవాడని ఇంతటి క్రూరత్వం ఎలా వచ్చిందని ఆశ్చర్యపోతున్నారు.

ఆఫన్ ఇంటివద్దనే ఒక మహిళ టీషాపు నడుపుతోంది. ఆమెకు ఆఫన్ సోదరుడు అంటే ఎంతోప్రేమగా చూసుకునేది. ఈఉదంతం తెలిసి ఆమెకూడా ఆశ్చర్య పోయిందని పోలీసులు తెలిపారు. తన ఇంటినుంచి వెళ్లిన తర్వాత ఆఫన్ తన మేనమామ ఇంటికివెళ్లి ఆతడితో పాటు ఆయన భార్యతో కూడా గొడవపడి ఇరువురినీ హత్య చేసాడు. తన బామ్మ ఇంటికి వెళ్లి అక్కడ ఆమెను కూడా పదునైన ఆయుధంతో చంపివేసాడు. ఆ తర్వాత వెంటనే వెంజరమూడు పోలీస్‌స్టేషన్‌కువెళ్లి లొంగిపోయాడని ప్రస్తుతం ఆతనిమానసిక పరిస్థితిని అంచనా వేస్తున్నామని, కేసునమోదుచేసి దర్యాప్తుచేస్తున్నట్లు తెలిపారు. మృతదేహాలను పోస్టుమార్టం కోసం ఆసుపత్రులకు తరలించినట్లు విజంరాముడు పోలీసులు తెలిపారు.

# కెనడా, మెక్సికోపై భారీగా అమెరికా సుంకాలు

## మార్చి 4 నుంచి అమలులోకి: ట్రంప్



**వాషింగ్టన్, ఫిబ్రవరి 25:** అమెరికా అతిపెద్ద వాణిజ్య భాగస్వాములైన కెనడా, మెక్సికోలపై 25 శాతం సుంకాలు విధించే ఆర్డర్లపై ఆ దేశాధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇప్పటికే సంతకం చేసిన విషయం తెలిసిందే. ఈ సుంకాలు మార్చి 4నుంచి అమలులోకివస్తాయని తాజాగా ప్రకటిం చారు. ఇందులో ఎలాంటి మార్పు ఉండబోదని స్పష్టం చేశారు. వాస్తవానికి ఈ టారిఫ్‌లు ఈ నెల 4 నుంచే అమలు కావాల్సి ఉంది. మెక్సికో అధ్యక్షుడు క్లాడియా షీన్ బామ్, కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో అమెరికా అధ్యక్షుడితో చర్చలు జరిపిన తర్వాత ఇరుదేశాలపై విధించిన అదనపు సుంకాలను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు ట్రంప్ మరో ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌పై సంతకాలు చేశారు. ప్రస్తుతం అమెరికా పర్యటనలో ఉన్న ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మేక్రాన్‌తో కలిసి విలేకరుల సమావేశంలో ప్రసంగిస్తూ ట్రంప్ ఈ ప్రకటన చేశారు. ఇన్నాళ్లు కెనడా, మెక్సికోలే కాకుండా చాలా దేశాలు తమపై అధిక సుంకాలు విధించాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనికి తాను ఆ దేశాలను తప్పుబట్టనని అయితే అందుకు అవకాశం ఇచ్చిన అమెరికా ప్రభుత్వా నిదే తప్పని అన్నారు. ఇకపై ప్రపంచ దేశాలపై తాము విధించే సుంకాలు కొనసాగుతాయని తెలిపారు. తమపై అధిక సుంకాలు విధించే వారి నుంచి టారిఫ్‌లు పొందడం సరైన చర్యే అని సమర్థించుకున్నారు. తన నిర్ణయాల ద్వారా అమెరికా మళ్లీ సుసంపన్న దేశంగా మారుతుం దని ఆశాభావం వ్యక్తం చేశారు.

అమెరికా అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత తమ పొరుగు దేశాలైన మెక్సికో, కెనడాలతోపాటు చైనాపైనా సుంకాల కొరడా ఝుళిపించారు. దీర్ఘకాలిక మిత్రదేశాలైన కెనడా, మెక్సికోల నుంచి తాము దిగుమతి చేసుకునే ఉత్పత్తులపై 25 శాతం చొప్పున, చైనా నుంచి వచ్చే అని ఉత్పత్తులపై 10 శాతం సుంకం విధిస్తూ ఆర్డర్లపై సంతకం చేశారు. అంతే కాకుండా వలసలు, డ్రగ్స్ అక్రమ రవాణాను సరి హద్దుల్లోనే కట్టడి చేయడంలో విఫలమైతే అమెరికాలో 51వ రాష్ట్రంగా కెనడా చేరాలని ట్రూడోకు చురకలు అంటించారు. దీంతో మెక్సికో, కెనడా..ప్రతీకార చర్యలకు దిగాయి.

అమెరికా ఉత్పత్తులపై తామూ 25 శాతం సుంకం విధించనున్నట్లు కెనడా ప్రధానమంత్రి జస్టిస్ ట్రూడో ప్రకటించారు. అయితే అమెరికా విధిస్తున్న టారిఫ్‌లు ద్రవ్యోల్బ ణాన్ని మరింత దిగజార్చే అవకాశం ఉందని.. ఉత్తర అమెరికా ఆర్థిక వ్యవస్థను దెబ్బతీస్తాయని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. నిత్యావసరాల ధరలు మరింతపెరిగి, అమెరికన్ల కష్టాలు రెట్టిం పవ్వొచ్చని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ పరిణామంతో అమెరికా ఆర్థిక వృద్ధి మందగించే అవకాశాలున్నాయని యేల్‌లోని బడ్జెట్ ల్యాబ్ విశ్లేషించింది.

## రష్యా-ఉక్రెయిన్ మధ్య కాల్పుల విరమణ సాధ్యమే

### ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మేక్రాన్



**ప్యారిస్, ఫిబ్రవరి 25:** రష్యా-ఉక్రెయిన్ మధ్య పోరు ముగింపు దశకు చేరిందన్న సంకేతాలు బలంగా వెలువడుతున్నాయి. తాజాగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సమావేశం ముగిసిన తర్వాత ఫ్రాన్స్ అధినేత ఇమ్మాన్యుయేల్ మేక్రాన్ 'ఫాక్స్ న్యూస్'కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆసక్తిర వ్యాఖ్యలు చేశారు. మరికొన్ని వారాల్లో రష్యా-ఉక్రెయిన్ మధ్య కాల్పుల విరమణ సాధ్యమేనని పేర్కొన్నారు. కానీ, ఇందుకోసం మాస్కో నుంచి బలమైన సెక్యూరిటీ గ్యారెంటీలు అవసరమని వెల్లడించారు. దీంతోపాటు చర్చలు సమయంలో క్రెమ్లిన్‌తో ట్రంప్‌సహా మిగిలిన నేతలు మొత్తం అప్రమత్తంగా వ్యవహరించాలని పేర్కొన్నారు. '2014 నుంచి మనకు రష్యాతో ఓ కాల్పుల విరమణ ఒప్పందం ఉంది. దానిని ప్రతిసారి ఉల్లంఘించారు. ఏ శాంతి ఒప్పందంలోనైనా ఉక్రెయిన్ పూర్తిగా లొంగిపోకూడదు. పుతిన్ ఏ ఒప్పందానికైనా వెనుక సెక్యూరిటీ గ్యారెంటీలు అవసరం. ట్రంప్ రెండో విడత ఎంపికై శ్వేతసౌధంలో అడుగుపెట్టడమే కీలక మలుపు. కొన్ని వారాల్లో ఇరు దేశాల మధ్య కాల్పుల విరమణ సాధ్యమని నమ్ముతున్నాను. మరో 30 మంది ఐరోపా నేతలు, మిత్రులతో చర్చలు జరిపాను. వారు కూడా ఉక్రెయిన్‌కు సెక్యూరిటీ గ్యారెంటీ విషయంలో సానుకూలంగా ఉన్నారు. బ్రిటన్ ప్రధాని స్టార్మర్‌తో కలిసి ఆ ప్రాంతంలోకి దళాలను పంపడంపై పనిచేస్తున్నాం. అవి సరిహద్దుల్లోకి వెళ్లవు.. యుద్ధంలో పాల్గొనవు.. కానీ, ఒప్పందం ప్రకారం కొన్ని ప్రాంతాల్లో మాత్రం శాంతిని కొనసాగించడానికి అవి ఉంటాయి' అని మేక్రాన్ పేర్కొన్నారు. యుద్ధాన్ని వీలైంత వేగంగా ముగించేందుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో ఫ్రాన్స్ అధినేత మేక్రాన్ చర్చలు జరిపారు.

# వివేక్! మా మద్దతు నీకే..

## ప్రకటించిన ట్రంప్, ఎలాన్ మస్క్

**వాషింగ్టన్, ఫిబ్రవరి 25:** భారత సంతతికి చెందిన అమెరికన్ వివేక్ రామస్వామి ఒహాయో గవర్నర్ అభ్యర్థిత్వానికి వేగంగా మద్దతు సమకూరుతోంది. తాజాగా దేశాధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, డోజ్ సారథి ఎలాన్‌న మస్క్‌లు అతనికి అండగా నిలిచారు. రామస్వామి ఒహాయోను కచ్చితంగా ఉన్నతస్థానంలో ఉంచుతారని విశ్వాసం వ్యక్తం చేశారు.

ట్రంప్ ట్రూత్ సోషల్‌లో మంగళవారం స్పందిస్తూ.. 'గొప్ప రాష్ట్రమైన ఒమాయో గవర్నర్ పదవికి వివేక్ రామస్వామి పోటీ పడుతున్నారు. అతడు నాకు బాగా తెలుసు. ప్రత్యర్థిగా ఉన్నాను కూడా. రామస్వామిలో ఏదో ప్రత్యేకత ఉంది. కుర్రాడు, తెలివైనవాడు. మన దేశాన్ని నిజంగా ప్రేమించే చాలా మంచి వ్యక్తి వివేక్. అతడు ఒహాయోకు గొప్ప గవర్నర్ అవుతాడు. రాష్ట్రాన్ని ఎప్పుడూ వెనకపడనీయడు. నా సంపూర్ణ మద్దతు అతడికి ఉంది' అని పేర్కొన్నారు. మరోవైపు ఎలాన్ మస్క్ కూడా రామస్వామికి సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ మేరకు ఎక్స్‌లో పోస్టు పెట్టారు. 'గుడ్‌లక్, నీకు నా సంపూర్ణ మద్దతు ఉంటుంది' అని పేర్కొన్నాడు. దీనికి వివేక్ స్పందిస్తూ ధన్యవాదాలు తెలిపారు. బయోటెక్ పారిశ్రామికవేత్త అయిన రామస్వామి 2024 అధ్యక్ష ఎన్నికల బరిలో దిగి అమెరికా దృష్టిని ఆకర్షించారు. కానీ, మధ్యలో వైదొలిగి ట్రంప్‌నకు పూర్తి మద్దతు ప్రకటించారు. ఎన్నికలు ముగిసిన తర్వాత డోజ్ సంయుక్త సారథిగా ఆయన్ను ట్రంప్ ప్రకటించారు. కానీ, వివిధ కారణాలతో ఆ బాధ్యతలు స్వీకరించకుండా ఒహాయో గవర్నర్ పదవిపై ఆసక్తి కనబర్చాడు. తాజాగా తన అభ్యర్థిత్వాన్ని బహిరంగంగానే ప్రకటించారు. అపలాచియాకు చెందిన నల్లజాతి పారిశ్రామికవేత్త హీథర్ హిల్, వైద్యవిభాగం మాజీ డైరెక్టర్ డాక్టర్ ఎమీ ఏక్టన్ (డెమోక్రాట్) గవర్నర్ పదవి బరిలో దిగుతున్నారు.

# కెనడా వీసానిబంధనలు కఠినతరం

**టొరంటో, ఫిబ్రవరి 25:** కెనడా ప్రభుత్వం వలసదారుల నిబంధనల్లో సమూల మార్పులు తెచ్చింది. ఇమ్మిగ్రేషన్ అండ్‌రెఫ్యూజీ ప్రొటెక్షన్ రెగ్యులేషన్స్ పేరుతో రూపొందించిన ఈ నిబంధనలు జనవరి 31నుంచి అమలులోకి వచ్చాయి. వీటిద్వారా బోర్డర్ అధికారులకు మరిన్ని అధికారాలు వచ్చాయి. ఎలక్ట్రానిక్ ట్రావెల్ ఆథరైజేషన్స్ టెంపరరీ రెసిడెంట్ వీసా వంటి డాక్యుమెంట్లను రద్దుచేసే అధికారం బోర్డర్ అధికారులకు ఉంది. ఇతర దేశాలనుంచి కెనడాకు విద్య, ఉద్యోగాలు తాత్కాలిక బసకోసం వెళ్లేవారిపై మరీముఖ్యంగా భారతీయులపై ఈప్రభావం పడుతుంది. కెనడాలో సుమారు 4.5 లక్షలమందివరకూ భారతీయులు నివసిస్తున్న సంగతి తెలిసిందే. వివిధకారణాలు చూపించి ఇటిఎ, టిఆర్‌వి, వర్క్‌పర్మిట్, స్టడీ పర్మిట్లను కెనడా ఇమ్మిగ్రేషన్ సరిహద్దు అధికారులు రద్దుచేయవచ్చు. తప్పుడు సమాచారం ఇవ్వడం క్రిమినల్ రికార్డు ఉండటం వంటి కారణాలను చూపి రద్దుచేయవచ్చు. నిర్ణీత గడువు ముగిసిన తర్వాత కెనడా నుంచి తిరిగి వెళ్లిపోతానని వీసాదారు సంబంధిత అధికారికి నమ్మకం కలిగే విధంగా చెప్పలేకపోయినా ఆపర్మిట్‌ను రద్దుచేయవచ్చు. పర్మిట్లు రద్దయితే కెనడా నౌకాశ్రయాల్లోకి ప్రవేశించే అవకాశం ఉండదు. దీనితో ఇపుడు అమెరికా బిలియనీర్ ఎలాన్ మస్క్ కెనడా పౌరసత్వానికి ఎసరు తెచ్చిపెట్టింది. మస్క్ కెనడా పౌరసత్వం రద్దు చేయాలని 1.5 లక్షలమంది పార్లమెంటరీ పిటిషన్‌పై సంతకంచేసారు. డొనాల్డ్‌ట్రంప్‌నకు సలహాదారు డోజ్‌హెడ్‌గా ఉన్న మస్క్ కెనడా జాతీయ ప్రయోజనాలకు వ్యతిరేకంగాపనిచేసున్నారంటూ హౌస్‌ఆఫ్ కామన్స్‌లో పార్లమెంటరీ పిటిషన్ దాఖలుచేసారు. మస్క్ కెనడా పాస్‌పోర్టు, పౌరసత్వాన్ని వెంటనే రద్దుచేయాలని ప్రధాని జస్టిన్‌ట్రూడోను పిటిషన్‌లోకోరారు.

# సిసి రోడ్ల నిర్మాణంలో నాణ్యత లోపిస్తే సహించేది లేదు

## పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క

**హైదరాబాద్, ఫిబ్రవరి 25,ప్రభాతవార్త :** ప్రజాప్రయోజనం కోసం ఏర్పాటు చేస్తున్న సీసీ రోడ్ల నిర్మాణంలో నాణ్యతలోపిస్తే ఎట్టి పరిస్థితుల్లో సహించేది లేదని పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క హెచ్చరించారు. మంగళవారం సచివా లయంలో గ్రామీణ రహదారి పనుల పురోగతిపై ఆమె సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. నాసిరకం పనులు జరిగిన చోట బిల్లులు ఎలా చెల్లించారు ? క్వాలిటీ సర్టిఫికెట్లు ఎలా మంజూరు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నాసిరకం పనులు జరిగిన ప్రాంతాలకు వెం టనే క్వాలిటీ కంట్రోల్ టీములను పంపాలని ఆదేశించారు. గ్రామీణ రహదా రుల నిర్మాణంలో నాణ్యతపై రాజీ పడేది లేన్న మంత్రి నాణ్యత లోపాలపై నివేదికలు తెప్పించి బాధ్యులపై చర్యలు తీసుకుంటామన్నారు. కాంట్రాక్టర్లు, ఏ స్థాయిలో ఉన్న వదిలే ప్రసక్తి లేదని ఆమె హెచ్చరించారు. ఈ సమీక్షా సమావేశంలో పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ కార్యదర్శి లోకేష్‌కుమార్, డైరెక్టర్ సృజన, కనక రత్నం ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ఓట్ల కోసం బిజెపి నాయకుల అబద్ధాలు

## ఆ పార్టీ కార్యకర్తల్లా ఇడి, ఐటి, సిబిఐ పనితీరు

## ఎంపి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి

**హైదరాబాద్, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:** ఫోన్ ట్యాపింగ్ నిందితులను ఇండియాకి రప్పించాల్సింది కేంద్ర ప్రభుత్వమే కానీ ఓట్ల కోసం బీజేపీ నాయకులు అబద్ధాలు చెపుతున్నారు ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి ఆరోపించారు. గాంధీ భవన్‌విలేఖరులతో మాట్లాడుతూ బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ముస్లింలు ఓబీసీ కేటగిరిలోనే ఉన్నారుఅని గుర్తుచేశారు. మోదీ గుజరాత్ సీఎం గా ఉన్నప్పుడు కూడా అక్కడ ముస్లింలు ఓబీసీ కేటగిరిలోనే ఉన్నారని తెలిపారు. ఫోన్ ట్యాపింగ్ నిందితులను తెలంగాణ బీజేపీ నేతలు రక్షి స్తున్నారని ఆయన అన్నారు. ఇడి, సీబీఐ, ఐటీ బీజేపీ కార్యకర్తల లాగా పనిచేస్తున్నారని ఆవేదన చెందారు. కారు రేసింగ్ విషయంలో ఈడీ ఎందుకు కెటిఆర్‌ను అరెస్టు చేయడం లేదు అని నిలదీశారు. గెలవాలన్న ఆశ బీజేపీకి ఉంది. గెలిపించాలన్న ఆశ ఫాం హౌస్ లో ఉన్నాయనకు ఉంది అని ఆయన అన్నారు. బండి సంజయ్ మైక్ ముందు పెడితే ఎది పడితే అది మాట్లాడుతారు అని అన్నారు. కులాలు, ముస్లింలు, ఇండియా, పాకిస్థాన్ తప్పా మాట్లాడడానికి ఏం లేదా? అని

# మార్కెట్లను ముంచెత్తిన మిర్చి

## ఇంత భారీగా రావడం సీజనులో ఇదే మొదలు

**హైదరాబాద్, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త :** రాష్ట్రంలోని వివిధ మార్కెట్‌లకు మిర్చి పోటెత్తింది. ప్రధానంగా ఖమ్మం, వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్‌లకు రైతులు మిర్చిని భారీగా తీసుకొచ్చారు. మార్కెట్లలో ఎటు చూసిన మిరప బస్తాలే కనిపించాయి. ఒక్క రోజునే సుమారు లక్షా 20 వేల మిర్చి బస్తాలు ఖమ్మం మార్కెట్‌కు రాగా, వరంగల్ ఎనుమాముల మార్కెట్‌కు 80 వేల మిర్చి బస్తాలు వచ్చాయి. వానాకాలం మిర్చి సీజన్ ప్రారంభమైన తరువాత ఇంత భారీ మొత్తంలో పంట మార్కెట్లకు రావడం ఇదే తొలిసారి. మిర్చి యార్డులకు శని, ఆదివారాలు వరుస సెలవులు రావడంతో రైతులు పెద్ద మొత్తంలో మిర్చి పంటను మార్కెట్‌లకు తీసుకొచ్చారు. ఉదయం 6 గంటలకే ఖమ్మం మార్కెట్ యార్డులు పూర్తిగా నిండిపోయాయి. ఖమ్మం మార్కెట్లో క్వింటాలు మిర్చిని కనిష్ఠంగా 10 వేల రూపాయల నుంచి గరిష్ఠంగా 13,800 రూపాయల వరకు కొనుగోలు చేశారు. వరంగల్ మార్కెట్‌లో క్వింటా మిర్చి ధర గరిష్ఠంగా 13 వేల రూపాయలు, కనిష్ఠంగా 7,500 రూపాయలుగా నిర్ణయించారు. అయితే పెద్దమొత్తంలో మిర్చి రావడంతో ఇదే అదనునుకుని వ్యాపారులు సిండికేట్ అయి మిర్చి రేటు తగ్గించినట్లు రైతులు వాపోతున్నారు.

# ఎప్‌సెట్ దరఖాస్తుల స్వీకరణ వాయిదా

## మార్చి 1 నుంచి స్వీకరణ : జెఎన్‌టియు

**హైదరాబాద్, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు ఇంజినీరింగ్ కాలేజీల్లో ఇంజనీరింగ్ కోర్సులతోపాటు, ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించేస్తున్న ఇంజనీరింగ్ అగ్రికల్చర్, ఫార్మసీ కామన్ఎంట్రన్స్ టెస్ట్(ఈఏపీ సెట్)-2025 దరఖాస్తుల స్వీకరణ వాయిదా పడింది. మొదట ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం మంగళవారం నుంచే స్వీకరించాలి. అయితే దరఖాస్తుల స్వీకరణను వాయిదా వేస్తున్నట్టు ఎప్ సెట్-2025 కన్వీనర్ ప్రొఫెసర్ డీన్ కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మార్చి 1 నుంచి దరఖాస్తులను స్వీకరించనున్నట్టు ప్రకటనలో పేర్కొన్నారు. ఎప్ సెట్ నోటిఫికేషన్‌ను ఈ నెల జారీ చేసిన విషయం తెలిసిందే. దరఖాస్తులను 25 నుంచి ఆన్‌లైన్‌లో స్వీకరించడం ప్రారంభించనున్నట్టు నోటిఫికేషన్‌లో తెలిపారు. అనివార్య కారణాలతో దరఖాస్తులను మంగళవారం నుంచి స్వీకరించడం లేదని.. మార్చి 1 నుంచి స్వీకరించనున్నట్టు కన్వీనర్ తెలిపారు. మొదట ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం ఏప్రిల్ 4 వరకు దరఖాస్తులను స్వీకరించనున్నారు.



ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడుతున్న జాజుల శ్రీనివాస్‌గౌడ్, మాజీ ఐఎఎస్ చిరంజీవులు తదితరులు

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిసివాదాన్ని గెలిపించి సత్తా చాటాలి

## బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల

**హైదరాబాద్, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:** ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీసీ వాదాన్ని గెలిపించి బీసీల సత్తా చాటాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ కోరారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బీసీ ఇంటలెక్చువల్ ఫోరం వ్యవస్థాపకుడు మాజీ ఐఎస్ అధికారి చిరంజీవిలుతో కలిసి ఆయన మాట్లాడారు. ఈసందర్భంగా జాజుల మాట్లాడుతూ జనాభాలో సగానికిపైగా ఉన్న బీసీలు ఎప్పటికీ పాలితులుగానే ఉండాల్సి రావడం విడ్డూరంగా ఉందని అన్నారు. ఈసారి ఎమ్మెల్సీ ఎన్నికలు ఓ చారిత్రాత్మక అవకాశంగా బీసీలకు లభించిందని ఇప్పుడిప్పుడే సమాజంలో బీసీ వాదం పెరుగుతున్న నేపథ్యంలో పార్టీలక తీతంగా నిస్వార్థంగా ప్రజల సమస్యలను చట్టసభల్లో చర్చించగల బీసీ అభ్యర్థులను గెలిపించి బీసీల ప్రాధాన్యతను పెంచుకుందామని కోరారు. బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్‌చారి, కన్వీనర్ బాలగోని బాలరాజు గౌడ్, బీసీ విద్యార్థి సంఘం కేంద్ర కమిటీ అధ్యక్షులు తాటికొండ విక్రమ్ గౌడ్, బీసీ యువజన సంఘం జాతీయ అధ్యక్షులు కనకాల శ్యామ్ కుర్మా, వడ్డెర సంఘం జాతీయ అధ్యక్షులు వేముల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణికి అందిన దరఖాస్తులు 1,195

**హైదరాబాద్ (బేగంపేట), ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:** మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్‌లో మంగళవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 1,195 దరఖాస్తులు అందాయి. వీటిలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖకు సంబంధించి 108 దరఖాస్తులు, విద్యుత్ శాఖకు సంబంధించి 66 దరఖాస్తులు, రెవెన్యూ పరమైన సమస్యలకు సంబంధించి 30 దరఖాస్తులు, ప్రవాసీ ప్రజావాణికి సంబంధించి 1 దరఖాస్తు, ఇందిరమ్మ ఇళ్ల పథకం కోసం 937 దరఖాస్తులు, ఇతర శాఖలకు సంబంధించి 53 దరఖాస్తులు వచ్చాయని అధికారులు తెలియజేసారు.

# తెలంగాణ బిడ్డలు మత రాజకీయాలకు ప్రభావితం కారు

## ఎన్నికల లబ్ధి కోసం కేంద్రమంత్రి బండి సంజయ్ ఆజ్యం: ప్రభుత్వ విప్ ఆదిశ్రీనివాస్

**హైదరాబాద్, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:** తెలంగాణ బిడ్డలు మత రాజకీయాలకు ప్రభావితం కారని ప్రభుత్వ విప్ ఆదిశ్రీనివాస్ అన్నారు. సిఎల్‌పి కార్యా లయంలో మంగళవారం మీడియాతో మాట్లాడుతూ ఎన్నికల లబ్ధి కోసం కేంద్ర మంత్రి బండి సంజయ్ మతతత్వాన్ని రాజకీయాల్లోకి తీసుకొచ్చి ప్రోత్సహిస్తున్నాడని ఆరో పించారు. సమాజంలో విభజన తీసుకువచ్చి రాజకీయ లబ్ధి పొందాలని ప్రయత్నిస్తున్నాడని అన్నారు. బండి సంజయ్ తీరును పట్టభద్రులు తీవ్రంగా ఖండించాలని కోరారు. ఎన్నికల్లో గెలవడానికి ఇంతలా దిగజారాలా? కేంద్రమంత్రిగా ఉండి మతాన్ని అడ్డుపెట్టుకుని మాట్లాడుతవా? అని ఆయన నిలదీశారు. కాంగ్రెస్ పార్టీని పాకిస్థాన్‌తో పోల్చి మాట్లాడటానికి కొంచ మైనా సిగ్గుండాలని నిందించారు. ఈ దేశానికి స్వాతంత్రం తెచ్చిన పార్టీ కాంగ్రెస్ అని శ్రీనివాస్ అన్నారు.
దేశం కోసం త్యాగాలు చేసింది గాంధీ కుటుంబానికి చెందిన కాంగ్రెస్ నాయకులే అన్నారు. 'బండి సంజయ్..! ఈ దేశం కోసం త్యాగం చేసిన ఒక్క బిజెపి నాయకుడిని చూపించు' అని నిలదీశారు. బిజెపి బిసి వ్యతిరేక పార్టీ అని ఆయన దుయ్యబట్టారు. కులగణన వ్యతిరేకి అని నిందించారు. బిజెపి పాలిత రాష్ట్రాల్లో ముస్లింలను బిసీల్లో చేర్చలేదా? మీరుచేస్తే ఒప్పు మేంచేస్తే తప్పా? బండి సంజయ్.. నీకు దమ్ముంటే కేంద్రంతో జనగణన, కులగణన చేయించు అని అన్నారు. బిజెపి ఓటమి భయంతోనే కుయుక్తులు పన్నుతోంది.. చైతన్యవంతమైన తెలంగాణ బిడ్డలు నీ మత రాజకీయాల వలలో పడరు.. గుర్తు పెట్టుకో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ హెచ్చరించారు.

# హిందూ-ముస్లిం పేరు చెప్పి ఓట్లడుగుతున్న బిజెపి



మంగళవారం కరీంనగర్ డిసిసి కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడుతున్న పిసిసి చీఫ్ మహేష్‌కుమార్‌గౌడ్

## మత విద్వేషాలు రెచ్చగొడుతున్నారు

## బిజెపి, బిఆర్ఎస్ లోపాయికారి ఒప్పందం

## పిసిసి చీఫ్ మహేష్‌కుమార్‌గౌడ్

**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:** కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ దిగ జారుడు మాటలు మాట్లాడితే, కరీంనగర్ పార్లమెంటు నియోజవర్గ ఓటర్లు బాధ పడుతున్నారని పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. మంగళ వారం కరీంనగర్ డిసిసి కార్యాలయంలో టిపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ప్రెస్ మీట్ నిర్వహించి మాట్లాడారు. బీసీ బిడ్డ గా బండి సంజయ్ కి కేంద్రంలో స్థానం రావడం సంతోషంగా ఉందన్నారు. కానీ ప్రతి అంశంలో భారతదేశాన్ని పాకిస్తాన్ ను, హిందువు ముస్లిం లను ముడిపెట్టడం సరికాదని హితవు పలికారు. ప్రతి ఎన్నికల్లో మత విద్వేషాలు రెచ్చగొట్టడం బండి సంజ య్‌కి అలవాటు అయింద న్నారు. దుబాయ్‌లో ఇండియా పాకిస్థాన్ మ్యా చ్‌లో భారత్ గెలిచింది ఆది హర్షించదగ్గ విషయ మన్నారు. అదేదో బీజేపీ గెలిపించినట్టు క్రికెట్ అంశాన్ని రాజకీయాలకు ముడిపెట్టడం సిగ్గుచేట న్నారు. పట్టభద్రుల ఎన్నికలు రాష్ట్ర స్థితిగతులు, రాష్ట్ర అంశాలను అవగాహనతో ఓటు వేసే అంశం అని తెలిపారు. బీజేపీ, బిఆర్ఎస్ పదేళ్లుగా చీకటి లోపాయికారి ఒప్పందం మరోసారి బయటపడిందన్నారు. ఎన్నికల్లో అభ్యర్థిని పెట్టకుండా బీజేపీ కి పరోక్షంగా బిఆర్ యస్ మద్దతుగా నిలుస్తుందన్నారు. ఉమ్మడి నిజామాబాద్, కరీంనగర్‌లో జరిగిన సమావేశాలు విజయవంతం కావడంతో దిమ్మతిరిగి అలా మాట్లాడుతున్నారన్నారు.
ఎంతమంది కలిసిన ఎమ్మెల్సీ నరేందర్ రెడ్డి గెలుపు ఆపలేరన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వం లో తీసుకుంటున్న అభివృద్ధి సంక్షేమం కార్యక్రమాలు, బిజెపి పది సంవత్సరాల్లో చేసిన దానిపై చర్చకు సిద్ధమా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో ఒక సంవ త్సర కాలంలో 55 వేల ఉద్యోగాలు భర్తీ చేశామన్నారు. మీరు 10 ఏళ్లలో 50 వేల ఉద్యోగాలు కూడా భర్తీ చేయలేదన్నారు. ఇంకా ఖాళీగా ఉన్న ఉద్యోగాలు భర్తీ చేస్తున్నమని చెప్పారు. పట్టభద్రులు విజ్ఞతతో ఆలోచించి ఓటు వేయాలన్నారు. కేటీఆర్ ఫార్ములా ఈ రేసు అవినీతి పై అంశం పై బండి సంజయ్ రాష్ట్ర ప్రభుత్వం నోటీసులు ఇవ్వలేదు అనడం విడ్డూరంగా ఉందన్నారు. ఫోన్ ట్యాపింగ్ ఎంత తీవ్రమైన నేరం, కేంద్ర ప్రభుత్వం లో మంత్రిగా ఉన్నా మీకు తెలియదా అని ప్రశ్నించారు.. ఎందుకు సీబీఐ విచారణ వేయలేదు, పోలీస్ అధికారులను తప్పించడానికి ఎవరు చూస్తున్నారని అన్నారు. ప్రెస్‌మీట్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్, డిసిసి అధ్యక్షుడు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్య నారాయణ, కాంగ్రెస్ ముఖ్య నేతలు, నాయకులు పాల్గొన్నారు.

# 'దోస్త్'ను యథావిధిగా కొనసాగించాలి

## ప్రభుత్వ కళాశాలల గెజిటెడ్ అధ్యాపక సంఘం విజ్ఞప్తి

**హైదరాబాద్, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు డిగ్రీ కళాశాలల్లో విద్యార్థుల ప్రవేశాల కోసం గత ఎనిమిది సంవత్సరాలుగా సక్రమంగా నిర్వహిస్తున్న డిగ్రీ ఆన్‌లైన్ అడ్మిషన్స్ తెలంగాణ(దోస్త్) విధానాన్ని యథావిధిగా కొనసాగించాలని తెలంగాణ ప్రభుత్వ కళాశాలల గెజిటెడ్ అధ్యాపక సంఘం డిమాండ్ చేసింది. దోస్త్ విధానాన్ని రద్దు చేయాలనుకోవడం సరైంది కాదని సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఎన్ గోపి, ప్రధాన కార్యదర్శి డాక్టర్ కడారు సురేందర్ రెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.
గత ఎనిమిదేళ్లుగా విద్యార్థులకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వివిధ డిగ్రీ కళాశాలలో సక్రమంగా అడ్మిషన్లను అందజేస్తున్న దోస్త్ విధానాన్ని తప్పనిసరిగా కొనసాగించాల్సిందేనని వారు డిమాండ్ చేశారు.
రాష్ట్రంలో మారుమూల ప్రాంతంలో నివసించే విద్యార్థి అయినా దోస్త్ ఆన్‌లైన్ విధానం మూలంగా రాష్ట్రంలోని ఏయే కళాశాలల్లో ఏయే కోర్సులు అందుబాటులో ఉన్నాయో చాలా సులభంగా తెలుసుకొని.. షెడ్యూల్ ప్రకారంగా వాటికి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవడం ద్వారా ప్రతి విద్యార్థి తనకున్న మెరిట్ ప్రకారంగా.. తన ఆప్షన్స్ ప్రకారంగా కళాశాలల్లో అడ్మిషన్లను పొం దుతున్నారని తెలిపారు. పాత పద్ధతిలో అడ్మిషన్లు పొందాలంటే ప్రతి గ్రామీణ విద్యార్థి కూడా రాష్ట్రం లోని వివిధ కళాశాలలను తిరగడం, ప్రతి కళా శాలలో అప్లై చేసుకోవడం వారికి తలకు మించిన భారంగా మారుతుందన్నారు.
ఏ కళాశాలలో ఏ కోర్సులు ఉన్నాయో తెలుసుకోవడానికి వారికి చాలా సమయం పడుతుందని.. సరైన సమాచారాన్ని పొంద లేకపోతారని అన్నారు.
అంతేకాకుండా దోస్త్ విధానాన్ని తొలగించి పాత పద్ధతిలో అడ్మిషన్లను చేపట్టినట్టయితే ప్రైవేటు యాజమాన్యాలు వివిధ రకాల పద్ధతులలో విద్యార్థులను మభ్యపెట్టి వివిధ రకాల అడ్డదారుల్ని తొక్కే అవకాశం ఉంటుందన్నారు. తద్వారా విద్యార్థులు మంచి కళాశాలలో అడ్మిషన్ పొంద లేకపోతారని .. వారి భవిష్యత్తుని నష్టపోవాల్సి వస్తుందన్నారు.
ఇప్పటికే ప్రైవేటు కాలేజీల్లో అడ్డగోలుగా సీట్లు పెంచడం ద్వారా, కొన్ని యాజమాన్యాలు వివిధ రకాలుగా అభ్యంతరకరమైన విధానాలను పాటించడం చేత అనారోగ్యకరమైన పోటీ వల్ల ప్రైవేటు కళాశాలలో అక్రమ పద్ధతులలో అడ్మిషన్లు జరుగుతున్నాయని.. దానివల్ల నాణ్యత ప్రమాణాలను కోల్పోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు.

# నీరాకేఫ్ గౌడ్‌ల ఆత్మగౌరవానికి ప్రతీక

## ప్రభుత్వ తీరుకు నిరసనగా మార్చి 17న మహాధర్నా

## మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్

**హైదరాబాద్, ఫిబ్రవరి 25,ప్రభాతవార్త:** ప్రకృతి సహజ సిద్ధంగా లభించే నీరా ఎన్నో ఔషధ గుణాలు కలిగినదిగా ఎన్నో జబ్బులకు మందుగా పని చేస్తుందని అలాంటి నీరాను హైదరాబాద్ నగర ప్రజలకు అందించడానికి గత ప్రభుత్వం పైలెట్ ప్రాజెక్టును చేపట్టి నెక్లెస్ రోడ్‌లో నీరాకేఫ్ ఏర్పాటు చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం దాన్ని తీసివేసే కుట్రలు చేస్తుందని మాజీమంత్రి శ్రీనివాస్‌గౌడ్ విమర్శించారు. ఈ మేరకు మంగళవారం సోమాజి గూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ కల్లుగీత కార్పొరేషన్ చైర్మన్ పల్లె రవికుమార్‌గౌడ్‌తో కలిసి మాట్లాడారు. నీరాకేఫ్ భవనం కాదని.. గౌడ్‌ల ఆత్మ గౌరవానికి ప్రతీక అన్నారు. తెలంగాణకు సంబంధించిన సంస్కృతి సాంప్రదాయాలను కాపాడాల్సిన కాంగ్రెస్ ప్రభుత్వం కక్ష కట్టి నీరాక్ కేఫ్‌ను ప్రైవేట్ పరం చేయడానికి ప్రయత్నిస్తుంది ఆరోపించారు. ఈప్రయత్నాలు విరమించు కోకుంటే భవిష్యత్‌లో తగిన మూల్యం చెల్లించాల్సి వస్తుందని హెచ్చరిం చారు. నీరాకేఫ్ బాధ్యతను గౌడకులస్తులకు కాదని రెడ్డి కులస్తులకు అప్పగించడం వెనుక కుట్ర దాని ఉందన్నారు. అలాగే నీరా కేఫ్ రూపురేఖలు మార్చి చిందరవందరగా తయారు చేశారన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి నీరాకేఫ్‌ను కల్లుగీత కార్పొరేషన్‌కు అప్పగించాలన్నారు. నీరా కేఫ్ ను ప్రైవేట్ పరం చేయడం, గౌడ కులస్తుల సమస్యలను గాలికి వదిలేయడం వంటి అంశాలను ప్రధాన ఎజెండాగా తీసుకొని మార్చి 17న ఇంద్ర పార్క్ ధర్నా చౌక్‌లో మహాధర్నా నిర్వహిస్తామని ఈ ధర్నాలోనే తదుపరి కార్యాచరణ ప్రకటించనున్నట్టు పేర్కొన్నారు.



మంగళవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్

# రాష్ట్రంలో యూరియా కొరత లేదు

## మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**హైదరాబాద్, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:** తెలంగాణలో ఎక్కడా యూరియా కొరత లేదని వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరావు స్పష్టం చేశారు. కొందరు కావాలని పనిగట్టుకుని దుస్ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. ఈ మేరకు దీనికి సంబంధించి మంగళవారం ఒక ప్రకటనలో గత యాసంగి కంటే ఈ యాసంగిలో ఇప్పటికే 1.91 లక్షల టన్నుల యూరియా అధికంగా పంపిణీ చేయడం జరిగిందన్నారు. అంతే కాకుండా రాష్ట్రంలో ప్రస్తుతం 1.14 లక్షల టన్నుల యూరియా నిల్వలు ఉన్నాయని వివరించారు. ఈ నెలలలోనే ఇంకా 40 వేల టన్నుల యూరియాను పంపిణీ చేస్తున్నామని చెప్పారు. అంతే కాకుండా మార్చి నెలలో 1.80 లక్షల టన్నులు యూరియా సరఫరాకు కేంద్రానికి ప్రతిపాదనలు పంపామన్నారు. రాష్ట్రంలో ఎక్కడైనా సరఫరాలో, పంపిణీలో నిజంగా సమస్య ఉంటే సంబంధిత వ్యవసాయాధికారులకు తెలియచేస్తే, యూరియా పంపించే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందని రైతాంగానికి విజ్ఞప్తి చేశారు.

# ఫోన్ ట్యాపింగ్ కేసులో బిఆర్ఎస్, బిజెపి చీకటి ఒప్పందం

## దేశం విడిచివెళ్లిన నిందితుల కోసం రెడ్‌కార్నర్ నోటీసులు జారీ చేయండి

## పిసిసి మీడియా కమిటీ చైర్మన్ సామ రామ్మోహన్‌రెడ్డి

**హైదరాబాద్, ఫిబ్రవరి 25,ప్రభాతవార్త:** ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంను పది నెలల నుండి సిబిఐ పెండింగ్‌లో పెట్టడంతోనే బిజెపి, బిఆరెస్ చీకటి ఒప్పందం బయట పడిందని టిపిసిసి మీడియా కమిటీ చైర్మన్ సామ రామ్మోహన్‌రెడ్డి ఆరోపించారు. గాంధీ భవన్‌టిపిసిసి మీడియా కమిటీ చైర్మన్ సామ రామ్మోహన్‌రెడ్డి మాట్లాడుతూ బీజేపీ, బిఆరెస్ మ్యాచ్ ఫిక్సింగ్ చేసుకు న్నాయని విమర్శించారు. ఫోన్ టాపింగ్ కేసును సీబీఐ కి ఇవ్వాలని బండి సంజయ్ అంటుండు, ప్రధాన ముద్దాయిలు ప్రభాకర్ రావు, శ్రవణ్ రావు లు దేశం విడిచి పోయారు మినిస్ట్రీ ఆఫ్ హోమ్ ఎఫైర్స్ ని సీబీఐ చూస్తది అది కూడా మంత్రి బండి సంజయ్ తెలియకుండా మాట్లాడుతుండు అని ఆయన ఎద్దేవా చేశారు. నిందితులను తీసుకరావడానికి రెడ్ కార్నర్ నోటీసు ఎందుకు ఇవ్వలేదు అని నిలదీశారు. ఇంటర్ పోల్ లో ఎందుకు పెట్టలేదు అని ప్రశ్నించారు. సొంత శాఖ మంత్రి బండి సంజయ్ రెడ్‌కార్నర్ నోటిసుపై వివరించాలని కోరారు. ప్రభాకర్ రావుని దేశానికి తీసుక రాకుండా అడ్డుకుంది ఎవరు ? మీరు కాదా? ప్రభాకర్ రావు ని తీసుకొస్తే అసలు దోషులు బయట పడతారని బండి సంజయ్ అడ్డుకుంటుండు అదే బిఆరెస్ ను కాపాడుతుంది అని రామ్మోన్‌రెడ్డి అన్నారు. అసలు దోషులను రాష్ట్రానికి రాకుండా కాపాడుతుందే బండి సంజయ్ మాత్రమే అని అన్నారు. ప్రభాకర్ రావు పై చర్యలు తీసుకోవాలంటే వెంటనే రెడ్ కార్నర్ జారీచేయాలని ఆయన కోరారు. కేసునుండి తప్పించుకోవడానికి బిఆరెస్ ఎమ్మెల్సీ ఎన్నికలు బీజేపికి తాకట్టు పెట్టిందని విమర్శించారు. కల్వకుంట్ల కుటుంబాన్ని బిజెపి కాపాడుతుంది అన్నారు. బిజెపి పార్టీమీ కథలు తెలంగాణ లో నడవవు పక్క రాష్ట్రంలో చేసుకోండి అని ఆయన సూచించారు.

# బడ్జెట్‌లో అన్నిరంగాల అభివృద్ధికి అధిక నిధులు కేటాయించాలి

## రౌండ్‌టేబుల్ సమావేశంలో ఎఐఎఫ్‌డివై నేత గాదగోని రవి

**హైదరాబాద్ (చిక్కడపల్లి), ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:** అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షురాలు అంగడి పుష్ప, అఖిలభారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య రాష్ట్ర అద్యక్షుడు కర్ర రాజిరెడ్డి, అఖిలభారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య రాష్ట్ర అద్యక్షుడు పల్లె మురళి అధ్యక్షతన రానున్న రాష్ట్ర బడ్జెట్లో తగిన నిధులు కెటాయించాలని రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో ఎ ఐ యప్ డి వై జాతీయ సహాయ కార్యదర్శి గాదగోని రవి, డివైయప్ఐ రాష్ట్ర కార్యదర్శి ఎ . వెంకటేష్, పి ఓ డబ్ల్యూ రాష్ట్ర అధ్యక్షురాలు జి. అనసూయ, యస్ యప్ ఐ రాష్ట్ర కార్యదర్శి నాగరాజు, పి ఓ డబ్ల్యూ రాష్ట్ర అధ్యక్షురాలు డి. యస్ స్వరూప, ఎ ఐ డి యస్ ఒ రాష్ట్ర కమిటీ సభ్యులు జె. వినోద్ కుమార్, పి డి యస్ యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యస్. అనిల్, ఎ ఐ యప్ డి వై రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వనం సుధాకర్, ఎ ఐ యప్ డి డబ్ల్యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వంగల రాగసుద, ఎ ఐ యప్ డి యస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం నాగార్జున, మాట్లాడుతూ 2025-2026 సంవత్సరాలకు ప్రవేశ పెట్టే రాష్ట్ర బడ్జెట్లో మహిళా సంక్షేమానికి, యువజన సంక్షేమానికి, విద్యార్థి సంక్షేమానికి వారి జనాభా నిష్పత్తి ప్రకారం బడ్జెట్ కెటాయింపులు జరుగాలని కాకులను కొట్టి గద్దల కు వేసినట్లుగా కాకుండా ఈ బడ్జెట్ లో శాస్త్రీయ కెటాయింపు లు జరుగాలని ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేసే విదంగా బడ్జెట్ కెటాయింపు ఉండాలని అందులో మహిళా , శిశు సంక్షేమానికి, మహిళా సార్థకత కోసం మొత్తం బడ్జెట్ లో మహిళా రంగానికి పది హేను వేల కోట్ల రూపాయల బడ్జెట్ కెటాయించాలని ముఖ్యంగా పాఠశాల లలో విద్యార్థినీ లకు కనీస మోలిక సౌకర్యాలు కల్పించే విధంగా బాత్రూం, ఇతర పాఠశాల సౌకర్యాలను యుద్ధ ప్రాతిపదికన అమలు చేయాలని డిమాండ్ చేశారు.

# వారంలో బిసి ఓవర్సీస్ స్కాలర్‌షిప్ లబ్ధిదారుల ఎంపిక

## 6 వేల దరఖాస్తులకు విముక్తి, పెండింగ్ పథకం అమలుకు నిర్ణయం

**హైదరాబాద్, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:** బీసీ విద్యార్థులకు మేలు జరిగేలా తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. విదేశాల్లో విద్యనభ్యసించేందుకు వెళ్లే బీసీ విద్యార్థులకు ఉపకార వేతనం అందించేలా గతంలో రూపొందించిన బీసీ విదేశీ విద్య పథకాన్ని మళ్లీ గాడిలో పెట్టే ప్రక్రియను అధికారులు మొదలు పెట్టారు. ఈ క్రమంలో రాష్ట్రంలో బీసీ విదేశీ విద్య పథకానికి లబ్ధిదారుల ఎంపిక మొదలైంది. ఈ పథకం దాదాపు ఏడాదిన్నరగా నిలిచిపోయింది. ప్రస్తుతం ఈ పథకం ఫలాలు బీసీ విద్యార్థులకు అందించేలా బీసీ సంక్షేమశాఖ దృష్టిసారించింది. గత ప్రభుత్వం మహాత్మా జ్యోతి బాపూలే విదేశీ విద్యా నిధి పేరుతో ఈ పథకాన్ని 2017-18లో ప్రారంభించింది. స్టూడెంట్ వీసా ఉన్నవారికి బీసీ విదేశీ విద్య పథకం కింద ప్రభుత్వం ప్రతీ సంవత్సరం 300 మందికి ఉపకార వేతనాలు అందించింది. ఫాల్ సీజన్‌కు సెప్టెంబరులో దరఖాస్తులు తీసుకొని జనవరిలో, స్ప్రింగ్ సీజన్ కు ఫిబ్రవరి, మార్చిలో దరఖాస్తులు తీసుకొని ఆగస్టు నాటికి అర్హుల జాబితాలను ప్రకటిస్తుంది. ఈ పథకం కింద ఎంపికైన విద్యార్థులకు విదేశీ విద్య కోసం 20 లక్షల రూపాయల మేర ఉపకార వేతనంతో పాటు, ఒకవైపు విమాన ఖర్చులు అందనున్నాయి. 2023 ఫాల్, 2024 స్ప్రింగ్ సీజన్ లకు కలిపి మొత్తం 6 వేలకుపైగా దరఖాస్తులు వచ్చాయి. ఆయా విద్యార్థుల ధ్రువీకరణ పత్రాల పరిశీలన కూడా పూర్తయింది. సీజన్‌కు 150 మంది చొప్పున రెండు సీజన్లకు 300 మందిని ఎంపిక చేయాల్సి ఉంటుంది. అయితే, ఏడాదిన్నరగా ఈ పథకం పలు కారణాలతో నిలిచిపోవటంతో కొందరు దరఖాస్తుదారులు ఇప్పటికే అప్పులు చేసి విద్య కోసం విదేశాలకు వెళ్లగా, మరికొందరు ఆర్థిక ఇబ్బందులు కారణంగా ఉపకారవేతనం కోసం ఎదురుచూస్తూ ఇక్కడే ఉండిపోయారు. 2024 ఫాల్ సీజన్ కు కూడా దరఖాస్తులు స్వీకరించినా ఇంకా లబ్ధిదారుల ఎంపిక జరగలేదు. తాజాగా బీసీ విదేశీ విద్యపై అధికారులు దృష్టిపెట్టారు. ఏడాదిన్నరగా నిలిచిన ఈ ప్రక్రియను మళ్లీ అమలు చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. రెండు రోజులుగా ఎంపిక జాబితాను ఖారారు చేసేందుకు కమిటీ సమావేశం అయింది. గతంలో దరఖాస్తు చేసిన అభ్యర్థులతో పాటు ప్రత్యేక కోటా కింద వచ్చిన దరఖాస్తులను పరిశీలిస్తున్నారు. త్వరలోనే జాబితాపై ప్రభుత్వం ఆమోదం తీసుకొని లబ్ధిదారుల వివరాలను బీసీ సంక్షేమ శాఖ ప్రకటించనుంది.

# ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు చేపడుతున్న ముందస్తు అడ్మిషన్లపై చర్యలు తీసుకోవాలి

## ఎఐఎస్‌ఎఫ్ రాష్ట్ర కార్యవర్గం తీర్మానం

**హైదరాబాద్, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థలు చేపడుతున్న ముందస్తు అడ్మిషన్ల ప్రక్రియను అరికట్టి.. ఆయా సంస్థలపై చర్యలు తీసుకోవాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఎఐఎస్‌ఎఫ్) తెలంగాణ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేశారు. ఇంటర్ బోర్డు నిబంధనలు పాటించకుండా అక్రమ అడ్మిషన్లు చేపడుతున్న ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థలపై కేసులు నమోదు చేసి జైలుకు పంపాలని రాష్ట్ర అధ్యక్షులు కసిరెడ్డి మణికంఠరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ డిమాండ్ చేశారు. నిబంధనలు పాటించని విద్యా సంస్థలపై ప్రత్యక్ష ఆందోళనలు చేపడుతామని స్పష్టం చేశారు. ఏఐఎస్‌ఎఫ్ తెలంగాణ రాష్ట్ర సమితి సమావేశాలు మంగళవారం హిమాయత్ నగర్‌లోని సత్య నారాయణరెడ్డి భవన్‌లో జరగగా.. ఈ సందర్భంగా సంఘం నేతలు మీడియాతో మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు ఎటువంటి ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా ముందస్తు అడ్మిషన్లు చేపడుతున్నాయని మణికంఠరెడ్డి, లక్ష్మణ్ మండిపడ్డారు. రాష్ట్ర వ్యాప్తంగా 1500 ప్రైవేట్, కార్పొరేట్ జూనియర్ కళాశాలలు ఉన్నాయని.. దాదాపు ప్రతి సంవత్సరం 4 నుండి 5 లక్షల మంది విద్యార్థులు ఇంటర్ కళాశాలలో చేరుతున్నారని తెలిపారు. 500 పైచిలుకు ఉన్న కార్పోరేట్ కళాశాలలు మొత్తం విద్యార్థులను తమ కళాశాలలో చేర్చుకోవడానికి ముందస్తు అడ్మిషన్లు చేపడుతున్నాయని.. రాష్ట్ర వ్యాప్తంగా ఏజెంట్లను, పీఆర్వోలను, నిరుద్యోగ యువతను పెట్టుకొని, వివిధ ఆకర్షణీయమైన ప్రకటనలతో, రాయితీల పేరుతో, ముందస్తు అడ్మిషన్లు చేస్తున్నారని తెలిపారు. ఇంతజరుగుతున్నా ఇంటర్ విద్యాశాఖ అధికారులు చోద్యం చూస్తున్నారని.. కనీసం వారిని నివారించే ప్రయత్నం కూడా చేయడం లేదని మండిపడ్డారు. ఇంటర్ బోర్డు నిబంధనలు పాటించకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న కార్పోరేట్ విద్యాసంస్థల గుర్తింపు రద్దు చేసి.. వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి జైలుకి పంపాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇంటర్ బోర్డు చర్యలు తీసుకోకపోతే.. తామే ఆయా విద్యాసంస్థలపై ప్రత్యక్ష ఆందోళనలు చేపడుతామని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఫీజుల నియంత్రణ చట్టాన్ని పటిష్టంగా అమలు చేసి, విద్యా వ్యాపారాన్ని అడ్డుకొని విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ప్రైవేట్ ఇంజనీరింగ్ కళాశాలలు డొనేషన్ల పేరుతో లక్షల రూపాయలు వసూలు చేస్తున్నారు.. వాటిని అడ్డుకొని ఉన్నత విద్యామండలి "బి" కేటగిరి సీట్లను కౌన్సెలింగ్ ప్రక్రియ ద్వారా భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.

# ఎపి ఫైబర్‌నెట్ కొత్త ఎండిగా ప్రవీణ్ ఆదిత్య



విజయవాడ,ఫిబ్రవరి25,ప్రభాతవార్తప్రతినిధి: ఎపి ఫైబర్‌నెట్ నూతన ఎండీగా ప్రవీణ్ ఆదిత్య నియమితులయ్యారు. ఈమేరకు ఏపీ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఫైబర్‌నెట్ పరిధిలో అధికార యంత్రాంగం పనితీరుపై ఫైబర్ నెట్ మాజీ ఛైర్మన్ జీవీ రెడ్డి బాధ్యతల్లో ఉండగానే మీడియా సమావేశంలో పలు కీలకంశాలపై ప్రకటనచేశారు. ముగ్గురు అధికారులను బదిలీ చేస్తున్నామని వెల్లడించారు. దాంతో ప్రభుత్వం ఆయన ప్రకటన విషయంలో విచారణకు ఆదేశించింది. అదే సందర్భంలో ఇటువంటి అంశాలు, ప్రకటనలు ప్రభుత్వం దృష్టిలో పెట్టాలని సిఎం చంద్రబాబు జీవి రెడ్డికి సూచించారు. ఈ క్రమంలో సోమవారం ఫైబర్ నెట్ ఛైర్మన్ పదవికి జీవి రెడ్డి రాజీనామా చేశారు. ఆయన రాజీనామాను ప్రభుత్వం వెంటనే ఆమోదించింది. ఆ తర్వాత ఫైబర్ నెట్ ఎండీ దినేష్‌కుమార్‌ను సాధారణ పరిపాలనా విభాగానికి బదిలీ చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. తాజాగా కొత్త ఎండీగా ప్రవీణ్ ఆదిత్యను నియమించింది.

# మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలి

## దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న జర్నలిస్టుల సమస్యలను పరిష్కారించాలి

## ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ లేఖ

హైదరాబాద్, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త: రాష్ట్రంలో దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న జర్నలిస్టుల సమస్యలను పరిష్కారించాలని సీపీఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మంగళవారం లేఖ రాశారు. రాష్ట్ర ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ ప్రజాసమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న జర్నలిస్టుల సమస్యలు దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్నాయని లేఖలో పేర్కొన్నారు. చాలీచాలని వేతనాలతో జీవితాలను అనుభవిస్తున్న జర్నలిస్టులను ప్రభుత్వం ఆదుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అనేక ఉద్యమాల్లో పాత్రికేయుల పాత్ర మరువలేనిదని.. గత పదేండ్లుగా వివిధ కారణాలతో దాదాపు 500 మందికి పైగా జర్నలిస్టులు మరణించారని లేఖలో జాన్ వెస్లీ గుర్తు చేశారు. వెంటనే జర్నలిస్టులకు ఇండ్లస్థలాలు వచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రతి రెండేండ్లకోసారి ఇవ్వాల్సిన అక్రిడిటేషన్లను రెండేళ్లు దాటి 5నెలలు గడుస్తున్నప్పటికీ ఇప్పటికీ ఇవ్వలేదన్నారు. అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్ కార్డులు వెంటనే మంజూరు చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బిల్లులు చెల్లించకపోవడంతో, నిమ్స్‌లో తప్ప ప్రయివేటు, కార్పొరేట్ ఆస్పత్రులు ఈజేహెచ్‌ఎస్ కార్డులద్వారా సేవలు అందించడంలేదని గుర్తు చేశారు. నిమ్స్‌లో కూడా మందులు బయట నుంచి తెచ్చుకోవాల్సి వస్తుందని, ప్రభుత్వ ఉద్యోగుల తరహాలో ఆరోగ్య పథకాన్ని ప్రవేశపెట్టాలని.. వెల్ నెస్ సెంటర్లను బలోపేతం చేయాలన్నారు. మహిళా జర్నలిస్టుల సంఖ్య పెరుగుతుందని.. పత్రికా, ఎలక్ట్రానిక్, ఇతర సంస్థల్లో వారికి తగు సదుపాయాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని జాన్ వెస్లీ లేఖలో కోరారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం లైంగిక వేధింపుల నిరోధక కమిటీలు తప్పనిసరిగా ఏర్పాటు చెయ్యాలన్నారు. జర్నలిస్టులకు తగిన ఉద్యోగ భద్రత లేదని.. చాలీచాలని వేతనాలతో కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నాయన్నారు. మండల, జోన్ విలేకర్ల పరిస్థితి మరీ దారుణంగా ఉందని.. ఎక్కడా వేజ్ బోర్డు అమలుకావడం లేదదన్నారు. జస్టిస్ గురుభక్షి మతీజియా కమిటీ చేసిన సిఫారసుల మేరకు ఒక ఐఏఎస్ అధికారిని నియమించి అమలు చేసేలా చూడాలన్నారు. జర్నలిస్టులపై భౌతిక దాడులు జరుగుతున్నాయని.. ఉద్యోగుల తరహాలో.. జర్నలిస్టులకు ప్రత్యేక రక్షణ చట్టం తేవాలని ముఖ్యమంత్రికి రాసిన లేఖలో జాన్ వెస్లీ కోరారు. రాష్ట్రంలోని మీడియాలో నెలకొన్న పరిస్థితులను సమగ్రంగా అధ్యయనం చేయడానికి సీనియర్ ఉన్నతాధికారులు, మేధావులు, జర్నలిస్టులతో మీడియా కమిషన్ వేసి సమస్యలను గుర్తించాలని.. వారి సిఫారసు మేరకు అభివృద్ధి, సంక్షేమ చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి రాసిన లేఖలో జాన్ వెస్లీ కోరారు.

# అవి ఎమోషనల్‌గా మాట్లాడినవే తప్ప ద్వేషంతో కాదు : జగ్గారెడ్డి

హైదరబాద్,ఫిబ్రవరి25,ప్రభాతవార్త: రెడ్డి సామాజిక వర్గంపైఇతర కులాలకు చెందిన కొందరు నేతలు చేసిన వ్యాఖ్యలను మన తోటి సోదరులు చేసిన వ్యాఖ్యలుగానే భావించాలని, కేవలం ఎమోషనల్‌గా మాట్లాడినవే కానీ ద్వేషంతోకాదని కాంగ్రెస్ వర్కింగ్ ప్రసిడెంట్ జగ్గారెడ్డి హితవు పలికారు. కాంగ్రెస్ పార్టీలో అగ్రస్థానంలో ఉన్న రెడ్డి సామాజిక వర్గ నేతలపై సికింద్రాబాద్ మాజీ ఎంపీ, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ అంజన్ కుమార్ యాదవ్ చేసిన సంచలన వ్యాఖ్యలపై మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి స్పందించారు.

మంగళవారం హైదరాబాద్‌లో జగ్గారెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలోని ఇతర కులాలకు చెందిన నాయకులు.రెడ్డి సామాజిక వర్గంపై చేసిన విమర్శల్ని తప్పుగా తీసుకోకండని సూచించారు. కాంగ్రెస్ పార్టీలో నాయకులకు స్వేచ్ఛ ఎక్కువ అన్నారు.రెడ్డి సామాజిక వర్గం అన్ని కులాలు, మతాలకు సంబంధించిన వాళ్ళతో సఖ్యంగా, స్నేహంగా కలిసి మెలిసి జీవనం సాగించే సామాజిక వర్గమని జగ్గారెడ్డి ఈ సందర్భంగా అభివర్ణించారు. ఎటువంటి కష్టం కానీ,సమస్య కానీ వచ్చినా వారిని కలిసి.. వారి కష్టాలు, సమస్యలు తీర్చడమే రెడ్డి సామాజిక వర్గం లక్షణమని ఆయన పేర్కొన్నారు.అందుకే ఇన్ని సంవత్సరాలుగా ఆ సామాజిక వర్గంపై ప్రజలు ఇంత ప్రేమ, ఆప్యాయతను చూపిస్తున్నారని వివరించారు. కొంతమంది చేసిన వ్యాఖ్యలకు బాధపడి, వారిని తప్పుగా అర్థం చేసుకొని కాంగ్రెస్ పార్టీ పట్ల వ్యతిరేక భావన కలిగి ఉండవలసిన అవసరం లేదని జగ్గారెడ్డి ఈ సందర్భంగా అభిప్రాయపడ్డారు.

# వన్ నేషన్ వన్ ఎలక్షన్‌పై జెపిసి రెండో సమీక్ష



న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25: కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన వన్‌నేషన్ వన్ ఎలక్షన్‌పై నిర్దేశించిన రాజ్యాంగసవరణలు జాయింట్ పార్లమెంటరీ కమిటీకి నివేదించిన సంగతి తెలిసిందే. తొలివిడతగా జెపిసి గతనెల 8వ తేదీ సమావేశం అయిన తర్వాత రెండో విడతగా కూడా సమావేశం మంగళవారం నిర్వహించింది. జెపిసి ఛైర్‌పర్సన్ జెపి చౌదరి అధ్యక్షతన బిల్లులపైసమీక్ష నిర్వహించారు. ముందుగా జస్టిస్ అవస్థి ఈ వన్‌నేషన్ వన్ ఎలక్షన్‌పై తన పూర్తి నివేదికను డిజిటల్‌రూపంలో అందించారు. ఆ తర్వాత భారత మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ యుయులలిత్‌కూడా తన నివేదికను అందించారు. సమావేశం తర్వాత చౌదరి మాట్లాడుతూ సభ్యులందరూ సానుకూల దృక్పథంతో ఉన్నారని అందరూ తమతమ అభిప్రాయాలు వ్యక్తంచేసారని తెలిపారు. మేమంతా ఒక టీమ్‌వర్క్‌తో పనిచేస్తున్నామని సభ్యులకు ఈసందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. జాతీయ శ్రేయస్సు దృష్ట్యా ఈబిల్లుపైచర్చించి ఏకాభిప్రాయానికి వస్తామన్నారు. సభ్యులు లేవనెత్తిన సందేహాలను కూడా నివృత్తిచేస్తున్నామన్నారు. లోక్‌సభ, అసెంబ్లీలకు ఏకకాలంలో ఎన్నికలు నిర్వహించడం ద్వారా ప్రభుత్వ వనరులు ఆదా కావడం, రాబడి పొదుపు, రవాణా వ్యయం తగ్గడంతోపాటు పాలనా కాలం కూడా ఏకీకరణ జరుగుతుందని కమిటీ ఛైర్మన్ చెప్పారు. అయితే ఈ బిల్లును కాంగ్రెస్, తృణమూల్‌కాంగ్రెస్, డిఎంకె వంటి పార్టీలు ఈ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. ఈ బిల్లుపై ఏర్పాటుచేసిన ఉన్నతస్థాయి కమిటీ మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్‌కోవింద్ అధ్యక్షతన సమీక్షలునిర్వహించిన నివేదికను అందచేసింది. ఈ నివేదికలు, సిఫారసులను కేంద్ర కేబినెట్ గత ఏడాది సెప్టెంబరు 18వ తేదీనే ఆమోదించింది.

# ఎస్‌ఎల్‌బిసి సొరంగ ప్రమాదంపై జ్యుడీషియల్ కమిషన్ ఏర్పాటు చేయాలి

## మాజీ మంత్రి కెటిఆర్ డిమాండ్

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి 25: ఎస్‌ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాదంపై రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం జ్యూడిషియల్ కమిషన్ ఏర్పాటు చేయాలని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. ఓ వైపు సహాయక చర్యలు మరింత వేగంగా కొనసాగిస్తూనే.. జరిగిన ప్రమాదానికి బాధ్యులైన వారిపై విచారణ జరిపించాలన్నారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలోని ప్రాజెక్టుల్లో వరుస ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. తాజాగా జరిగిన ఎస్‌ఎల్‌బిసి సొరంగం ప్రమాదం కారణంగా ప్రభుత్వానికి వందల కోట్ల రూపాయల ఆర్థిక నష్టం వాటిల్లిందని తెలిపారు. ఈ ప్రమాదాలపై హైకోర్టు న్యాయమూర్తి ఆధ్వర్యంలో న్యాయ కమిషన్‌ను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

కాళేశ్వరంలో భాగమైన బ్యారేజ్‌లో ఒక పిల్లర్‌కి పర్రె పడితే.. కాళేశ్వరం కూలిపోతుందని, లక్షల కోట్ల నష్టం వాటిల్లిందని అన్నారు.

మరి సుంకిశాల రిటర్నింగ్ వాల్ కూలిపోతే, ఖమ్మంలో పెద్ద వాగు బ్రిడ్జి కూలిపోతే, ఎస్‌ఎల్‌బిసి టన్నెల్ కూలిపోతే ప్రభుత్వం ఎలాంటి దర్యాప్తు చేయలేదని.. బాధ్యులపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.గతంలో ఇదే కాంగ్రెస్ పార్టీ నేతలు, ముఖ్యమంత్రి సహా, అనేక అంశాలపై న్యాయ కమిషన్ల ఏర్పాటు కోసం డిమాండ్ చేశారని. రాష్ట్రంలో వారు అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా అనేక న్యాయ కమీషన్లు ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. తాజా ప్రమాదాలపై న్యాయ కమిషన్‌ను వెంటనే ఏర్పాటు చేయాలని మేము మా పార్టీ తరపున ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ సహాయంతో.. ఆర్మీ, ఇతర సంస్థల సహాయంతో ఎస్‌ఎల్‌బీసీ టన్నెల్‌లో చిక్కుకున్న వారిని వెంటనే వెనక్కి తీసుకువచ్చేలా ప్రభుత్వం మరింతగా కృషి చేయాలని కోరారు. సొరంగ ప్రమాదం జరిగి నాలుగు రోజులు గడిచినా నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిలు చెప్పిందే చెబుతున్నారని విమర్శించారు. ఎనిమిది మంది తప్పిపోగా.. యంత్రాలకు 300 కోట్ల నష్టం వాటిల్లిందని అన్నారు.అసలు ప్రభుత్వం టన్నెల్ పనులు పునఃప్రారంభించే ముందు ఎలాంటి సాంకేతిక అధ్యయనం చేయకపోవడమే ఈ ఘటనకు కారణమని కేటీఆర్ స్పష్టం చేశారు. అందుకే సొరంగం ప్రమాదంపై విచారణ జరిపాలని, బాధిత కుటుంబాలకు ప్రభుత్వం న్యాయం చేయాలని కోరుతున్నామని కేటీఆర్ తెలిపారు.

# సిబిఎస్‌ఇలో టెన్త్ విద్యార్థులకు రెండుసార్లు బోర్డు ఎగ్జామ్స్

## 2025-26 నుంచి అమలుచేసే యోచనలో బోర్డు

హైదరాబాద్, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త: సెంట్రల్ బోర్డు ఆఫ్ సెకండరీ ఎడ్యు కేషన్(సీబీఎస్‌ఈ) ఇకపై టెన్త్ విద్యార్థులకు రెండుసార్లు బోర్డు ఎగ్జామ్స్ నిర్వహించాలని భావిస్తోంది. ఇందుకు సంబంధించి నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ(ఎన్‌ఈపీ)-2020లో ప్రతిపాదించింది. ఈ ప్రతిపాదనలపై విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల అభిప్రాయాలను తీసుకోవాలని బోర్డు భావిస్తోంది. అందులో భాగంగా బోర్డు ప్రతిపాదనలను తమ అధికారిక వెబ్‌సైట్‌లో పొందుపరిచి వాటిపై మార్చి 9 లోగా తమ అభిప్రాయాలను చెప్పాలని సీబీఎస్‌ఈ బోర్డు కోరింది. డ్రాఫ్ట్ పాలసీపై అభిప్రాయాలను చెబితే .. అభిప్రాయాల మేరకు బోర్డు నిర్ణయం తీసుకోనున్నట్టు పేర్కొంది. కొత్త విధానాన్ని 2025-26 విద్యా సంవత్సరం నుంచి అమలు చేయాలనే ఆలోచనలో సీబీఎస్‌ఈ బోర్డు ఉంది. విద్యార్థులకు వారి అవకాశాలను మెరుగు పరుచుకోవాలని ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకుంటున్నట్టు బోర్డు తమ ప్రతిపాదనలోలన పేర్కొంది.

ఇప్పటికే కేంద్ర విద్యా శాఖ మంత్రి ఒకసారి ఇదే అంశంపై సమావేశం ఏర్పాటు చేసినట్టు అధికారులు ప్రకటించారు. ఇప్పుడు విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు తమ అభిప్రాయాలను తెలుసుకొని కొత్త విధానాన్ని అమలు చేయాలని బోర్డు భావిస్తోంది.

# బడా కంపెనీల్లో ఉద్యోగం పేరిట నిరుద్యోగులకు టోకరా

## సైబర్ క్రైం పోలీసులకు చిక్కిన కేటుగాడు

హైదరాబాద్, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త: బడా కంపెనీల్లో మంచి వేతనంతో కూడిన ఉద్యోగాలు ఇప్పిస్తానని నమ్మించి నిరుద్యోగులకు టోకరా వేస్తున్న ఓ కేటుగాడిని సైబర్ క్రైం పోలీసులు అరెస్టు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను సైబర్ క్రైం డిసిపి ధార కవిత మంగళవారం మీడియాకు వెల్లడించారు. ఉత్తరప్రదేశ్‌కు చెందిన ధర్మేందర్ అలియాస్ రోహన్ (30) ఓ చీటర్. ఇతను దేశ వ్యాప్తంగా పెద్ద సంఖ్యలో నిరుద్యోగులను మంచి కంపెనీల్లో ఉన్నత వేతనంతో కూడిన ఉద్యోగాలు ఇప్పిస్తా నని నమ్మించి లక్షలాది రూపాయలు తీసుకుని మోసం చేశాడు.

ఇతను సోషల్ మీడియాతో పాటు వెబ్‌సైట్‌లో చేసే ప్రచారాన్ని నమ్మిన హైదరాబాద్‌కు చెందిన ఓ ని రుద్యోగి 15 లక్షల 88 వేల 347 రూపాయలను పలు దఫాలు బ్యాంకు ఖాతాల ద్వారా ఇచ్చుకున్నాడు. దుబాయ్‌లో మంచి కంపెనీలో ఉద్యోగం కోసం బాధితుడు ఈ డబ్బులను ఇవ్వగా రోహన్ ఈ డబ్బులను తీసుకుని మోసం చేశాడు. దీంతో బాధితుడు గత ఏడాది నవంబర్‌లో సైబర్ క్రైం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీనిపై కేసు నమోదు చేసిన పోలీసులు విచారణ చేయగా రోహన్ బాగోతం వెలుగు చూసింది. నిందితుడిని యుపిలోని అతని స్వగ్రామంలో అరెస్టు చేసి మంగళవారం హైదరాబాద్‌కు తరలించి ఇక్కడి కోర్టులో హాజరు పరిచి రిమాండుకు తరలించారు.

కాగా నిందితుడి వద్ద మూడు సెల్‌ఫోన్లతో పాటు మూడు లాప్‌టాప్‌లు జప్తుచేశారు. ఈ తరహా మోసాల పట్ల నిరుద్యోగులు జాగ్రత్తగా వుండాలని డిసిపి కోరారు.

# ఆ ఇంట్లో దోపిడీ ఇంటిదొంగల పనే!

## కొడుకు, కోడలే సూత్రధారులు

## 24 గంటల్లో 70 తులాల బంగారం లక్ష 50వేల నగదు స్వాధీనం

## అయిదుగురిపై పోలీసులు కేసు నమోదు

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త: కరీంనగర్ జిల్లా హుజు రాబాద్ నియోజకవర్గకేంద్రంలో ఆదివారం అర్ధరాత్రి ప్రతాప వాడలో దొంగలు ఇంట్లోకి చొరబడి 70 తులాల బంగారం, 7 లక్షల నగదు దోచుకెళ్లిన సంఘటన భయకంపితులను చేసింది. హుజురాబాద్ ఎసిపి సిహెచ్ శ్రీనివాస్‌జీ, సర్కిల్ ఇన్‌స్పెక్టర్ జి తిరు మల్‌గౌడ్, పోలీసు బృందం జాగిలాలు ఇచ్చిన క్లూతో 24 గంటల వ్యవధిలోనే దోపిడీని ఛేదించారు. అయితే దొంగతనానికి పాల్పడిన వారు కొడుకు,కోడలు మరో ముగ్గురు బయటి వారు. ఘటన వివరాలిలా ఉన్నాయి. మంగళవారం సాయంత్రం హుజురాబాద్ పోలీస్ స్టేషన్ ఎసిపి శ్రీనివాస్‌జీ నిందితులను హాజరు పర్చారు. ఎసిపి శ్రీనివాస్‌జీ మాట్లాడుతూ రాఘవరెడ్డి-వినోద దంపతుల కొడుకు నాగరాజు, ఆయన భార్య శాలిని. కాగా అమెరికా నుండి నాగరాజు సోదరి వారం రోజుల క్రితమే వచ్చింది. సోదరి ఒంటిపై బంగారం, తల్లిదండ్రుల వద్ద ఉన్న బంగారం, నగదుపై కొడుకు, కోడలు కన్నుపడింది. వారు మరో ముగ్గురు బయటి వ్యక్తులను మాట్లా డుకుని, ఆదివారంరాత్రి ఇంట్లోకి చొరబడి తల్లిదండ్రిపై దాడిచేసి దోచుకున్నట్లు పోలీసుల విచారణలో వెల్లడైనట్లు ఎసిపి శ్రీనివాస్‌జీ తెలిపారు.

రాఘవరెడ్డి పెద్ద కుమారుడు నాగరాజు, ఆయన భార్య శాలిని కలిసి వరంగల్ జిల్లా మల్కాపూర్‌కు చెందిన సమీర్‌ని ఈ దొంగతనం చేయాలని అడిగారు. సమీర్ స్నేహితు లైన మున్నా, కృష్ణలను కలుపుకుని సుఫారీ ఒప్పందం మాట్లాడుకున్నారు. ఆదివారం రాత్రి 10గంటల ప్రాంతంలో నాగరాజు ఉండే ఇంటిపైకి నల్గొండ వ్యక్తులు చేరుకున్నారు. నాగరాజు తన ఫోన్ స్విచ్ ఆఫ్ చేసి ఇంట్లో పడుకున్నాడు. రాఘవరెడ్డి ఇంట్లో నుంచి ఎవరైనా బయటకు వస్తే.. దాడి కి పాల్పడవచ్చని, నిందితులు పన్నాగం పొందినట్టు పోలీసులు వివరించారు. నిందితులు ఊహించినట్లుగానే రాఘవరెడ్డి ఇంట్లో నుండి ఆయన భార్య వినోద మోటర్ ఆఫ్ చేయడానికి తలుపు తీసి బయటకు వచ్చింది. అక్కడే మాటు వేసి ఉన్న ముగ్గురు దుండగులు ఆమెపై దాడి చేసి, ఆమె నోట్లో చీర కొంగు నొక్కి ఇంట్లోకి చొరబడ్డారు. రాఘవరెడ్డితో పాటు భార్య వినోద, వారి కూతురు మానసలపై ఒక్కసారిగా దాడిచేసి, కత్తులతో వారిని భయభ్రాంతులకు గురి చేయడంతో, భయపడిన రాఘవరెడ్డి, వారి వద్ద బీరువాలో ఉన్న 70తులాల బంగారంతో పాటు లక్ష 50వేల రూపా యల నగదు పట్టుకుని, వారు ఇంటి నుండి పారిపోయినట్లు హుజు రాబాద్ ఎసిపి శ్రీనివాస్‌జీ విలేకరుల సమావేశంలో వెల్లడించారు. ఈ దోపిడి సంఘటనలో ఎసిపి శ్రీనివాస్‌జీ, తిరుమల్ గౌడ్‌లు డాగ్ స్కాడ్, క్లూస్‌టీం సహకారంతో మూడు టీంలుగా విడి పోయి, గాలింపు చర్యలు చేపట్టారు. చివరికి రాఘవరెడ్డి కుమారుడు నాగరాజును విచారించగా, ఘాతుకానికి పాల్ప డ్డది.. తానేనని ఒప్పుకున్నాడు. నిందితులను పట్టుకోవడం, వరంగల్ జిల్లాలో భద్రపర్చిన బంగారం, నగదును స్వాధీనం చేసుకోవడంతో పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు. పోలీసుల పనితనాన్ని కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మహంతి అభినందించారు. అరెస్టు అయిన అయిదు గురు నిందితులను కోర్టులో హాజరుపర్చి, రిమాండ్‌కు తరలించారు.



నిందితులను మీడియా ముందు హాజరుపర్చిన దృశ్యం



మంగళవారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతున్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

## ఫోన్ ట్యాపింగ్ కేసు సిబిఐకి ఇస్తే..

# మేమే తేలుస్తాం

## కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి 25: తెలంగాణ రాజకీయాలను కుదిపేసిన ఫోన్ ట్యాపింగ్ కేసును సిబిఐకి అప్పగించాలని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కేసులో నిందితులను బిజెపి ప్రభుత్వం కాపాడుతోందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేస్తున్న ఆరోపణలను ఆయన ఖండించారు. మంగళవారం ఆయన బిజెపి రాష్ట్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. కేసును సిబిఐకి అప్పగిస్తే తామే తేలుస్తామని అన్నారు. సిఎం రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం వద్ద మార్కులు వేయించుకోవడానికి కేంద్ర మంత్రులను,మోడీని తిడుతున్నారని కిషన్‌రెడ్డి అన్నారు. రేవంత్ ప్రభుత్వం మెట్రో నిర్మాణం చేస్తే తామెందుకు అడ్డుకుంటామని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి లేనిపోని ఆరోపణలు చేసి స్థాయిని దిగజార్చుకుంటున్నారని విమర్శించారు. రాజకీయాలకు అతీతంగా కృష్ణా జలాల తరలింపును అడ్డుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. అధికారంలోకి రాకముందు పలు అంశాలపై సిబిఐ దర్యాప్తు చేయాలని డిమాండ్ చేసిన రేవంత్‌రెడ్డి, అధికారంలోకి వచ్చాక మాట మార్చారని కిషన్‌రెడ్డి ఆరోపించారు. బిజెపి నేతలు,బిజెపి రాష్ట్ర కార్యాలయంలో పినిచేసే సిబ్బంది ఫోన్లు కూడా ట్యాప్ చేశారని అన్నారు. సినిమా నటులు,జడ్జీలు,మీడియా ప్రముఖుల ఫోన్లు కూడా వదిలి పెట్టలేదని అన్నారు. కేసును సిబిఐకి అప్పగిస్తే... నిజాలు నిగ్గు తేలుస్తామని మాట్లాడారు.

# త్రిబులార్ నిర్మాణం తాబేటి నడక!

## దక్షిణ భాగం అలైన్‌మెంట్ మార్పుతో అనిశ్చితి

## కన్సల్టెంట్ల నియామక టెండర్లతో కాలయాపన

హైదరాబాద్, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త: తెలంగాణ ప్రభుత్వం రీజినల్ రింగ్‌రోడ్ దక్షిణ భాగంలో మార్పుచేసిన కొత్త అలైన్‌మెంట్ కేంద్రం ఆమోదించకుంటే తామే సొంతంగా పనులు చేపడుతామని ఒకవైపు అంటూనే మరోవైపు కేంద్రం నిర్మించాలని కోరుతూ ద్వంద్వవైఖరీ అనుసరిస్తుండటంతో పనులపురోగతిపై అనిశ్చితి నెలకొంటున్నది.ట్రిపుల్‌ఆర్ ఉత్తర, దక్షి ణ భాగాల నిర్మాణం కోసం గత బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలోనే ప్రాథమికంగా అలైన్‌మెంట్లు రూపొందించారు. వాటి ఆధారంగానే భారత్ మాల పథకం కింద ఉత్తర భాగం పనులను చేపడుతున్న కేంద్ర ప్రభుత్వం, మరోవైపు వికసిత్ భారత్ కార్యక్రమంలో భాగంగా దక్షి ణ భాగం పనులు చేపట్టాలని నిర్ణయించింది.దీనితో దక్షిణభాగం పనులపై రీజినల్ రింగ్‌రోడ్ దక్షిణ భాగం 182.23 కి.మి నిడివితో డిపిఆర్ రూపొందించారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య కుదిరిన ఒప్పందం ప్రకారం ట్రిపుల్‌ఆర్ నిర్మాణ బాధ్యత ఎన్‌హెచ్‌ఏఐదే. భూసేకరణకు రాష్ట్ర ప్రభుత్వం సహకరించడంతోపాటు అందుకయ్యే ఖర్చులో సగం భరించాల్సి ఉంటుంది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అలైన్‌మెంట్‌ను మార్పుచేయడంతో దక్షిణభాగంలో దాని నిడివి 195కి.మి పెరిగింది. దక్షి ణ భాగం అలైన్‌మెంట్‌లో మార్పులు చేయడంతోపాటు ఆ భాగాన్ని తామే నిర్మించనున్నట్టు తెలంగాణ ప్రభుత్వం ప్రకటించింది. ఇప్పుడు దక్షి ణ భాగం పనులను కూడా కేంద్రమే చేపట్టాలని తెలంగాణ పాలకులు అభ్యర్థిస్తున్నారు.ట్రిపుల్ ఆర్ దక్షి ణ భాగాన్ని కూడా కేంద్రమే నిర్మిస్తే అందుకు అవసరమైన డీపీఆర్‌లు, ఇతరత్రా కార్యక్రమాలు ఎన్‌హెచ్‌ఏఐ ఆధ్వర్యంలోనే పూర్తిచేస్తారు. మరోవైపు తెలంగాణ ప్రభుత్వం దక్షిణభాగం డిపిఆర్ రూపకల్పనకు కన్సల్టెంట్లను నియామకం చేసుకోవడానికి టెండర్లను ఆహ్వానిస్తూ అటు కేంద్రప్రభుత్వ ఎన్‌హెచ్‌ఎను కూడా గందరగోళంకు గురిచేస్తున్నారు.

ట్రిపుల్‌ఆర్ రోడ్డును త్వరగా నిర్మించాలని ఓవైపు కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూనే మరోవైపు కన్సల్టెంట్ల నియామకానికి పదేపదే టెండర్లను తెలంగాణ ప్రభుత్వం ఆహ్వానిస్తున్నది. రాష్ట్ర ప్రభుత్వమే చేపట్టాల్సిన ఈ పనులకు కన్సల్టెంట్లను ఎందుకు నియమిస్తున్నదో అర్థం కావడంలేదని జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ (ఎన్‌హెచ్‌ఏఐ) అధికారులు అసహనం

# దుబాయ్‌లో టాలీవుడ్ ప్రొడ్యూసర్ కేదార్ సెలగంశెట్టి మరణం



ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి 25: టాలీవుడ్ ప్రొడ్యూసర్ కేదార్ సెలగంశెట్టి దుబాయ్‌లో మరణించారు. దుబాయ్‌లో జరుగుతున్న ఓ ఈవెంట్‌కు హాజరయ్యేందుకు హైదరబద్ నుంచి దుబాయ్ వెళ్లారు. గతంలో ఆయన రాడిసన్ హోటల్‌లో డ్రగ్ పార్టీలో దొరికారు. దుబాయ్ ఈవెంట్‌కు వెళ్లిన సందర్భంగా ఆయన డ్రగ్స్ వినియోగం వల్లనే చనిపోయి ఉండవచ్చునని కూడా అంటున్నారు.డ్రగ్స్ ఓవర్ డోస్ వల్ల చనిపోయి ఉంటారని అంటున్నారు. అయితే కేదార్ గుండెపోటుతో మరణించినట్లు అధికారులు చెబుతున్నారు. కేదార్ హఠాన్మరణంపై పలువురు సినీ ప్రముఖులు సంతాపం తెలిపారు

## బిజినెస్, కామర్స్, లా, మేనేజ్‌మెంట్

# కోర్సుల్లో కొత్త సిలబస్!

## పలు సూచనలు సిఫారసు చేసిన కమిటీ

హైదరాబాద్, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త: రాష్ట్రంలోని బిజినెస్, కామర్స్, లా, మేనేజ్‌మెంట్ కోర్సులకి సంబంధించిన సిలబస్ మారనుంది. ఈ కోర్సుల్లో ప్రస్తుత మార్కెట్ అవసరాల కోసం కొత్తగా సిలబస్‌ను రూపొందించడం కోసం తెలంగాణ ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ వి బాలకిష్టారెడ్డి నేతృత్వంలో ఏర్పాటు చేసిన కమిటీ పలు ప్రతిపాదనలు చేసింది. వాటిలో ప్రధానంగా అన్ని కోర్సుల్లో కూడా ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్(ఏఐ) ఉండేలాగా ప్రతిపాదించారు. మంగళవారం ఉన్నత విద్యా మండలి కార్యాలయంలో కమిటీ సమావేశం జరిగింది. సమావేశంలో పాల్గొన్న వివిధ రంగాల ప్రొఫెసర్లు తమ అభిప్రాయాలను చెప్పారు. అనంతరం కొన్ని ప్రతిపాదలను రూపొందించారు. వ్యాపారం, వాణిజ్యం, న్యాయం, మేనేజ్‌మెంట్ వంటి కీలక విభాగాల్లో ఉన్నత విద్యా ప్రోగ్రామ్‌లను ఆధునీకరించి, ఆధునిక పరిశ్రమ అవసరాలు, గ్లోబల్ ప్రమాణాలతో వివిధ స్టేక్‌హోల్డర్ల అవసరాలకు అనుగుణంగా రూపొందించేందుకు కమిటీ పలు ప్రతిపాదనలు చేసింది. విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఉద్యోగదాతల అవసరాలను దృష్టిలో ఉంచుకొని వారికి తగిన నైపుణ్యాలు, సామర్థ్యాలను అందించడమే లక్ష్యంగా కొత్త సిబలస్‌ను రూపొందించడానికి ప్రతిపాదనలు చేసింది. కమిటీ ప్రస్తుత సిలబస్‌ను విశ్లేషించి, మెరుగుపరచాల్సిన అంశాలను గుర్తించి, విద్యా మరియు ఉద్యోగ ప్రపంచంలో మారుతున్న పరిణామాలకు అనుగుణంగా ఉండేలా సిలబస్‌ను నవీకరించేందుకు సిఫారసులు ప్రతిపాదించింది. ఉద్యోగ ప్రపంచంలో మారుతున్న అవసరాలను తీర్చడానికి ఎంతగానో సహాయపడుతుందని ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ బాలకిష్టారెడ్డి అన్నారు. సంప్రదాయ విద్య, ఆధునిక వృత్తిపరమైన అవసరాల మధ్య గల అంతరాన్ని తగ్గించడంలో కీలక పాత్ర పోషిస్తుందన్నారు. అండర్‌గ్రాడ్యుయేట్ మరియు పోస్ట్‌గ్రాడ్యుయేట్ పాఠ్యక్రమాల మధ్య సమన్వయం చేసుకోవాలని సూచించింది. అండర్‌గ్రాడ్యుయేట్ మరియు పోస్ట్‌గ్రాడ్యుయేట్ పాఠ్యక్రమాల మధ్య సరిపోని అంశాలను తొలగించాలని కమిటి సూచించింది. డిస్టెన్స్ మరియు ఆన్‌లైన్ కోర్సుల మధ్య తేడాలు తొలగించి.. విద్యార్థులకు అందుబాటులో ఉన్న అన్ని విద్యా రూపాలను సమానంగా చేయాలని ప్రతిపాదించింది. విద్యార్థులు విభిన్న దశల్లో కోర్సులను చేరుకోగలిగేలా, లేటరల్ ఎంట్రీ కోసం మార్గాలు కల్పించాలని సూచించబడింది.

టెక్నాలజీ (ఏఐ) మరియు నైపుణ్య ఆధారిత మాడ్యూల్స్‌ను చేర్చడం, తద్వారా విద్యార్థుల ఉద్యోగ అవకాశాలను పెంచాలని సూచించింది. 3 సంవత్సరాల అండర్‌గ్రాడ్యుయేట్ కోర్సులలో భాషా పత్రాలను కొనసాగిం చాలని సూచించింది. కొత్త ట్రెండ్స్‌పై విద్యార్థుల నైపుణ్యాలు పెంచే సమ్మర్ వర్క్‌షాప్‌లు నిర్వహించాలని పేర్కొంది. పట్టణ, గ్రామీణ ప్రాంతాల మధ్య విద్యా గ్యాప్‌ను తగ్గించడానికి టెక్నాలజీని ఉపయోగించాలని సూచించింది.

## తండ్రీకొడుకుల సజీవదహనం కేసులో

# కాంగ్రెస్ మాజీ ఎంపి సజ్జన్‌కుమార్‌కు జీవితఖైదు



న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25: తండ్రీకొడుకులను సజీవదహనంచేసిన కేసులు కాంగ్రెస్‌పార్టీ మాజీ ఎంపి సజ్జన్‌కమార్‌కు జీవితఖైదు శిక్షపడింది. ఢిల్లీలోని రౌస్ అవెన్యూకోర్టు ఆయనకు జీవితఖైదు విధిస్తూతీర్పు వెలువరించింది. రౌస్ అవెన్యుకోర్టుప్రత్యేక న్యాయమూర్తి కావేరి బవేజా సజ్జన్‌కుమార్‌కు జీవితఖైదు విదిస్తున్నట్లుప్రకటించారు. 1984 నాటి సిక్కు వ్యతిరేక అల్లర్లకు సంబంధించిన ఒకకేసులో సజ్జన్‌కుమార్ ఇప్పటికే జీవితఖైదు శిక్ష అనుభవిస్తున్నారు. అదే అల్లర్లసందర్భంగా 1984 నవంబరు ఒకటవ తేదీ ఢిల్లీలోని సరస్వతినగర్‌లోని సిక్కుమతస్తులైన తండ్రీకొడుకులు ఇద్దరినీ తగులబెట్టారు. ఈకేసులో కూడా నిందితుడిగా ఉన్న సజ్జన్‌కుమార్‌ను రౌస్ అవెన్యూకోర్టు ఈనెల 12న దోషిగా తేల్చింది. బుధవారం శిక్ష ఖరారుచేస్తూ తీర్పు వెలువరించింది. 1984 అక్టోబరు 31న అప్పటి ప్రధానిఇందిరాగాంధీ హత్యకు గురయ్యారు. అందుకు ప్రతీకారంగా సిక్కుల ఊచకోత జరిగింది. ఈ సందర్భంగా నవంబరు ఒకటిన ఢిల్లీలో తండ్రీకొడుకులైన జశ్వంత్‌సింగ్, తరుణ్‌దీప్‌సింగ్ ఇంటిపై పలువురుమూకదాడి నిర్వహించి ఇంటిని లూటీచేసారు. ఆపైఇంటికి నిప్పుపెట్టారు. ఈఘటనలో ఇంట్లో ఉన్న తండ్రీకొడుకులు సజీవదహనం అయ్యారు. జస్వంత్‌సింగ్ భార్య ఫిర్యాదుమేరకు ఘటనపై కేసునమోదయింది. జస్వంత్ ఇంటిపై దారుణానికి పాల్పడిన అల్లరిమూకలో సజ్జన్‌కుమార్‌కేవలం ఒకసభ్యుడుగా మాత్రమేలేడని ఆమూకకు ఆతడు నాయకత్వం వహించాడని తీర్పు సందర్భంగా జస్టిస్ కావేరి బవేజా వ్యాఖ్యానించారు. ఆతడుచేసిన నేరానికి గరిష్టశిక్ష అయిన మరణ దండన అయినా విదించాలని కానీ తీహార్‌జైలులో ఆతని సత్‌ప్రవర్తనను పరిగణనలోనికి తీసుకుని కనిష్టశిక్షఅయిన జీవితఖైదు విధిస్తున్నట్లు వెల్లడించారు.

# 'మ్యాడ్ స్క్వేర్' టీజర్ లాంచ్

బ్లాక్ బస్టర్ చిత్రం మ్యాడ్‌కి సీక్వెల్‌గా మ్యాడ్ స్క్వేర్‌ను ప్రకటించినప్పటి నుండి, సినీ ప్రియులంతా ఈ సినిమా కోసం ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఇప్పటికే విడుదలైన లడ్డు గానీ పెళ్లి, స్వాతి రెడ్డి పాటలు ఆకట్టుకోవడంతో సినిమాపై అంచనాలు రెట్టింపు అయ్యాయి. ఇప్పుడు ఆ అంచనాలను మరో స్థాయికి తీసుకెళ్లేలా మ్యాడ్ స్క్వేర్ నుంచి టీజర్ విడుదలైంది. అందరూ ఎంతగానో ఎదురుచూస్తున్న మ్యాడ్ స్క్వేర్ టీజర్ విడుదలైంది. విడుదలైన నిమిషాల్లోనే ఈ టీజర్ సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. ఈ వేసవికి మ్యాడ్ స్క్వేర్, ప్రేక్షకులకు మరిచిపోలేని వినోదాన్ని పంచనుందని టీజర్‌తో స్పష్టమైంది. మ్యాడ్ సినిమాలో తనదైన ప్రత్యేక శైలి హాస్య సన్నివేశాలు, ఆకర్షణీయమైన కథనంతో ఎంతో పేరు తెచ్చుకున్న దర్శకుడు కళ్యాణ్ శంకర్, ఈ సీక్వెల్ తో మరోసారి నవ్వుల విందుని అందించబోతున్నారు. మొదటి భాగంలో తమ అల్లరితో నవ్వులు పూయించిన నార్నే నితిన్, సంగీత్ శోభన్, రామ్ నితిన్ మరియు విష్ణు ఓఐ (లడ్డు).. మ్యాడ్ స్క్వేర్‌లో అంతకుమించిన అల్లరి చేయబోతున్నారు. టీజర్‌లో వారి అల్లరి, పంచ్ డైలాగ్‌లు కడుపుబ్బా నవ్విస్తున్నాయి. మ్యాడ్ స్క్వేర్ చిత్రానికి సంగీత సంచలనం భీమ్స్ సిసిరోలియో సంగీతం అందిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన రెండు పాటలు చార్ట్‌బస్టర్‌లుగా నిలిచాయి. ప్రముఖ ఛాయగ్రాహకుడు శామ్‌దత్ కెమెరా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. జాతీయ అవార్డు గ్రహీత నవీన్ నూలి ఎడిటర్‌గా వ్యవహరిస్తున్నారు. మ్యాడ్ స్క్వేర్‌ను సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్, శ్రీకరస్టూడియోస్ పతాకాలపై హారిక సూర్యదేవర, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు. సూర్యదేవర నాగవంశీ సమర్పకులుగా వ్యవహరిస్తున్నారు. ప్రేక్షకులు ఊహించిన దానికంటే ఎక్కువ వినోదాన్ని, ఎక్కువ మ్యాడ్ నెస్ ను మ్యాడ్ స్క్వేర్‌లో చూడబోతున్నారని చిత్ర బృందం తెలిపింది. 2025, మార్చి 29న ప్రపంచ వ్యాప్తంగా భారీస్థాయిలో ఈ చిత్రం విడుదల కానుంది. విడుదల తేదీ: మార్చి 29, 2025

బ్యానర్: సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ అండ్ ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్, శ్రీకరా స్టూడియోస్.



# ఫ్యామిలీ ఎంటర్‌టైన్‌మెంట్ 'మజాకా'

పీపుల్స్ స్టార్ సందీప్ కిషన్ ల్యాండ్‌మార్క్ 30వ సినిమా 'మజాకా'కి ధమాకా మేకర్ త్రినాధరావు నక్కిన దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రాన్ని ఎకె ఎంటర్టైన్మెంట్స్, హాస్య మూవీస్ బ్యానర్స్ పై రాజేష్ దండా నిర్మిస్తున్నారు. బాలాజీ గుత్తా సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఈ మాస్ ఎంటర్టైనర్లో రీతు వర్మ హీరోయిన్. మన్మధుడు ఫేమ్ అన్షు, రావు రమేష్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఇప్పటికే రిలీజైన టీజర్, సాంగ్‌కి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. ఈ హైలీ ఎంటర్ టైనింగ్ మూవీ శివరాత్రి కానుకగా ఫిబ్రవరి 26న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ సందర్భంగా నిర్మాత రాజేష్ దండా విలేకరుల సమావేశంలో సినిమా విశేషాల్ని పంచుకున్నారు.



నిర్మాత రాజేష్ దండా

**బచ్చలమల్లి తర్వాత మీ నుంచి వస్తున్న మజాకాపై మీ అంచనాలు ఏమిటి?** ఒక డిఫరెంట్ సినిమా చేయాలని బచ్చలమల్లిచేశాను. మజాకా మంచి ఎంటర్ టైనర్. ఫ్యామిలీ సినిమా. డైరెక్టర్ త్రినాధ్ రావు, రైటర్ ప్రసన్న స్టయిల్‌లో వుండే మాస్ ఎంటర్‌టైనర్. ఇకపై కూడా మంచి ఎంటర్టైన్మెంట్ వున్న సినిమాలనే చేస్తాను.

**మజాకా పాటలు ట్రైలర్ పెద్ద గ్యాప్ లేకుండా రిలీజ్ చేశారు కదా.. దీని వలన రీచ్ కి ఏమైనా ఇబ్బంది ఉందా?** టీజర్ ముందే రిలీజ్‌చేశాం. అది జనాల్లో వుంది. ట్రైలర్‌కికంటే ముందు సోమ్మసిల్లి పాట రిలీజ్ చేశాం, అది టాప్ ట్రెండింగ్‌లో వుంది. మాకు రిలీజ్ డేట్ ముఖ్యం. దాని కోసం అందరం కష్టపడి పని చేశాం.

**లైవ్ షూటింగ్ ఇవ్వాలనే ఐడియా ఎవరిది?** అనిల్‌ది. రిలీజ్ డేట్‌కి తక్కువ టైం వుంది. ఏదైనా కొత్తగా ప్లాన్ చేయాలనుకున్నప్పుడు అనిల్ ఆ ఆలోచన చెప్పారు. దానికి చాలా మంచి రెస్పాన్స్ వచ్చింది.

**మజాకా పెయిడ్ ప్రిమియర్స్ ప్లాన్ చేస్తున్నారా?** ప్లానింగ్‌లో వున్నాం. రేపు పెయిడ్ ప్రిమియర్ వేయాలని ప్లాన్ చేస్తున్నాం.

**ఆల్రెడీ సినిమా చూసుంటారు కదా.. ఎలా అనిపిస్తోంది?** ఖచ్చితంగా చాలా మంచి సినిమా అవుతుంది. మంచి ఎంటర్ టైన్మెంట్, ఫ్యామిలీ ఎమోషన్ వున్న సినిమా.



రాశి సింగ్ నయా లుక్

# 'నేనెక్కడున్నా' ప్రిరిలీజ్ ఈవెంట్

ప్రముఖ బాలీవుడ్ నటుడు, సీనియర్ హీరో మిథున్ చక్రవర్తి కుమారుడు మిమో చక్రవర్తి, ఎయిర్ టెల్ ఫేం సాషా చెత్రి ప్రధాన పాత్రల్లో నటించిన సినిమా నేనెక్కడున్నా. కేబీఆర్ సమర్పణలో మారుతి శ్యాం ప్రసాద్ రెడ్డి నిర్మించారు. ఈ సినిమాతో మాధవ్ కోదాడ దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ఫిబ్రవరి 28న విడుదల కానుంది. ఈ చిత్ర ప్రి రిలీజ్ వేడుక హైదరాబాద్‌లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి రిటైర్డ్ ఐపీఎస్, ఐఏఎస్ అధికారులు గంగాధర్, గోపీనాథ్ రెడ్డితో పాటు టాలీవుడ్ నుంచి పలువురు ప్రముఖులు అతిథులుగా హాజరయ్యారు. వీవీ వినాయక్, బ్రహ్మాజీ, ప్రేమ్ రక్షిత్ వీడియో బైట్స్ ద్వారా శుభాకాంక్షలు తెలిపారు. మాజీ సివిల్ సర్వెంట్ గోపీనాథ్ రెడ్డి ఐఏఎస్ మాట్లాడుతూ, 'నేనెక్కడున్నా చిత్ర ప్రీ రిలీజ్ వేడుకకు వచ్చినందుకు హ్యాపీగా ఉంది. దర్శకుడు మాధవ్ ఈ సినిమా కోసం చాలా కష్టపడ్డాడు. ఇది చిన్న సినిమా కదా, మన సపోర్ట్ ఇస్తే బాగుంటుందని



వచ్చాను. ఇక్కడికి వచ్చిన తర్వాత తెలిసింది ఇది చిన్న సినిమా కాదని. ఇది చిన్న అనబడే పెద్ద సినిమా. అందుకుగానూ, దర్శకుడు మాధవ్‌ని, ఆయనకు సపోర్ట్ చేసిన ప్రతి ఒక్కరినీ అభినందిస్తున్నాను. నిర్మాత మారుతి శ్యాం ప్రసాద్ రెడ్డి ఎంతగా కష్టపడి ఉంటారో అని అనిపిస్తుంది. సినిమా సక్సెస్ తర్వాత మరోసారి ఇలాంటి వేడుక నిర్వహించాలని, మాధవ్ మరిన్ని గొప్ప చిత్రాలను చేయాలని ఆకాంక్షిస్తున్నానని తెలిపారు. తమ్మారెడ్డి భరద్వాజ మాట్లాడుతూ, ఇందులో నటించిన సషా భారతదేశం మొత్తానికి తెలుసు. 4జీ యాడ్‌తో ఆమె అందరికీ పరిచయమైంది. ఆ యాడ్‌తో మారుమూల పల్లెటూళ్లలో కూడా ఆమె మంచి పాపులరిటీని సొంతం చేసుకున్న సషా ఇందులో హీరోయిన్‌గా నటించింది. టెక్నికల్‌గా ఈ సినిమా చాలా బాగుంది అన్నారు. బిజెపి మోర్చ అధ్యక్షురాలు శిల్పారెడ్డి మాట్లాడుతూ, మహిళా సాధికారత అని అంటుంటాం. అది ఈ సినిమాలో చాలా చక్కగా చూపించారనేది టీజర్, ట్రైలర్ చూస్తుంటే తెలుస్తుంది. మహిళా ప్రధాన నేపథ్యం ఇటువంటి సినిమా చేసిన టీమ్‌కి నా అభినందనలు తెలియ జేస్తున్నాను. ఒకమహిళ తలచుకుంటే ఏదైనా సాధించగలదు అనేది ఇందులో చూపించారు అన్నారు. నటి లావణ్య మాట్లాడుతూ,ఈ వేడుకకు నన్ను పిలిచినందుకు థ్యాంక్యూ అన్నపూర్ణ ఫొటో స్టూడియో సినిమా చేసేటప్పుడు మా దర్శకుడు మాధవ్ గురించే చెబుతూ ఉండేవారు. ట్రైలర్ చాలా బాగుంది. టీమ్ అందరికీ ఆల్ ది బెస్ట్ అని తెలిపారు. అన్నపూర్ణ ఫొటో స్టూడియో దర్శకుడు చందు మాట్లాడుతూ, ఈ సినిమా కోసం మాధవ్ ఎంతగా స్ట్రగుల్ చేశారో నేను దగ్గరుండి చూశాను. నేను దర్శకుడి మారడానికి, ఈ స్టేజ్ పై ఇలా ఉండటానికి ఆయనే కారణం. ఆయన పెట్టిన భిక్ష ఇది.

టాలీవుడ్ స్క్రీన్‌కు ఓ కొత్త గ్లామర్ యాడ్ కాబోతుంది. అందం, అభినయం కలగలిసిన భైరవి తెలుగు ప్రేక్షకులకు పరిచయం అవుతోంది. 'సర్కార్ నౌకర్తి' ఫేమ్, ప్రముఖ సింగర్ సునీత తనయుడు ఆకాష్ హీరోగా తథాస్తు క్రియేషన్స్ బ్యానర్‌పై చేస్తున్న ప్రొడక్షన్ నంబర్ వన్ మూవీలో హీరోయిన్‌గా భైరవి నటించింది. ఇది ఆమెకు డెబ్యూ మూవీ అయినప్పటికీ తన ప్రతిభతో ఎంతో పరిణితితో నటించింది. సెంటిమెంట్, ఎమోషనల్ వంటి సీన్లలో భైరవి యాక్టింగ్ నెక్స్ట్ లెవల్‌లో ఉండబోతున్నట్టు చిత్ర యూనిట్ చెబుతోంది. సినిమా విడుదల తర్వాత భైరవిని తెలుగు ప్రేక్షకుల హృదయాల్లో నిలిచిపోవడం ఖాయమని చెబుతున్నారు. శివ దర్శకత్వంలో, తాటి బాలకృష్ణ నిర్మాణంలో

# తెలుగు తెరకు 'భైరవి' పరిచయం

సీనియర్ నటీనటులు రఘుబాబు, పృథ్వీ, ప్రభావతి తదితరులు నటించారు. ఈ సందర్భంగా నిర్మాత తాటి బాలకృష్ణ మాట్లాడుతూ, 'ఈ మూవీ విలేజ్ బ్యాక్ గ్రౌండ్‌లో రూపొందిస్తున్నాం. రొమాంటిక్ లవ్ సస్పెన్స్ కామెడీ చిత్రం. సర్కార్ నౌకరి ఫేమ్ ఆకాష్ హీరోగా నటించే ఈ సినిమా కోసం హీరోయిన్‌గా భైరవి తెలుగు తెరకు తొలి పరిచయం చేస్తున్నాం. అచ్చమైన పల్లెటూరి అమ్మాయి పాత్రలో భైరవి సరిగ్గా సరిపోతుంది. హీరోకి మరదలు పాత్ర చేస్తుంది. ఆమె పాత్ర సినిమాలో హైలైట్‌గా ఉండబోతోంది. ఈ సినిమా ప్రతి ఒక్కరిని అలరిస్తుందని ఖచ్చితంగా చెప్పగలము. ప్రస్తుతం మా మూవీ పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ జరుపుకుంటున్నది. త్వరలోనే సినిమా టైటిల్, విడుదల తేదీ ప్రకటిస్తాం. అని అన్నారు. నటీనటులు: ఆకాష్ (హీరో), భైరవి (హీరోయిన్), రఘు బాబు, పృథ్వి, ప్రభావతి, మహేందర్, డిడి శ్రీనివాస్, కిట్టయ్య తదితరులు. బ్యానర్: తథాస్తు క్రియేషన్స్, ప్రొడక్షన్ నంబర్:వన్

దర్శకత్వం: శివ,
నిర్మాత: తాటి బాలకృష్ణ,
సహ నిర్మాత: తాటి భాస్కర్,
సంగీతం: యశ్వంత్
హీరో: ఆకాష్
హీరోయిన్: భైరవి
పీఆర్వో: కడలి రాంబాబు, దయ్యాల అశోక్.



# 'గార్డ్-రివెంజ్ ఫర్ లవ్' ట్రైలర్

అను ప్రొడక్షన్స్‌లో విరాజ్ రెడ్డి చీలం కథానాయకుడిగా రూపొందుతున్న చిత్రం 'గార్డ్'. రివెంజ్ ఫర్ లవ్ అనే ట్యాగ్‌లైన్‌తో వస్తున్న ఈ చిత్రం థ్రిల్లింగ్ హారర్ ఎంటర్‌టైనర్‌గా రూపొందింది. ఈ మూవీ ఫిబ్రవరి 28న విడుదల కాబోతోంది. ఈ సినిమాలో మిమీ లియానార్డ్, శిల్పా బాలకృష్ణ కథానాయికలుగా నటించారు. ఇప్పటికే ఈ సినిమా ఫస్ట్ లుక్, టీజర్, పాటలతో అందరి దృష్టిని ఆకర్షించిన సంగతి తెలిసిందే. తాజాగా గార్డ్ ట్రైలర్‌ను గ్రాండ్‌గా రిలీజ్ చేశారు. 12 మంది టాలీవుడ్ ప్రముఖులు కలిసి ఈ ట్రైలర్‌ను విడుదల చేశారు. నటుడు శ్రీకాంత్, సుధీర్ బాబు, నిఖిల్ సిద్ధార్థ్, థమన్, ఓంకార్, తరుణ్, సుశాంత్, ఆది, అశ్విన్ బాబు, సన్నీ వీజే, స్మ్రాట్, ప్రిన్స్ ఇలా అందరూ తమ తమ సోషల్ మీడియా ఖాతాలా ద్వారా ఈ ట్రైలర్‌ను రిలీజ్ చేశారు. మిస్టీరియస్ యాక్షన్‌తో ఈ మూవీని అద్భుతంగా తెరకెక్కించారని ట్రైలర్ చూస్తే అర్థం అవుతోంది. విరాజ్ రెడ్డి చీలం ఈ చిత్రంలో యాక్షన్, రొమాంటిక్ ఇలా అన్ని రకాల సీన్లలో అదరగొట్టేశాడని అర్థం అవుతోంది. ఈ చిత్రంలో యూత్‌ను ఆకట్టుకునే అంశాలెన్నో ఉన్నాయని తెలుస్తోంది. థ్రిల్లింగ్ ఎలిమెంట్స్, యాక్షన్ మూమెంట్స్‌తో ఓ అద్భుతమై హారర్ ఎంటర్‌టైనర్‌గా గార్డ్ రాబోతోంది. మిమీ లియానార్డ్, శిల్పా బాలకృష్ణ గ్లామర్ పార్ట్, ఫ్రెండ్ క్యారెక్టర్‌తో చేయించిన కామెడీ ఇలా అన్నీ కూడా ట్రైలర్‌లో హైలెట్ అవుతున్నాయి. మంచి విజువల్స్‌తో పాటు చిల్లింగ్ బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ ఈ సినిమాకు స్పెషల్ అట్రాక్షన్ కానుంది. ట్రైలర్‌తో సినిమాపై అంచనాలు పెంచేసినట్టు అయింది. అను ప్రొడక్షన్స్ బ్యానర్‌పై అనసూయ రెడ్డి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. జగ పెద్ది దర్శకుడు. మార్క్ కెన్‌ఫీల్డ్ సినిమాటోగ్రాఫర్‌గా వ్యవహరిస్తున్న ఈ చిత్రానికి సిద్ధార్థ్ సదాశివుని సంగీత దర్శకుడు. ఈ చిత్రానికి రాజ్ మేడ ఎడిటర్ కాగా ప్రణయ్ కాలేరు సంగీతాన్ని అందించారు. ఆస్ట్రేలియాలోని మెల్‌బోర్న్‌లో చిత్రీకరణ జరుపుకున్న ఈ చిత్రం ప్రస్తుతం విడుదలకు సిద్ధం అయింది. ఈ మూవీని ఫిబ్రవరి 28న గ్రాండ్‌గా రిలీజ్ చేయబోతోన్నారు. నటీనటులు: విరాజ్‌రెడ్డి చీలం, మిమీ లినోర్డ్, శిల్పా బాలకృష్ణ.



ఈశ్వర పరమేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై అనసూర్య నిర్మించిన చిత్రం ప్రేమకు జై. యంగ్ టాలెంటెడ్ అనిల్ బురగాని, ఆర్. జ్వలిత హీరోహీరోయిన్లుగా, శ్రీనివాస్ మల్లం దర్శకత్వంలో తెరకేక్కిన ఈ మూవీ ఫ్రీరిలీజ్ వేడుక కార్యక్రమం హైదరాబాద్ ఫిలిం ఛాంబర్‌లో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఈ వేడుకలో గెస్టుగా పాల్గొన్న దర్శకనిర్మాత సాయి వెంకట్ మాట్లాడుతూ, "చిన్న బడ్జెట్ సినిమానా? భారీ బడ్జెట్ సినిమానా? అని ప్రేక్షకులు చూడరు. బాగుంటే ఏ సినిమానైనా బ్లాక్ బస్టర్ చేస్తారు.

# 'ప్రేమకు జై' ప్రిరిలీజ్ వేడుక

అలాంటి బాగున్న సినిమా లిస్టులోకి వస్తుంది ఈ ప్రేమకు జై చిత్రం. ఈ మూవీ పాటలు, ట్రైలర్, పిక్చరైజేషన్ చాలా బాగున్నాయి. దర్శకుడు మల్లం శ్రీనివాస్ ప్రతిభ కనిపిస్తుంది. నిర్మాణ విలువలు బాగున్న ఈ సినిమా తప్పకుండా హిట్ అవుతుందన్న నమ్మకం ఉంది" అని అన్నారు. దర్శకుడు మల్లం శ్రీనివాస్ మాట్లాడుతూ, "ఈ చిత్రం గ్రామీణ నేపథ్యంలో చోటు చేసుకున్న ఒక యధార్థ సంఘటన ఆధారంగా తెరకేక్కించాము. హీరో అనిల్ బురగాని, హీరోయిన్ జ్వలిత చాలా బాగా చేశారు. ప్రతి ఒక్క ఆర్టిస్టు, టెక్నీషియన్స్ కృషి, సపోర్ట్ వల్లే ఈ సినిమా ఇంత బాగా వచ్చింది. క్వాలిటీ విషయంలో నిర్మాత ఎంతో సహకరించారు. ప్రేమకు జై సినిమాను ఆదరించాలని ప్రేక్షకులను కోరుకుంటున్నాం" అని అన్నారు. కో ప్రోడ్యూసర్: మైలారం రాజు మాట్లాడుతూ, యూత్‌కు నచ్చే సబ్జెక్టును దర్శకుడు చాలా బాగా తెరకేక్కించారు. వచ్చే నెలలో థియేటర్లలో విడుదల కానున్న ప్రేమకు జై సినిమాను చూసి ప్రతి ఒక్కరూ జై కొడతారని ఆశిస్తున్నాము" అని అన్నారు. హీరోహీరోయిన్లు అనిల్ బురగాని, ఆర్ జ్వలిత మాట్లాడుతూ, ఇంత మంచి సినిమాలో తమకు అవకాశం ఇచ్చిన దర్శకనిర్మాతలకు కృతజ్ఞతలు తెలిపారు. సినిమాను ప్రతి ఒక్కరూ ఆదరించాలని ప్రేక్షకులకు విజ్ఞప్తి చేశారు. ప్రేమకు జై ప్రిరిలీజ్ వేడుకలో నటుడు అధిరే అభి, నిర్మాత ఎమ్ ఆర్ చౌదరి వడ్లపట్ల, నిర్మాత చందర్ గౌడ్, దర్శకుడు లారెన్స్ పలువురు సినీ ప్రముఖులు పాల్గొని చిత్ర యూనిట్‌కు శుభాకాంక్షలు తెలిపారు. వచ్చే నెలలో సినిమాను విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. చిత్ర యూనిట్:



అనిల్ బురగాని (హీరో)

భారతీయ భాషలతో పాటుగా ఇంగ్లీష్‌లోనూ సమాంతరంగా టాక్సిక్ సినిమాను షూట్ చేస్తున్నారు. ఇలా ఇంగ్లీష్‌లో చిత్రీకరిస్తున్న మొట్టమొదటి భారతీయ చిత్రంగా టాక్సిక్ రికార్డుల్లోకి ఎక్కింది. రాకింగ్ స్టార్ యష్ హీరోగా తెరకెక్కుతున్న ఈ చిత్రం హిందీ, తెలుగు, తమిళం, మలయాళంతో సహా పలు భారతీయ, అంతర్జాతీయ భాషల్లోకి డబ్ కానుంది. ఈ ప్రాజెక్టుకి అంతర్జాతీయంగా ప్రశంసలు

# ఇంగ్లీష్, కన్నడలో 'టాక్సిక్:ఎ ఫెయిరీ టేల్ ఫర్ గ్రోన్-అప్స్'

పొందిన గీతూ మోహన్‌దాస్ దర్శకత్వం వహిస్తున్నారు. కన్నడ, ఇంగ్లీష్ భాషల్లో సమాంతరంగా ఈ చిత్రాన్ని షూట్ చేస్తుండటంతో చిత్ర నిర్మాతల నిబద్ధత ప్రతిబింబిస్తుంది. ప్రాంతీయ భాషకు వారు ప్రాధాన్యం ఇస్తూనే.. ప్రపంచ వ్యాప్తంగా ఈ మూవీని రిలీజ్ చేయాలన్న ఉద్దేశాన్ని ఇలా చెప్పకనే చెప్పేశారు.



గీతూ మోహన్‌దాస్ మాట్లాడుతూ, 'విభిన్న భాషా, సాంస్కృతిక నేపథ్యాలలో రాబోతోన్న టాక్సిక్ మూవీని అన్ని భాషల, ప్రాంతాల ప్రేక్షకులు ఆస్వాధించేలా రూపొందిస్తున్నాం. అందుకే కన్నడ, ఆంగ్ల భాషల్లో తెరకెక్కిస్తున్నాం. మా ఈ చిత్రం అన్ని సరిహద్దుల్ని చెరిపివేస్తుందని భావిస్తున్నాం. అన్ని భాషల, సాంస్కృతిక ప్రపంచాన్ని కలిపేలా మా చిత్రం ఉంటుంది' అని అన్నారు. యష్ మాన్‌స్టర్ మైండ్ క్రియేషన్స్‌పై వెంకట్ నారాయణ సంయుక్తంగా నిర్మించిన టాక్సిక్ ప్రపంచవ్యాప్తంగా రిలీజ్ కాబోతోంది. సన్‌డాన్స్ ఫిల్మ్ ఫెస్టివల్, టొరంటో ఫిల్మ్ ఫెస్టివల్‌తో సహా అనేక అంతర్జాతీయ వేదికల పై అవార్డులు పొందిన గీతూ మోహన్‌దాస్ ఈ మూవీని గ్రాండ్‌గా తెరకెక్కిస్తున్నారు. జాన్ విక్, ఫాస్ట్ అండ్ ఫ్యూరియస్ ఫ్రాంచైజీలకు పని చేసిన జేజే పెర్రీ యాక్షన్ సీక్వెన్స్‌లకు గ్లోబల్ ఆడియెన్స్ ఫిదా కానున్నారు. అంతేకాకుండా రీసెంట్‌గాడ్యూన్ పార్ట్ 2 విజువల్ ఎఫెక్ట్స్‌కిగానూ బాఫ్టా ఫిల్మ్ అవార్డుని అందుకున్న డినెగ్ ఈ మూవీకి విజువల్ ఎఫెక్ట్స్‌ను అందిస్తున్నారు. రాకింగ్ స్టార్ యష్ పుట్టిన రోజున సందర్భంగా రిలీజ్ చేసిన 'టాక్సిక్' టీజర్ ఎన్నో రికార్డుల్ని క్రియేట్ చేసింది. టాక్సిక్ ప్రపంచాన్ని ఆ టీజర్ అందరికీ పరిచయం చేసింది. ఈ టీజర్ సినిమా స్థాయిని, అంతర్జాతీయ ప్రామాణిక నిర్మాణవిలువలనుచాటి చెప్పింది. ఈటాక్సిక్ చిత్రీకరణ గత ఏడాది ఆగష్టు లో ప్రారంభమైంది.

నేచురల్ స్టార్ నాని, శైలేష్ కొలను, వాల్ పోస్టర్ సినిమా, యూనిమస్ ప్రొడక్షన్స్ హిట్: ది థర్డ్ కేస్ సర్కార్స్ లాఠీ ఈజ్ నథింగ్ లెస్ దెన్ బ్రూటల్ టీజర్ రిలీజ్

# 'హిట్: ది థర్డ్ కేస్' టీజర్ రిలీజ్

నేచురల్ స్టార్ నాని హైలీ యాంటిసిపేటెడ్ క్రైమ్ థ్రిల్లర్ హిట్:ది థర్డ్ కేస్ హ్యూజ్ బజ్ క్రియేట్ చేస్తోంది. విజనరీ డైరెక్టర్ శైలేష్ కొలను దర్శకత్వంలో హిట్ సిరీస్‌లో మూడవ భాగంగా రాబోతున్న ఈ చిత్రం ఇప్పటికే గ్లింప్స్, పోస్టర్‌లకు అద్భుతమైన స్పందనతో భారీ అంచనాలను నెలకొల్పింది. వాల్ పోస్టర్ సినిమా బ్యానర్‌పై ప్రశాంతి తిపిర్నేని, నాని యూనిమస్ ప్రొడక్షన్స్‌తో కలిసి నిర్మిస్తున్నారు. నాని పుట్టినరోజు సందర్భంగా సర్కార్స్ లాఠీ టీజర్‌ను మేకర్స్ రిలీజ్ చేశారు. పోలీసులను కలవరపెట్టే వరుస రహస్య హత్యల నేపథ్యంలో టీజర్ మొదలౌతుంది. వారు ఎంత ప్రయత్నించినా హంతకుడిని పట్టుకోవడంలో విఫలమవుతారు. చివరి ప్రయత్నంగా టెర్రిఫిక్, బ్రూటల్ ఇన్వెస్టిగేటర్ అర్జున్ సర్కార్‌ని ఆశ్రయిస్తారు. నాని అర్జున్ సర్కార్‌గా పవర్ ఫుల్ పెర్ఫార్మెన్స్ కట్టిపడేశారు. బ్రూటల్, కనికరం లేని పాత్రలో ఆదరగొట్టారు. అతని ఇంటెన్స్ ప్రజెన్స్, యాంగర్ టెర్రిఫిక్‌గా వున్నాయి. ముఖ్యంగా ఓ సన్నివేశంలో అతను నేరస్థుడిని పొడిచి కత్తిని పైకి లాగడం, రూఫ్ పై రక్తం చిమ్ముడం అతని పాత్ర క్రూరత్వాన్ని హైలెట్ చేస్తోంది. దర్శకుడు శైలేష్ కొలను హిట్ సిరీస్‌ను అద్భుతమైన కథనం, గ్రేట్ విజువల్స్‌తో నెక్స్ట్ లెవల్‌కి తీసుకెళ్ళాడు. నాని పెర్ఫార్మెన్స్ సినిమాకి మరింత డెప్త్‌ని యాడ్ చేసింది. సాను జాన్ వర్గీస్ సినిమాటోగ్రఫీ అదిరిపోయింది. మిక్కీ జె మేయర్ నేపథ్య సంగీతం ఇంపాక్ట్‌ని మరింత పెంచుతుంది. ప్రశాంతి తిపిర్నేని, నాని ప్రొడక్షన్స్ వాల్యూస్ అత్యున్నతంగా వున్నాయి. ఈ చిత్రానికి కార్తీక శ్రీనివాస్ ఆర్ ఎడిటింగ్, శ్రీ నాగేంద్ర తంగాల ప్రొడక్షన్ డిజైన్ చేశారు. శ్రీనిధి శెట్టి కథానాయికగా నటిస్తున్న హిట్:ది థర్డ్ కేస్ మే 1, 2025న థియేటర్లలో విడుదల కానుంది. బోల్డ్ స్టోరీ టెల్లింగ్, నాని ఇంటెన్స్ పెర్ఫార్మెన్స్‌తో సినిమా ఇప్పటికే భారీ బజ్‌ను క్రియేట్ చేసింది. టీజర్ ఆ అంచనాలని మరింతగా పెంచింది. క్రైమ్ థ్రిల్లర్ జోనర్‌ని ఈ చిత్రం రిడిఫైన్ చేసిన ఆడియన్స్‌కు నెవర్ బిఫోర్ ఎక్స్ పీరియన్స్ అందించబోతోంది. తారాగణం: నాని, శ్రీనిధి శెట్టి.



# ఈ టీచర్ ఓ ఆవిష్కర్త



పాఠాలు చెప్పడానికే పరిమితం కాలేదా సైన్స్ టీచర్, సమస్యలకు పరిష్కారం చూపే పరికరాలనూ అభివృద్ధిచేస్తున్నారు. వాటితో వైజ్ఞానిక ప్రదర్శనల్లో అవార్డులూ అందుకుంటున్నారు.

విజయభార్గవి భౌతికశాస్త్ర ఉపాధ్యాయురాలు శ్రీ సత్యసాయి జిల్లా, మడకశిర మండలం, రేకులకుంట ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్నారామె. బోధనకే పరిమితం కాకుండా ప్రతి పాఠ్యాంశమూ.. నిత్య జీవితంలో ఎలా ఉపయోగపడుతుందో విద్యార్థులకు చెబుతారు. వారిలో స్ఫూర్తినింపేందుకు వాటిని ప్రయోగాత్మకంగా తానే చేసి చూపిస్తుంటారు. ద్విచక్రవాహనాల. ప్రమాదాల్లో ఏటా లక్షలమంది ప్రాణాలు కోల్పోతున్నారు. హెల్మెట్లు ధరించక పోవడంవల్ల 80 శాతం మరణిస్తున్నారని తెలుసుకుని పరిష్కారంగా స్మార్ట్ హెల్మెట్ని తెచ్చారు. ఈ పరికరాన్ని ద్విచక్రవాహనానికి వైర్లెస్గానే ఇన్స్టాల్ చేసుకోవాలి. హెల్మెట్ ధరించక పోయినా, ఆల్కహాల్ తాగి చదవడానికి వెళ్లినా బైక్ స్టార్ట్ అవ్వదు. ఒకవేళ ప్రమాదం జరిగితే వెంటనే దగ్గర్లో ఉన్న అంబులెన్స్‌కూ, బంధువులకూ సమాచారం వెళ్లేలా చేస్తుంది. మున్సిపాలిటీల్లో చెత్తను తరలించే విషయంలో నిర్లక్ష్యం ఎక్కువగా కనిపిస్తోంది. దీన్ని నివారించేందుకు ఆధార్బ్సేస్డ్ డస్టేను అవిష్కరించారు విజయా టీచర్ వీధిలో ఇలాంటి ఒక డస్టిన్ పెట్టి... అక్కడ ఇళ్లకు సంబంధించి నవాళ్ల ఆధార్ డేటా ఇన్స్టాల్ చేసి ప్రతి రోజూ ఎవరు చెత్త వేస్తున్నదీ ముఖ ఆధారిత స్కాన్ ద్వారా గుర్తించవచ్చు. అదే విధంగా డస్టిన్ నిండిన వెంటనే మున్సిపల్ కార్యాలయానికి సమాచారం వెళ్తుంది. దాంతో సిబ్బంది తక్షణం స్పందించే అవకాశం ఉంటుంది. మహిళా ఉపాధ్యాయుల ప్రతిభను ప్రోత్సహిస్తుంటుంది 'విజ్ఞానదర్శిని' సంస్థ. సావిత్రి బాయి పులే జయంతి సందర్భంగా ఏటా హైదరాబాద్లో ఆ సంస్థ ఆధ్వర్యంలో ఉమెన్ ఫెస్ట్ని నిర్వహిస్తారు. అందులో సైంటిఫిక్ మోడల్స్ సెమినార్లో వరసగా రెండేళ్ల పాల్గొన్నారు విజయభార్గవి. 2023లో స్మార్ట్ హెల్మెట్ ఆలోచనకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రస్థాయిలో మొదటి బహుమతి, 2024లో స్మార్ట్ డస్ట్‌ను ఆంధ్రా, తెలంగాణ రాష్ట్రాల్లో మొదటి బహుమతి అందుకున్నారు. పర్యావరణ పరిరక్షణ, వ్యవసాయరంగం, కాలుష్య నియంత్రణ, అనారోగ్య సమస్యల పరిష్కారం, పారిశ్రామిక వ్యర్థాలు తగ్గించడం, రోడ్డు ప్రమాదాల నివారణ, ఆహారభద్రత, విద్యుత్తు.. తదితర రంగాల్లో నూతన ఆవిష్కరణలు చేయాలన్నదే నా సంకల్పం. సమాజ హితమైన ఉత్తత్తులతోనే ప్రగతి పథంలో ముందుకెళ్లాం అని చెబుతారీ టీచర్. □

# ఓం శివం శంకరం



**మాఘమాస బహుళ చతుర్థి తిథి నాడు మహాశివరాత్రి పర్వదినం భక్తి శ్రద్ధలతో జరుపుకుంటారు. ప్రతీ నెలలోనూ బహుళ చతుర్థి తిథి సంభవిస్తుంది. ఆ రోజులలో మాసశివ రాత్రి పర్వదినంగా జరుపుకుంటాము. పరమేశ్వరునికి చతుర్థి తిథి పూజలు అత్యంత ప్రీతికరం. ఈ పర్వదిన ప్రాశస్త్యాన్ని లింగపురాణము, పద్మ పురాణము, స్కంధపురాణము వంటి ప్రముఖ పురాణాలలో విపులంగా వివరించబడినది.** భారతీయ సంస్కృతికి చెందిన అన్ని పండుగలకు భిన్నంగా ఈ మహాశివరాత్రి పర్వదినాన్ని రాత్రి సమయంలో జరుపుకుంటారు. మహాశివరాత్రి పర్వదినం అర్ధరాత్రి సంభవించే లింగోద్భవకాలం అజ్ఞాన, అంధకార నాశనానికి చిహ్నంగా చెబుతారు. శివ పార్వతులు కైలాసంలో ఆనంద తాండవం చేసే శుభ సమయాన అతి స్వల్ప ప్రయత్నంతో కోరిన అన్ని కోరికలు సిద్ధించి సుఖసంతోషాలు కలుగుతాయని నమ్మకం. శివరాత్రి జరిపే ప్రతీ పూజ, అభిషేకం, స్మరణ, దానం వంటివి మానవ కళ్యాణానికి దోహదం చేస్తూ శివతత్వంలో మమేకమై పోవటానికి దోహదం చేస్తుంది. సకల ఐశ్వర్య ప్రదాత పరమేశ్వరుడు. అయినప్పటికీ ఆయన నిర్వికారుడు, నిరాడంబరుడు, ఆదర్శవంతుడు. అటువంటి పరమేశ్వరుని లీలావిభూతులు అర్థం చేసుకోవటం అంత సులభతరం కాదు. జ్ఞాన మార్గానికి తద్వారా చేకూరే మోక్ష మార్గానికి అవరోధంగా నిలిచే అజ్ఞానం రాత్రికాలం నాటి అంధకారము. దాన్ని అధిగమించి శివతత్వాన్ని మనలో జాగృతం చేసే పరమోత్కృష్ట పర్వదినం శివరాత్రి. శ్రీమహా విష్ణువు మరియు బ్రహ్మ దేవుల మధ్య సంభవించిన కలహాన్ని అంతం చేయటానికి పరమేశ్వరుడు మొట్ట మొదటి సారిగా లింగరూపం ధరించినది ఈ రోజు అని పురాణాలు తెలియ చేస్తున్నాయి. దీని సంకేతంగా ఈ రోజు అర్ధరాత్రి లింగోద్భవ కాలంగా ఆచరిస్తారు. దేవ దానవులు జరిపిన సముద్ర మథనంలో ఉద్భవించిన హాలాహలం తన కంఠంలో ధరించి లోకాలను కాపాడిన రోజుగా కూడా శివరాత్రి ప్రసిద్ధి చెందినది. అంతేకాకుండా పార్వతిని పరిణయమాడిన రోజుగా కూడా మహాశివరాత్రిని భావిస్తారు.



**భవిష్య పురాణము:** ఉపవాసం అంటే వ్రతం చేసే వారి ఇష్ట దైవం దగ్గర నివసించటం. మహాశివరాత్రి నాటి ఉపవాసానికి అత్యంత విలువ సంతరించుకున్నది. మానవుడు తన దైనందిన జీవితంలో ఆహార విహారాలకు సమయాన్ని వెచ్చించి, అదే పరమావధిగా జీవిస్తూ ఉంటాడు. కనీసం ఈ ఒక్క రోజైనా వాటికి దూరంగా ఉంటూ శివనామ సంకీర్తనలతో కాలం గడిపినట్లయితే శివతత్వం జాగృతం అవుతుంది. అది లోక కల్యాణ కారకం అవుతుంది. స్నాన, సంధ్యానుష్టానాలను పూర్తి చేసుకుని శివుని మనసా ధ్యానించి పూజ నిర్వహించాలి. ఇంటి వద్ద నిర్వహించే పూజలో స్ఫటిక లింగం గాని, నర్మదానది బాణ లింగాన్నిగాని, మట్టితో చేసిన పార్థివ లింగం గాని ఉపయోగించవచ్చును. బిల్వ దళాలతో, సుగంధ జలాలతో, పంచామృతాలతో, ఫలరసాలతో, సుగంధ విభూతితో పరమేశ్వరుని ఈ రోజు అర్చించటం జరుగుతుంది. అతి సులభంగా ప్రకృతిలో లభించే ఈ పదార్థాలన్నీ పరమేశ్వరునికి అత్యంత ప్రీతికారకాలు మరియు ఔషధ గుణ సంపన్నమైనవి. "ఓం నమశ్శివాయ" అంటూ చేసే పరమేశ్వర నామ సంకీర్తన మనలోని సర్వేంద్రియాలను ఉత్తేజితం చేసి శరీరంలో ఉద్దీపనం కలుగ చేస్తుంది. బీజాక్షర సంయుక్తమైన ఈ నామ జపం ప్రకృతిలో సద్భావనలు ప్రేరేపించి వైకల్యాలను నిరోధిస్తుంది. పరమేశ్వరుడు అభిషేక ప్రియుడు మరియు భోళా శంకరుడు. కొద్దిపాటి నామ స్మరణతోనే సంతృప్తి చెంది సర్వదోషాలను, సమస్త పాపాలను, సర్వ రోగాలను పరిహరిస్తాడు. నమక, చమక, మన్యుసూక్త సహిత మహన్యాస పూర్వక రుద్రాభిషేక ఫలితం వర్ణించటం ఎవరి వలనా కాదు. "శివా విశ్వాయ భిషజే" అంటే విశ్వములోని అన్ని రోగాలకు శివుడే వైద్యుడు. పరమేశ్వరునికి బిల్వదళాలు అత్యంత ప్రీతిపాత్రమైనవి. "**త్రిదళం త్రిగుణాకారం త్రినేత్రం త్రిఆయుధం త్రిజన్మ పాపసంభారం ఏక బిల్వం శివార్పణం**" అంటూ భక్తులు ఈశ్వరుని అర్చిస్తారు. ఈ రోజు జరిపే బిల్వదళ పూజ అత్యంత ప్రాముఖ్యమైనది. బిల్వదళం త్రికాలాలకు, త్రిగుణాలకు, త్రిమూర్తులకు, పరమేశ్వరుని మూడు కన్నులకు, పరమేశ్వర ఆయుధమైన త్రిశూలానికి ప్రతీక. నిష్కల్మషమైన మనస్సు తో సమర్పించే బిల్వదళం పరమేశ్వర అనుగ్రహానికి దోహదం చేస్తుంది. స్కంద పురాణాన్ని అనుసరించి బిల్వదళం పార్వతీదేవి యొక్క స్వేద బిందువు నుండి ఉద్భవించినది అని చెబుతారు. పార్వతీదేవి ప్రతీక అయిన బిల్వదళ సమర్పణ పార్వతీ పరమేశ్వరులకు ప్రీతిపాత్రమైనది. అంతేకాకుండా శ్రీ మహాలక్ష్మీ కూడా బిల్వ వృక్షంలో కొలువై ఉంటుంది. అందుచేత బిల్వదళార్చన ప్రశస్తమైనది. ఈ బిల్వదళం ఔషధీ ఫలవంతమైనది. త్రిపురాసుర సంహారార్థమై పరమేశ్వరుడు చేసిన ఘోర తపస్సు కారణంగా ఆయన కంటినుండి ఉద్భవించిన నీరు భూమిపై రుద్రాక్షలుగా అవతరించాయని పెద్దలు చెబుతారు. ఈ కారణంగా శివునికి ప్రీతిపాత్రమైనదిగా చెప్పవచ్చును. రుద్రాక్షలలో అనేక రకాలున్నాయి. వీటితో శివుని అర్చించి, ధరించటం వలన అనేక శుభాలు కలుగుతాయని విశ్వాసం. రుద్రాక్షలకు కూడా అనేక ఔషధ గుణాలు న్నాయి. అన్ని పరమేశ్వరాలయాలలో లోక కల్యాణార్థమై పార్వతీ పరమేశ్వర కళ్యాణాలను వేడుకగాను నిర్వహిస్తారు. దీనిని వీక్షి ంచినట్లయితే అవివాహితలకు త్వరలోనే పరమేశ్వరుని వంటి ఆదర్శమూర్తి భర్తగా లభిస్తాడని, వివాహితల సంసారం ఆనందదాయకంగా సాగుతుందని విశ్వసిస్తారు. కన్నుల పండువగా సాగే శివ కళ్యాణ మహోత్సవం సర్వ మంగళకారక మైనదిగా భావించ వచ్చును. పరమేశ్వర పూజలో కేతక, తులసి, చంపక పుష్పాలను ఉపయోగించరు. శివరాత్రి జాగరణ విశేష ఫలవంతమైనది. మంత్ర, తంత్ర, అభిషేక, అర్చన, హోమాలతో మహాశివరాత్రి శోభాయమానంగా సాగుతుంది. శివ పూజ మనసా, వాచా నిర్వహించిన వారు మృత్యువును కూడా జయించవచ్చును. మార్కండేయ చరితమే ఇందుకు ఉదాహరణ. మనమందరము శివ సంకల్ప దీక్షను ధరించి పరమేశ్వరుని అర్చించి ఆయన కరుణా కటాక్ష వీక్షణలకు పాత్రులగుదాం. ఓం నమశ్శివాయ.

సర్వేజనాః సుఖినోభవన్తు

**- డా. దేవులపల్లి పద్మజ**

# మీది ఎడమచేతి వాటమా !



రాయడం నుంచి ఇంటిపని, వంటపని చేయడం వరకు మీది ఎడమచేతి వాటమా? అయితే మీరు ఇతరులతో మాట్లాడటం లేదా నలుగురితో కలవడంలో ముందుంటారు. అలాగని అక్స్ఫర్డ్ విశ్వవిద్యాలయ పరిశోధకులు చెబుతున్నారు.

చేతివాటం, మెదడులోని భాషాప్రాంతాలు వంటివాటిపై ఈ బృందం పరిశోధన ప్రారంభించింది. న్యూరాలజీ జర్నల్ బ్రెయిన్‌లో ప్రచురించిన నివేదిక ప్రకారం ఎడమచేతి వాటం ఉన్నవారిలో మెదడు యొక్క ఎడమవైపు, కుడివైపులా ఉన్న భాషాప్రాంతాలు ఒకదానితో ఒకటి మరింత సమన్వయంతో సంభాషించుకుంటాయట. దీనివల్ల ఇటువంటివాళ్లకు మోనిక పనులు చేసేటప్పుడు మరింత మెరుగ్గా ఉండే అవకాశం ఉంది. తేలింది. అంతేకాదు, వీళ్లకు పార్కిన్సన్స్ వ్యాధి వచ్చే ప్రమాదమూ తక్కువట అలాగే ఎడమచేతి వాటం ఉన్నవారి కోసం ప్రత్యేకంగా కత్తెర నుంచి పెన్ను, స్కేలు, షార్నర్ వంటి దైనందిన జీవితంలో కావాల్సిన టూల్స్ అన్నీ మార్కెట్‌లోనూ దొరుకుతున్నాయి. □

# చింతపండుతో ఫేస్‌ప్యాక్స్

**వంటకాలకు పుల్లపుల్లటి రుచిని అందించే చింతపండు.. సౌందర్య పోషణలోనూ** ఉపయోగపడుతుందన్న విషయం చాలామందికి తెలిసుండదు. కానీ మొటిమలు, మచ్చలు..



వంటి చర్మ సమస్య లను తగ్గించడం దగ్గర్నుంచి ముఖ కాంతిని పెంచడం వరకు.. అందాన్ని ఇనుమడింపజేసే శక్తి దీని సొంతం అంటున్నారు సౌందర్య నిపుణులు. ఈ కోరిక చింతపండుతో ఇంట్లోనే తయారుచేసుకొనే కొన్ని ఫేస్ ప్యాక్స్ ఏంటో తెలుసుకుందాం ..

నిమ్మకాయంత పరిమాణంలో చింతపండును తీసుకొని దానిని పావుకప్పు వేడినీటిలో వేసి కాసేపు వానమవ్వాలి. ఆపై దీన్నుంచి పిప్పిని వేరుచేయాలి. ఇందులోంచి టేబుల్ స్పూన్ గుజ్జును తీసుకోవాలి. దీనికి ఒక చెంచా ముల్తానీ మట్టి, కొద్దిగా రోజ్ వాటర్ కలపాలి. ఈ మిశ్రమాన్ని బాగా కలిపి ముఖానికి, మెడకు మాస్క్ లా వేసుకోవాలి. పదిహేను నిమిషాల తర్వాత చల్లటి నీటితో కడిగేసుకోవాలి. ఈ మిశ్రమాన్ని ఒకేసారి ఎక్కువ మొత్తంలో చేసుకొని ఫ్రిజ్‌లో నిల్వ చేసుకోవచ్చు ఈ ఫేస్ ప్యాక్ తరచుగా వేసుకోవడం వల్ల మొటిమల సమస్య క్రమంగా తగ్గుముఖం పడుతుంది. ఇతర చర్మం కొత్త మెరుపును సంతరించుకుంటుంది.



**చర్మ కాంతికి...** టేబుల్ స్పూన్ చింతపండు గుజ్జును తీసుకొని దానికి అరచెంచా పసుపు కలపాలి. ఈ మిశ్రమాన్ని 'చర్మానికి రాసుకొని ఇరవై నిమిషాల తర్వాత గోరువెచ్చని నీటితో శుభ్రం చేసుకోవాలి. ఈ ప్యాక్ చర్మ కాంతిని పెంచుతుంది. చింతపండు గుజ్జురు కొద్ది మొత్తాల్లో అరటిపండు గుజ్జు, శెనగపిండిని జత చేసి పేస్ట్ "చేసుకోవాలి దీనిని చర్మానికి పట్టించి ఆరిన తర్వాత గోరువెచ్చని నీటితో కడిగేసుకోవాలి. ఈ మిశ్రమం స్ట్రీలింగ్ ఏజెంట్ పనిచేసి చర్మాన్ని శుభ్రం చేస్తుంది.

**స్క్రబ్‌గా..** చింతపండు గుజ్జును కొద్దిమొత్తంలో తీసుకొని దానికి టేబుల్‌స్పూన్ నిమ్మరసం, అరచెంచా బేకింగ్ సోడా, చెంచా పంచదార కలపాలి ఈ మిశ్రమంతో శరీరాన్ని మృదువుగా మర్దన చేసుకొని పదిహేను నిమిషాల తర్వాత వేడినీటితో స్నానం చేయాలి. ఈ మిశ్రమం జిడ్డు చర్మం కలిగిన వారికి మొటిమల సమస్యతో బాధపడే వారికి మంచి మందులు పని చేస్తాయి.

**టోనర్‌గా...** చింతపండు గుజ్జును కొద్దిమొత్తంలో తీసుకొని దానికి టేబుల్‌స్పూన్ నిమ్మరసం, అరచెంచా బేకింగ్ సోడా, చెంచా పంచదార కలపాలి ఈ మిశ్రమంతో శరీరాన్ని మృదువుగా మర్దన చేసుకొని పదిహేను నిమిషాల తర్వాత వేడినీటితో స్నానం చేయాలి. ఈ మిశ్రమం



జిడ్డు చర్మం కలిగిన వారికి మొటిమల సమస్యతో బాధపడే వారికి మంచి మందులు పని చేస్తాయి. రెండు చెంచాల చింతపండు రసాన్ని తీసుకొని. దీనికి రెండు చెంచాల టీ డికాషను కలపాలి. ముఖం కడుక్కున్న తర్వాత ఈ మిశ్రమంలో చూచి ముంచి ముఖానికి రాసుకోవాలి కాసేపటి తర్వాత చల్లటి నీటితో మరోసారి ముఖాన్ని శుభ్రం చేసుకోవాలి. అయితే ఇక్కడ గుర్తుంచుకోవాల్సిన అంశం ఏంటంటే చింతపండును చర్యకు నేరుగా రాసుకోలేదు. దీనిని ఇతర పదార్థాలతో కలిపి మాత్రమే వాడాలి. అంతేకాదు.. చింత పండును ఉపయో గించడం వల్ల కొంత మందిలో అలర్జీ వంటి దుష్ప్రభావాలు కూడా రావచ్చు. కాబట్టి ఈ విషయం లో వ్యక్తిగత సౌందర్య నిపుణులను సంప్రదించి.. వారి సంహా ప్రకా రం ముందుగా ఫ్యాట్ బెస్ట్ చేసిన తర్వాత మంచిది. □

# యాపిల్ నీళ్లతో ఊబకాయం రాదు..



**యాపిల్ నీళ్ల చాలా మంచిది.** దీన్నెలా చేయాలంటే. యాపిల్‌ను సన్నగా కట్ చేసి ఒక పాత్రలో వేయాలి. అందులో దాల్చినచెక్క ముక్కలు రెండు జతచేయాలి. నిండా నీళ్ల పోసి రెండు మూడు గంటలు నానబెట్టి.. యాపిల్, దాల్చినచెక్క తీసేస్తే సరిపోతుంది.

- ◆ యాపిల్ రుచి, వాసనలతో ఈ నీరెంతో రుచిగా ఉండి ఇష్టంగా తాగాలనిపిస్తుంది. శరీరం డీ-హైడ్రేట్ అవదు.
- ◆ శక్తి పెరుగుతుంది. నీరసం, నిసనసత్తువ ఉండవు.
- ◆. యాపిల్ లో ఉండేయాంటీఆక్సిడెంట్స్, సి-విటమిన్ చర్మానికి రోణ ఇస్తాయి. ముకానికి నునుపు దనం, మెరుపు వస్తాయి.
- ◆ రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. జీర్ణ ప్రక్రియ సజావుగా ఉంటుంది.
- ◆ వాపు, దద్దుర్లు లాంటి ఇబ్బందులు తలెత్తవు.
- ◆ కొవ్వు పేరుకోదు, ఊబకాయం రాదు.
- ◆. కొలెస్ట్రాల్ స్థాయి తగ్గుతుంది. గుండె జబ్బులకు చెక్ పెట్టినట్టవుతుంది.
- ◆ నెలసరిలో వచ్చేకడుపు నొప్పి వంటి ఇబ్బందుల నుంచి ఉపశమనం కలుగుతుంది. □

# ఆటిజాన్ని కనిపెట్టేస్తుంది !

**పిల్లల్లో ఆటిజం, ఏడీహెచ్... లాంటి** మానసికంగా గుర్తించడం సవాలే, సమయానికి కనుక్కోలేకపోతే చికిత్స ఆలస్యమవుతుంది. పైగా లక్షణాలు ఒకేలా ఉండటంతో ఏది ఆటిజం, ఏది ఏడీహెచ్



అనేది కానీ పెట్టడం ఒక్కోసారి నిపుణులకూ కష్టమవుతుంది. అయితే, తాజాగా కెనెడీ క్రీగర్ ఇన్ డిగ్రీ, నాటింగ్ హామ్ ట్రెంట్ యూనివర్సిటీ సంయుక్తంగా చేసిన ఓ పరిశోధన ఆటిజంను గుర్తించడంలో ఇన్నోవేటివ్ పరిష్కారాన్ని కనిపెట్టింది. అదే... కంప్యూటరైజ్డ్ అసెస్‌మెంట్ ఆఫ్ మోటార్ ఇమిటేషన్ (సీఏఈఎం) టూల్, దీనికోసం పరిశోధకులు 7-13వయసున్న పిల్లలను ఎంచుకుని వాళ్లకు నిమిషంపాటు ఓ డ్యాన్స్ వీడియో చూపించి అందులో మూవ్‌మెంట్స్‌ని ఇమిటేట్ చేయమన్నారు. ఈ సమయంలో వాళ్ళు సీఏఎస్ఐ టూల్స్ ఉపయోగించి పిల్లల మోటార్ ఇమిటేషన్ స్కిల్స్‌ను పరిశీలించారు. ఈ టూల్ ఆటిజం లక్షణాలనే కాను ఏడీహెచ్ డీ, న్యూరోటిఫికట్టాంటి కండిషన్లలో తేడాలనూ స్పష్టంగా గుర్తించడం. పిల్లల్లో సామాజిక, కమ్యూనికేషన్ స్కిల్స్ పెంచడంలో కీలకపాత్ర పోషించే ఈ మోటార్ ఇమిటేషన్ స్కిల్స్ అదేజం ఉన్న పిల్లల్లో ఉండవట. దీని ఆధారంగానే ఈ టూల్ ఆటిజం, ఏడీహెచ్ కీ, దాని లక్షణాల్లో ఉన్న తేడాలనీ గుర్తించడం. ఏదిఏమైనా ఈ టూల్ పిల్లలకు వరం. రోగనిర్ధరణ కు వైద్యులకు మంచి సాధనం. □


# చర్మం పాలిపోతోంది !

గర్భం దాల్చినప్పుడూ, ప్రసవంలోనూ, తరవాత మహిళల శరీరంలో చాలా మార్పులు చోటు చేసుకుంటాయి. శారీరకంగా, మానసికంగా ఎన్నో ఒత్తిళ్లు, ఆందోళనలు. గర్భంతో ఉన్నప్పుడు తల్లీ, బిడ్డ క్షేమాన్ని చూస్తే పెద్దవాళ్లు... తర్వాత, సత్యం అని, బిడ్డకు మంచిది కాదనీ బాలింతను అన్నీ తిననివ్వరు. నిజానికి ప్రసవనంతరమే తల్లికి అసలైన సంరక్షణ కావాలి. మీరు కంగారు పడాల్సిన అవసరం లేదు. ప్రసవంలో రక్తం ఎక్కువగా పోవడం, పాలివ్వడం, సరైన ఆహారాన్ని తినకపోవడం, అవసరానికి తగినన్ని నీళ్ల తాగకపోవడం వల్ల చర్మం కొంత పాలి పోవడం, అలసట, నొప్పులు వంటి సమస్యలు వస్తాయి. ముందు హీమో గ్లోబిన్ పరీక్ష చేయించుకోండి. పాలిపోయినట్లు ఉండటానికి ఇది ఒక కారణం. రిపోర్టును బట్టి వైద్యులను కలవండి. వాళ్లిచ్చే మందులతో పాటూ రోజు 23 లీటర్ల నీటిని తప్పని సరిగా తాగండి. నీటి శాతం ఎక్కువ ఉంటే కర్బూజ, పుచ్చ, కమలా.. వంటి పండ్లను మీ డైట్‌లో చేర్చుకోండి. మొలకెత్తిన గింజలూ, గుడ్డూ, పాలూ మీ ఆహారంలో భాగం చేసుకోండి. ఖర్జూరం, వాల్నట్స్, బాదం, జీడిపప్పు, అవిసెలు, పొద్దుతిరుగుడు గింజల్ని తినండి. మీరు తినే ఆహారంలో పోషకాలన్నీ సమపాళ్లలో ఉన్నాయో లేదో గమనించుకోండి. అన్నీ క్రమం తప్పకుండా పాటిస్తే మీ సమస్యకు పరిష్కారం దొరుకుతుంది. □

# వాడిపోయిన మొక్కకు జీవం

ఎంతో మంది మొక్కలు పెంచుకుంటాం. వాటిని మన ప్రాణం కంటే ఎక్కువగా చూసుకుంటాం. అలాంటిది ఒక్కోసారి మనం రోజుల తరబడి ఇంట్లో ఏనప్పుడో లేదంటే సమయం దొరక్క పోవడం వల్లనో వాటి సంరక్షణ విష యంలో శ్రద్ధ చూపక పోవచ్చు. దీనివల్ల అవి వాడిపోతుంటాయి. అయితే అలాంటి వాటికి తిరిగి జీవం పోయాలంటే కొన్ని ఇంటి చిట్కాలు మేలు చేస్తాయంటున్నారు నిపుణులు. అవేంటో తెలుసుకుందాం..

- ◆ బియ్యం కడిగిన నీళ్లతో అందాన్ని సంరక్షించుకోవచ్చన్న సంగతి తెలిసిందే! అయితే ఇవే నీటితో పోయిన మొక్కల్ని తిరిగి పునరుత్తేజితం చేయచ్చంటున్నారు నిపుణులు.




ఈ బియ్యం కడిగిన నీటిని ఒక స్ప్రే బాటిల్లో నింపుకొని.. రోజుకోసారి మొక్క లపై, వాటి మొదళ్లపై స్ప్రే చేయాలి. వీటిలో ఉండే స్టార్చ్ మొక్కలకు దివ్యౌషధంలా పనిచేసి వాటికి తిరిగి జీవం పోస్తుంది.

- ◆ వాడిపోయిన మొక్కల్ని పునరుత్తేజితం చేయడంలో అరటి పండు తొక్కలూ సహాయపడతాయి ఆ తొక్కల్ని చిన్న చిన్న ముక్కలు చేసి ఒక గ్లాస్ జార్లో వేయాలి. అందులో లీటరు నీటిని నింపి రాత్రంతా అలాగే వదిలేయాలి. ఉదయాన్నే నీటిని వడకట్టి స్ప్రే బాటిల్లో నింపుకోవాలి. ఈ నీటిని రోజుకోసారి లేదా రెండుసార్లు చొప్పున మొక్కలు, వాటి మొదళ్లపై స్ప్రే చేస్తే సత్ఫలితాలుంటాయి. వీటిలోని పొటాషియం మొక్కల్ని తిరిగి పునరుత్తేజితం చేయడంలో సహకరిస్తుంది.
- ◆ టేబుల్ స్పూన్ చక్కెర కలిపిన నీళ్ల ఒక స్ప్రే బాటిల్లో నింపి.. మొక్కల ఆకులపై కొద్దిగా స్ప్రే చేయాలి. అయితే ఈ మిశ్రమాన్ని మొక్కల మొదళ్లపై స్ప్రే చేయకపోవడమే మంచిది! ఎందుకంటే ఇందులోని తియ్యదనం వల్ల కీటకాలు మొక్క ఆరోగ్యాన్ని మరింత దెబ్బతీస్తాయ! కాబట్టి కొద్ది మోతాదులో స్ప్రే చేస్తే వాటికి తక్షణ శక్తి అందుతుంది.. అవి పునరుత్తేజితమవుతాయి.
- ◆ మొక్కలకు తగినంత సూర్యరశ్మి అందకపోయినా వాటి ఆకులు పాలిపోయినట్లుగా తయారవుతాయి. కాబట్టి వాటిని సూర్యరశ్మి తగిలే చోట ఉంచితే ఫలితం ఉంటుంది.మొక్కల్లో వాడిపోయిన ఆకుల్ని తొలగించడం మంచిది. ఫలితంగా వాటి ప్రభావం ఇతర ఆకులపై, మొక్కపై పడకుండా ఉంటుంది. ఇలా వాడిపోయిన ఆకులు/పువ్వుల్ని తొలగించడం వల్ల కూడా మొక్కల్ని పునరుత్తేజితం చేయచ్చంటున్నారు నిపుణులు. కుండీ చిన్నగా ఉండి, కొన్ని మొక్కల వేర్లు ఎక్కువగా విస్తరించడం వల్ల వాటికి తగినంత పోషణ అందకపోవచ్చు. ఇలాంటప్పుడూ మొక్కలు వాడిపోతుంటాయి. కాబట్టి పాత కుండీని తొలగించి.. కాస్త పెద్దగా ఉంటే కొత్త కుండీలో మొక్కను తిరిగి నాటితే ఫలితం ఉంటుంది. వీటిలో ఉండే క్లోరైడ్, ఫ్లోరైడ్ మొక్కల ఆరోగ్యానికి ప్రతిఫలంగా మారతాయి. కాబట్టి ప్రత్యేకించి నిల్వ చేసిన వర్షపు నీరు, క్లోరైడ్/ఫ్లోరైడ్ రహిత నీటిని మాత్రమే మొక్కలకు ఉపయోగిస్తే అవి వాడిపోకుండా కాపాడుకోవచ్చు. మొక్కలకు సహజ పదార్థాలు లేకుండా వాడడం, వాటికి చీడపీడల బెడద చూసుకోవడమూ ముఖ్యమే! □

# అంజీర్ మిఠాయి



**కావలసినవి :** గింజల్లేని ఖర్జూరాలు, అంజీర్-150 గ్రాముల చొప్పున, బాదం పలుకులు, జీడిపప్పులు- కప్పు చొప్పున, పిస్తా-అర కప్పు , గుమ్మడి గింజలు - ఒకటిన్నంర చెంచా, నెయ్యి 2 చెంచాలు.

**తయారీ :** అంజీర్, ఖర్జూరాలను చిన్నగా తుంచి.. గ్రైండ్ చేయాలి. పిస్తా, బాదం పలుకులు, గుమ్మడి గింజలు, జీడిపప్పులను డ్రైగా వేయించి పక్కకు తీయాలి. అదే కడాయిలో చెంచా నెయ్యి వేడిచేసి. అంజీర్ మిశ్రమాన్ని సన్న సెగ మీద వేయించాలి. అందులో డ్రై ఫ్రూట్స్ పలుకులు వేసి కలియతిప్పు తుండాలి. రెండు నిమిషాల తర్వాత దించేసి.. నెయ్యి రాసిన పళ్లెంలో ఆ మిశ్రమాన్ని సమంగా సర్దాలి. చల్లారాక ముక్కలుగా కట్ చేసుకుంటే సరిపోతుంది. □

# రచనలకు ఆహ్వానం

మార్చినెల అనగానే '**అంతర్జాతీయ మహిళా దినోత్సవం**' అని మనకందరికీ తెలిసిందే. మహిళలు అన్నిరంగాల్లో శరవేగంగా ముందుకు దూసుకెళ్తున్నారు. ఆర్థిక, రాజకీయ, సామాజిక, శాస్త్ర, సాంకేతిక, సైన్యం తదితర రంగాల్లో స్త్రీలు సాధిస్తున్న విజయాలు, ఎదుర్కొంటున్న సమస్యలపై రచనలు రాసి మాకు పంపండి. సొంతంగా రాసిన రచనలుగా ఉండాలి, కాపీ కొట్టినవిగా ఉండకూడదు.

ఆసక్తిగల వారు వెంటనే పంపగలరు.

మా చిరునామా: 'చెలి', వార్త, ఎడిటర్, 396, లోయర్‌ట్యాంక్‌బండ్, హైదరాబాద్, తెలంగాణ. ఈ మెయిల్ :cheli@vaartha.com



## ఇంటర్నేషనల్ మాస్టర్స్ లీగ్‌లో..

# వెస్టిండీస్ ఘన విజయం

### ఏడు వికెట్ల తేడాతో ఆస్ట్రేలియా చిత్తు

**న్యూఢిల్లీ:** ఇంటర్నేషనల్ మాస్టర్స్ లీగ్-2025 టోర్నీలో వెస్టిండీస్ మాస్టర్స్ జట్టు శుభారంభం చేసింది. ముంబై వేదికగా ఆస్ట్రేలియాతో జరిగిన మ్యాచ్లఓ వెస్టిండీస్ 7 వికెట్ల తేడాతో ఘన విజయాన్ని అందుకుంది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన ఆసీస్ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 216 పరుగులు చేసింది. ఆస్ట్రేలియా కెప్టెన్ షేన్ వాట్సన్ విధ్వంసకర శతకంతో చెలరేగాడు. ఓపెనర్‌గా బరిలోకి దిగిన వాట్సన్ ప్రత్యర్ధి బౌలర్లను ఊచకోత కోశాడు. కేవలం 52 బంతుల్లో 9 ఫోర్లు, 9 సిక్సలతో 107 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. అతడితో పాటు డానియల్ క్రిస్టియన్ (32), కట్టింగ్ (18) పరుగులతో రాణించారు. విండీస్ బౌలర్లలో యాష్లేనర్స్ 3 వికెట్లు పడగొట్టగా, జెర్మ్ టేలర్, రామ్పాల్ తలా 2 వికెట్లు సాధించారు. అనంతరం 217 బంతుల్లో విండీస్ కేవలం మూడు వికెట్లు మాత్రమే కోల్పోయి 19.2 ఓవర్లలో చేధించింది. విండీస్ ప్లేయర్ లెండిల్ సిమన్స్ తుపాన్ ఇన్నింగ్స్ ఆడాడు. భారీ లక్ష్య చేధనలో సిమన్స్ ఆకాశమే హద్దుగా చెలరేగాడు. కేవలం 44 బంతుల్లో 6 ఫోర్లు,8 సిక్సర్లతో 94 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. అతడితో పాటు, డ్వేన్ స్మిత్ (51) హాఫ్ సెంచరీతో రాణించాడు. చాడ్విక్ వాల్టన్ (11 బంతుల్లో 4 ఫోర్లతో 23) మెరుపు ఇన్నింగ్స్ ఆడాడు. ఆసిస్ బౌలర్లలో బెన్ హిల్ఫెన్‌హాస్, క్రిస్టియన్ తలా వికెట్ సాధించారు. కాగా భారత్ ఇప్పటికే తొలి మ్యాచ్‌లో శ్రీలంకపై విజయం సాధించింది.



## హాకీ ప్రో లీగ్‌లో భారత్ మహిళ, పురుష జట్ల ఓటమి

**న్యూఢిల్లీ:** ఎఫ్ఐహెచ్ ప్రో లీగ్ టోర్నమెంట్‌లో భారత్‌కు ఓటమి ఎదురైంది. ఈ హాకీ టోర్నీలో భారత్ మహిళలు, పురుషుల జట్లు రెండూ పరాజయాలను చవిచూశారు. ఈ టోర్నమెంట్‌లో భారత అమ్మాయిల హాకీ జట్టు వైఫల్యాల పరంపర కొనసాగుతోంది. భువనేశ్వర్‌లోని కళింగ స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో భారత్ 2-4తో నెదర్లాండ్స్ చేతిలో పరాభవం పాలైంది. ఉదిత (18 నిముషంలో, 42 నిముషం)లో రెండు పెనాల్టీ కార్నర్‌లను గోల్స్‌గా మలిచింది. ఈ టోర్నీలో ఆడిన ఏడు మ్యాచ్‌లలో భారత్ అమ్మాయిలకు ఇది నాలుగో పరాజయం. ఇక అబ్బాయిల పోరులో ఇంగ్లండ్ 32తో భారత్‌ను ఓడించింది. 18వ నిమిషంలో అభిషేక్, 39వ నిమిషంలో సుఖ్‌జీత్ సింగ్ తలా ఓ గోల్ చేశారు. ఇంగ్లండ్ తరఫున జాకబ్ పేటన్ (15వ నిముషంలో) తొలి గోల్ చేయగా సామ్ వర్డ్ (19వ నిముషంలో, 29వ నిముషంలో) రెండు గోల్స్ చేశాడు.

# పాకిస్థాన్‌కు బిగ్ షాక్

## 'ఛాంపియన్స్' నుండి ఔట్

### జట్టు, కోచింగ్ స్టాఫ్‌పై పిసిబి సీరియస్

### క్రికెట్ టీంలో ఊహించని మార్పు?

**న్యూఢిల్లీ:** ఛాంపియన్స్ ట్రోఫీ-2025లో ఆతిధ్య పాకిస్తాన్ గ్రూప్ దశలోనే తీవ్ర పరాభవాన్ని ఎదుర్కొని టోర్నీ నుండి వైదొలగాల్సి వచ్చింది. 29 సంవత్సరాల తర్వాత ఐసీసీ టోర్నమెంట్‌ను నిర్వహించే అవకాశం ఆ దేశానికి లభించింది. అయితే, 5 రోజుల్లోనే టోర్నమెంట్ నుంచి నిష్క్రమించినట్లైంది. తొలి మ్యాచ్‌లో న్యూజిలాండ్‌పై ఓటమి చెందిన పాక్, తదుపరి రెండో మ్యాచ్‌లోనూ భారత్ చేతిలోనూ మరింత ఘోరమైన పరాజయాన్ని



మూటగట్టుకుంది. సెమీఫైనల్స్ రేసులో నిలవాలంటే పాకిస్థాన్ బంగ్లాదేశ్‌పై విజయం సాధించాల్సిన అవసరం ఉంది. కానీ, న్యూజిలాండ్ విజయం వారి ఆశలను దెబ్బతీసింది. భారీ ఆశలతో ఈ టోర్నమెంట్‌లోకి వచ్చిన పాకిస్తాన్ జట్టుకు ఇది పెద్ద దెబ్బ. న్యూజిలాండ్ చేతిలో బంగ్లాదేశ్ ఓడిపోయిన నేపథ్యంలో సెమీస్‌కు మినుకుమినుకు మంటూ ఉన్న మరో చివరి అవకాశం కూడా పాకిస్తాన్‌కు మూసికుపోయింది. దీంతో గత్యంతరం లేక పాక్ ఛాంపియన్స్ ట్రోఫీ నుండి ఆదిలోనే నిష్క్రమించింది. ఈ నేపథ్యంలో పాకిస్తాన్‌లో చాలా తీవ్రమైన ప్రతిచర్య కనిపిస్తోంది. మాజీ క్రికెటర్ల నుంచి అభిమానుల వరకు అందరూ పాకిస్తాన్ జట్టు తీరును తప్పు పడుతున్నారు. ఇది కాకుండా, కోచింగ్ సిబ్బందిపై కూడా అనేక విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అంతేకాకుండా జట్టులో ఒకే ఒక స్పిన్నర్‌ను తీసుకున్నాడనే ప్రధాన కోచ్ ఆకిబ్ జావేద్ నిర్ణయాలపై సైతం ముఖ్యంగా ప్రశ్నలు తలెత్తుతున్నాయి. దీంతో పాకిస్తాన్ క్రికెట్ బోర్డు (పిసిబి) సీరియస్ అయింది. ఛాంపియన్స్ ట్రోఫీ తర్వాత పాకిస్తాన్ జట్టుతో పాటు, కోచింగ్ సిబ్బందిలో మార్పు చేయాలని భావిస్తోంది. పాక్ జట్టు మొత్తం కోచింగ్ సపోర్ట్ స్టాఫ్‌ను తొలగించాలని పిసిబి కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు తెలుస్తోంది. తెలుపు, ఎరుపు బంతి ఫార్మాట్లకు ప్రత్యేక కోచ్‌లు ఉంటారా లేదా అనేది బోర్డు ఇంకా నిర్ణయించలేదు. అయితే, ఛాంపియన్స్ ట్రోఫీలో పేలవమైన ప్రదర్శన తర్వాత సహాయక సిబ్బందిని పూర్తిగా మార్చనుంది. అయితే, గత సంవత్సరం నుంచి కోచ్‌లు, సెలెక్టర్లను మార్చిన విధానాన్ని పరిశీలిస్తే, ఈ స్థానాలకు ఇతర అభ్యర్థులను కనుగొనడం చాలా కష్టం అవుతుంది. గత కొంత కాలంగా పాకిస్తాన్ జట్టులో చాలా మార్పులు జరిగాయి. గ్యారీ కిర్‌స్టెన్, జాసన్ గిల్లెస్పీ కొంతకాలం కోచ్‌లుగా ఉన్నారు. గ్యారీ కిర్‌స్టన్ అకస్మాత్తుగా రాజీనామా చేశాడు. జాసన్ గిల్లెస్పీ శిక్షణలో జట్టు బాగా రాణించింది. కానీ, అతను కూడా జట్టు నుంచి తొలగించాడు. ఇది కాకుండా, జట్టు కెప్టెన్సీలో చాలా మార్పులు జరిగాయి. దీని కారణంగా పాకిస్తాన్ జట్టు ఎప్పటికీ స్థిరపడలేకపోయింది. కాగా పాకిస్తాన్ తో పాటు, బంగ్లాదేశ్ జట్టు కూడా సెమీఫైనల్ రేసు నుంచి నిష్క్రమించింది. ఈ రెండు జట్లు ఈ టోర్నమెంట్‌లో ఇప్పటివరకు ఒక్క మ్యాచ్ కూడా గెలవలేదు. పాకిస్తాన్ తన తొలి మ్యాచ్‌లో న్యూజిలాండ్ చేతిలో ఓటమి పాలైంది. కాగా, రెండవ మ్యాచ్‌లో భారత జట్టు చేతిలో ఓడిపోయింది. మరోవైపు, న్యూజిలాండ్ కంటే ముందు బంగ్లాదేశ్ భారత జట్టుతో జరిగిన మ్యాచ్‌లో కూడా ఓడిపోయింది. ఇప్పుడు ఈ రెండు జట్లు గ్రూప్ దశలో తమ చివరి మ్యాచ్‌ను ఒకదానితో ఒకటి ఆడతాయి. ఇది పాయింట్ల పట్టికపై ఎటువంటి ప్రభావం చూపదు.



## మహిళల ప్రీమియర్ లీగ్‌లో..

# యుపి అద్భుతం

### సూపర్ ఓవర్లో థ్రిల్లింగ్ విక్టరీ.. అయినా అగ్రస్థానంలో బెంగళూరు

**న్యూఢిల్లీ:** మహిళల ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపీఎల్)-2025లో ఉత్కంఠగా జరిగిన మ్యాచ్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరుపై యూపీ వారియర్స్ అద్భుత విజయం సాధించింది. అయినప్పటి పాయింట్ల పట్టికలో ఇప్పటికీ బెంగుళూరు నెంబర్ వన్ పొజిషన్‌లో ఉంది. డబ్ల్యూపీఎల్ 2025 పాయింట్స్ టేబుల్‌లో మాత్రం రాయల్ చాలెంజర్స్ నాలుగు పాయింట్లతో అగ్రస్థానంలో ఉంది. ఆ జట్టు 2 మ్యాచ్‌ల్లో గెలిచి, రెండింటిలో ఓడింది. అలాగే రెండోస్థానంలో 3 పాయింట్లతో ముంబై ఇండియన్స్ ఉంది. ఈ విజయంతో యూపీ పట్టికలో 3వ స్థానానికి వెళ్లింది. ఇక ఈ మ్యాచ్‌లో సూపర్ ఓవర్లో యూపీ విజయం సాధించింది. సూపర్ ఓవర్లో తొమ్మిది పరుగుల టార్గెను నిర్దేశించగా, 6 బంతులు ఆడిన బెంగుళూరు కేవలం 4 పరుగులే చేసింది. అంతకుముందు టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన బెంగుళూరు నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్లకు 180 పరుగులు చేసింది. ఎలీస్ పెర్రీ విధ్వంసక ఫిఫ్టీ (56 బంతుల్లో 90 నాటౌట్)తో సత్తా చాటింది. అనంతరం ఛేదనలో ఓవర్లన్నీ ఆడిన యూపీ సరిగ్గా 180 పరుగులకు ఆలౌటైంది. సోఫీ ఎకిల్ స్టోన్ (19 బంతుల్లో 33) అద్భుతమైన పోరాటంతో మ్యాచ్ టై అయింది. దీంతో సూపర్ ఓవర్లో యూపీ తొలుత 8 పరుగులు చేయగా, ఆర్సీబీ దాన్ని ఛేదించడంలో విఫలమైంది. ఇక టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన ఆర్సీబీకిశుభారంభం దక్కలేదు. కెప్టెన్ స్మృతి మంధన(6) మరోసారి విఫలమైంది. మరో ఓపెనర్ డానీ వ్యాట్ హోడ్జ్ (57)తో కలిసి స్కోరును పెర్రీ ముందుకు నడిపించింది. వీరిద్దరూ యూపీ బౌలర్లను చితక్కొట్టి 65 బంతుల్లోనే 94 పరుగులు జోడించారు. అయితే కాసేపటికే వ్యాట్ ఔటవగా, ఆ తర్వాత వచ్చిన బ్యాటర్లు ఘోరంగా విఫలమయ్యారు. దీంతో ఒంటరి పోరాటం చేసిన పెర్రీ జట్టుకు భారీ స్కోరు అందించింది. బౌలర్లలో చినెల్ హెన్రీ, కెప్టెన్ దీప్తి శర్మ, తాహ్లియా మెక్ గ్రాత్ కు తలో వికెట్ దక్కింది. కాగా ఛేదనను ఓ మోస్తారుగా యూపీ ఆరంభించింది. కిరణ్ నవగిరే (24), దీప్తి (25), శ్వేతా షరవాత్ (31) భారీ ఇన్నింగ్స్ ఆడలేకపోయారు. దీంతో ఓ దశలో 134-8తో యూపీకి ఓటమి తప్పదనిపించింది. ఈ దశలో ఎకిల్ స్టోన్ విజృంభించింది. చివరి రెండు ఓవర్లలో 29 పరుగులు కావాల్సి ఉండగా, 19వ ఓవర్లో 11 రన్స్ రాగా, 20వ ఓవర్లో 2 సిక్సలు, ఒక ఫోర్ కొట్టిన ఎకిల్ ఆర్సీబీని బెంబేలెత్తించింది. అయితే చివరి బంతికి ఒక్క పరుగు అవసరమైన దశలో ఎకిల్ స్టోన్ రనౌట్ అయింది. దీంతో మ్యాచ్ టోర్నీలోనే తొలి సూపర్ ఓవర్ కు దారి తీసింది.

## బౌలింగ్ కోచ్‌గా శ్రీధరన్

### చెన్నై సూపర్ కింగ్స్ కీలక నిర్ణయం

**న్యూఢిల్లీ:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)-2025 సీజన్ మార్చి 22 నుండి ప్రారంభం కానుంది. దీంతో ఈ ఐపీఎల్ ప్రారంభానికి ముందు చెన్నై సూపర్ కింగ్స్ కీలక నిర్ణయం తీసుకుంది. తమ అసిస్టెంట్ బౌలింగ్ కోచ్‌ను మార్చింది. డ్వేన్ బ్రావో స్థానంలో 49 ఏళ్ల భారత మాజీ ఆల్ రౌండర్ శ్రీధరన్ శ్రీరామ్‌కు బాధ్యతలు అప్పగించింది. ఇంతకుముందు సీఎస్కేకి అసిస్టెంట్ బౌలింగ్ కోచ్గా పని చేసిన బ్రావో కోల్‌కత్తా నైట్ రైడర్స్ కు మెంటర్‌గా చేరాడు. శ్రీరామ్ నియామకాన్ని చెన్నై సూపర్ కింగ్స్ అధికారికంగా ప్రకటించింది. ఇక శ్రీధరన్ ఎడమచేతి స్పిన్ బౌలర్.



అతను భారత్ తరఫున 8 వన్డే మ్యాచ్‌లు ఆడాడు. అందులో 81 పరుగులు చేసి 9 వికెట్లు పడగొట్టాడు. 2000లో అరంగేట్రం చేసిన శ్రీధరన్, 2004లో అతని చివరి వన్డే మ్యాచ్ ఆడాడు. శ్రీధరన్ చెన్నై సూపర్ కింగ్స్‌లో స్టీఫెన్ ఫ్లెమింగ్ (ప్రధాన కోచ్), మైక్ హస్సీ (బ్యాటింగ్ కోచ్), ఎరిక్ సైమన్స్ (బౌలింగ్ కన్సల్టెంట్)తో కలిసి పని చేస్తాడు. అతను గతంలో 2016-2022 వరకు ఆస్ట్రేలియాలో అసిస్టెంట్ కోచ్‌గా, తరువాత బంగ్లాదేశ్‌కు టీ20 కన్సల్టెంట్‌గా పనిచేశాడు. వన్డే ప్రపంచ కప్పు ముందు అతను టెక్నికల్ కన్సల్టెంట్‌గా కూడా పనిచేశాడు. ఐపీఎల్లో శ్రీధరన్ ఢిల్లీ క్యాపిటల్స్, లక్నో సూపర్ జెయింట్స్ జట్లతో అనుభవం ఉంది. కాగా 2024 ఐపీఎల్ సీజన్లో చెన్నై సూపర్ కింగ్స్ ప్లేఆఫ్స్‌కు చేరుకోలేకపోయింది. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు కంటే ఐదవ స్థానంలో నిలిచింది. ఇక వచ్చే నెలలో ప్రారంభమయ్యే ఐపీఎల్ సీజన్లో చెన్నై సూపర్ కింగ్స్ తమ తొలి మ్యాచ్‌లో ముంబై ఇండియన్స్‌తో తలపడనుంది.

# ఐదేళ్లలో రిలయన్స్ రూ.50వేల కోట్ల పెట్టుబడులు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25:** అస్సాం ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడానికి రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ (ఆర్ఐఎల్) వచ్చే ఐదేళ్లలో రూ.50 కోట్ల పెట్టుబడిని ప్రకటించింది. 'అడ్వాంటేజ్ అస్సాం 2.0 ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సమ్మిట్' సంద ర్భంగా ఆర్ఐఎల్ ఛైర్మన్ ముఖేష్ అంబానీ ఈ మేరకు ప్రకటన చేశారు. టెక్నాలజీ, మౌలిక సదుపాయాలు, రిటైల్ విస్తరణ ద్వారా రాష్ట్రాన్ని అభివృద్ధి చేయ డానికి కంపెనీ ప్రతిష్టాత్మక ప్రణాళికలను వివరించారు.



2018లో జరిగిన సదస్సులో రాష్ట్రంలో రూ.5వేల కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు రిలయన్స్ హామీ ఇచ్చిందని, కానీ దానిని రూ.12వేల కోట్లకు పెంచామని అంబానీ గుర్తు చేశారు. విద్య, వైద్యం, వ్యవసాయం సహా వివిధ రంగాలకు ప్రయోజనం చేకూర్చేలా ఎఐను ఉపయోగించుకోవాలని ఈ సమ్మిట్ లక్ష్యంగా పెట్టుకుంది. ఎఐ డేటా సెంటర్: అస్సాంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్-రెడీ డేటా సెంటర్‌ను ఏర్పాటు చేయాలని ఆర్ఐఎల్ యోచిస్తోంది. కృత్రిమ మేధ సహాయంతో ఉపాధ్యాయులు, వైద్యులు, రైతులు అస్సాం నివాసితుల జీవన ప్రమాణా లను మెరుగుపరచాలని కంపెనీ ఆశిస్తున్నట్లు అంబానీ తెలిపారు. మెగా ఫుడ్ పార్క్: అస్సాంలో సమృద్ధిగా ఉన్న వ్యవ సాయ, ఉద్యాన ఉత్పత్తు లకు విలువను జోడించడా నికి మెగా ఫుడ్ పార్కును ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ చర్య రాష్ట్ర రైతులకు మద్దతు ఇస్తుంది. ఫుడ్ ప్రాసెసింగ్, పంపిణీకి కొత్త అవకాశాలను సృష్టించడం ద్వారా స్థానిక ఆర్థిక వ్యవస్థను మెరుగవుతుంది. రిలయన్స్ రిటైల్ విస్తరణ: అస్సాంలో రిలయన్స్ రిటైల్ స్టోర్ల సంఖ్యను రెట్టింపుచేయాలని ఆర్ఐఎల్ యోచిస్తోంది. ఈ సంఖ్యను 400 నుంచి 800కు పెంచనుంది. ఈ విస్తరణ రిటైల్ ల్యాండ్ స్కేప్‌ను మెరుగుపరుస్తుంది. వినియోగదారులకు విస్తృత శ్రేణి ఉత్పత్తులను అందుబాటులో ఉంచేందుకు ఇది తోడ్ప డుతుంది. క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ: అణు ఇంధనంతో సహా క్లీన్ అండ్‌గ్రీన్ ఎనర్జీకి అస్సాంను హబ్‌గా మార్చడంపై రిలయన్స్ దృష్టి సారించనుంది. అస్సాంలో రెండు కంప్రెస్డ్ బయోగ్యాస్ ప్లాంట్లను ఆర్ఐఎల్ నిర్మించనుంది. ఇవి యేటా 8లక్షల టన్నుల క్లీన్ బయోగ్యాస్‌ను ఉత్పత్తి చేస్తాయి. ప్రతిరోజూ రెండు లక్షల ప్యాసింజర్ వాహనాలకు ఇంధనం అందిం చేందుకు సరి పోతుంది.

## స్టార్‌బక్స్‌లో వెయ్యికిపైగా ఉద్యోగులు ఇంటికే..

**ముంబై, ఫిబ్రవరి 25:** కాఫీ విషయానికి వస్తే స్టార్‌బక్స్‌కాఫీ పేరు టక్కున నోట్లోకి వస్తుంది. అవును, ఈ కంపెనీ ప్రపంచవ్యాప్తంగా కాఫీ హౌస్ చైన్ నడిపిస్తుంది. అలాగే భారతదేశంలో టాటా గ్రూప్‌తో జాయింట్‌వెంచర్ ఉంది. ఇప్పుడు, ఈ పెద్ద కంపెనీ ఉద్యోగుల తొలగింపుల ప్రక్రియ చేపట్టింది. దింతో సుమారు 1100 మంది ఉద్యోగులకు ఇంటికి పంపించేందుకు ఒక లిస్ట్ రెడీ చేసింది. అయితే కంపెనీ పునర్నిర్మాణ ప్రణాళికలో భాగంగా స్టార్‌బక్స్ సీఈఓ ఈ తొలగింపును ప్రకటించారు. సేల్స్ తగ్గడంతోనే ఉద్యోగుల తొలగింపులు రాయిటర్స్ నివేదిక ప్రకారం, స్టార్‌బక్స్ కార్ప్ ఉద్యోగుల నుండి 1100 మంది ఉద్యోగులను తొలగించబోతోంది. ఛైర్మన్ అండ్ సిఇఒ బ్రియాన్ నికోల్ 2024 సెప్టెంబర్‌లో పదవీ బాధ్యతలు స్వీకరించిన తర్వాత సేల్స్ తగ్గుముఖం పట్టడంతో గత సంవత్సరం ఉద్యోగుల తొలగింపులను ప్రకటించారు. అయితే ఉద్యోగులకు జారీ చేసిన ఓ లేఖలో ఈ సమాచారాన్ని వెల్లడించామని, ఈ తొలగింపులకు గురైన ఉద్యోగులకు మంగళవారం మధ్యాహ్నం నాటికి సమాచారం అందిస్తామని కంపెనీ చెప్పినట్లు నివేదికలో పేర్కొంది. ఇప్పుడు 1100 మంది ఉద్యోగులను తొలగించడంతో పాటు కంపెనీలో ఖాళీగా ఉన్న వందలాది ఉద్యోగాలను కూడా తొలగిస్తామని ఆయన చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా స్టార్‌బక్స్‌లో దాదాపు 16,000 మంది ఉద్యోగులు పనిచేస్తున్నారు. ఈ కంపెనీకి ప్రపంచవ్యాప్తంగా 80 దేశాలలో 36,000 కంటే ఎక్కువ స్టోర్స్ ఉన్నాయి.



తొలగింపుల ప్రభావం ఉండదు. నివేదిక ప్రకారం, స్టార్‌బక్స్ సీఈఓ బ్రియాన్ నికోల్ తొలగింపులకు సంబంధించి విడుదల చేసిన తన లేఖలో మరింత సమర్థవంతంగా పనిచేయడం, అకౌంటబిలిటీ పెంచడం, సంక్లిష్టతను తగ్గించడం, మెరుగైన ఇంటిగ్రేషన్ ప్రోత్సహించడం మా ఉద్దేశ్యం అని స్పష్టం చేశారు. ఈ దృష్ట్యా వర్క్ ఫోర్స్ తగ్గించడానికి చర్యలు తీసుకుంటున్నారు, అయితే ఈ తొలగింపులు మేకింగ్ అండ్ వేర్ హౌస్ సంబంధిత సిబ్బందిని ప్రభావితం చేయదు. దీనితో పాటు, ఈ తొలగింపుల బాధిత ఉద్యోగులు మే 2, 2025 వరకు జీతం ఇంకా ఇతర బెనిఫిట్స్ పొందుతారు. భారతదేశంలో స్టార్‌బక్స్ భారతదేశంలో స్టార్‌బక్స్‌కి కూడా పెద్ద వ్యాపారాన్ని ఉంది.

## 52శాతానికి పెరిగిన 5జి నెట్‌వర్క్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25:** టెలికం దిగ్గజం రిలయన్స్ జియో నెట్‌వర్క్ విస్తరణను వేగవంతం చేయడంతో దేశంలో సొంత 5జి నెట్‌వర్క్ లభ్యత 52 శాతానికి చేరుకుందని ప్రముఖ నెట్‌వర్క్ టెస్టింగ్ సంస్థ ఒక్లా ఒక ప్రకటనలో తెలిపింది. దీంతో అత్యధికంగా 80శాతం సొంత 5జి లభ్యతతో అగ్రస్థానంలో ఉన్న చైనా తర్వాత భారత్ రెండో స్థానంలో నిలిచిందని ఒక్లా నివేదిక వెల్లడించింది. దీనర్థం 5జి డివైజ్‌లను వాడుతున్న దేశీయ వినియోగదారులు తన నెట్‌వర్క్ వినియోగం 52 శాతం 5జి నెట్‌వర్క్‌ను యాక్సెస్ పొందుతున్నారని నివేదిక వివరించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం డిసెంబరు త్రైమాసికంలో ముఖేష్ అంబానీ నేతృత్వంలోని జియో కంపెనీ మొత్తం 17 కోట్ల 5జి సబ్‌స్క్రైబర్లను కలిగి ఉంది. దేశవ్యాప్తంగా 5జి సేవలు లభిస్తున్న కారణంగా ఎక్కువమంది కస్టమర్లు 5జి స్మార్ట్‌ఫోన్‌లకు అప్‌గ్రేడ్ అవుతున్నారు. మరో ప్రైవేట్ దిగ్గజం భారతీ ఎయిర్‌టెల్ కూడా 12 కోట్ల యూజర్లతో 5జి కనెక్టివిటీని అందిస్తోంది. రిలయన్స్ జియో అందించే 40శాతం వైర్‌లెస్ ట్రాఫిక్‌లో 5జి వాటా ఉందని, త్వరలో 4జి నెట్‌వర్క్‌ను అధిగమిస్తామని రిలయన్స్ ఇన్ఫోకామ్ ప్రెసిడెంట్ పేర్కొన్నారు.









Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.